

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-9-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 236 పేజీలు: 8 వెల: 6.50


జగన్ హయాంలో సినీ పరిశ్రమకు అవమానం: బాలకృష్ణ 2లో

జిఎస్టీ సవరణలపై ప్రతిపక్షాలు తప్పుదారి: పిఎం 5లో

# ఇక యేటా డిఎస్సీ నోటిఫికేషన్

## అత్యంత పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాం

## ఉపాధ్యాయులు నిత్యం అప్‌డేట్ కావాలి

## మెగా డిఎస్సీ విజేతల సభలో సిఎం చంద్రబాబు

## 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి: ముఖ్యమంత్రి



గురువారం డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందిస్తున్న సిఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఇకపై ప్రతి యేడాది డిఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలన్నారు.. తొలి సంతకం మెగా డిఎస్సీ ఫైల్ పైనే పెట్టానని గుర్తుచేశారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై 15,941 మంది మెగా డిఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. టీచర్లుగా నియామక పత్రాలు తీసుకున్న అందరిని సిఎం అభినందించారు. అవినీతి లేకుండా పారదర్శకంగా డిఎస్సీ ప్రక్రియ చేపట్టి టీచర్ల నియామకం చేపట్టామని వెల్లడించారు. 'బాబు ష్యూరిటీ జాబు గ్యారెంటీ' అనిచెప్పి దాన్ని నిజం చేస్తున్నామని అన్నారు. రూ.10 లక్షలకోట్లు పెట్టుబడులకు ఎంఒయూలు కుదుర్చుకున్నామని త్వరలో 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని తెలిపారు. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నామని, సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్నభోజనం అందిస్తున్నామని సీఎం అన్నారు. పేరెంట్ టీచర్ల మీటింగులు నిర్వహిస్తున్నాం, మన బడి మన భవిష్యత్‌పేరుతో మౌలిక సదుపా >>2

అసెంబ్లీకి ఎమ్మెల్యేల గైర్హాజరుపై సిఎం సీరియస్ 2లో

# ఓడిపోతే అశాంతిని సృష్టిస్తారా?



## బాధ్యత కలిగినవారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం బాధాకరం

## అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దిశలో కొందరు బాధ్యత కలిగిన వ్యక్తులు వ్యవహరించడం తనకు ఎంతో మనస్తాపం కలిగిస్తుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు, ఓడిపోతే ప్రజలకు మంచిచేయరా,అశాంతిని సృష్టిస్తారా ! అన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతలపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'సభాపతిగా నేను ఈ కుర్చీలో కుర్చున్నా, నాకుకూడా కొంతఆవేదన కలుగుతోంది. ప్రెస్ మీట్, సోషల్ మీడియాలో రోజు చూస్తున్నాం వారు మాట్లాడే తీరు. మళ్లీ మేమే వస్తాం మీ అంతుచూస్తాం,పీకలుకోస్తాం...రప్పారప్పా అంటూ సినిమా డైలాగులు. ఎన్టీఆర్‌పార్టీలోనే మేము కూడా ఓడిపోలేదా.....ఓడిపోతే రప్పారప్పానా..... ఇందిరా గాంధీ వంటి మహానాయకురాలు ఓడిపోలేదా. మీలా మాట్లాడలేను ఆవేశం వస్తుంది.. అయితే కంట్రోల్ చేసుకోవాల్సి వస్తుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు వస్తాయని.. అయితే ప్రతిపక్షంగా ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో లోటుపాట్లు ఉంటే అసెంబ్లీకి వచ్చి చెప్పాలని సూచించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇక్కడ ఉంటారని తెలిపారు.సభకురారు, ఎమ్మెల్యేలను రానివ్వరు... క్వశ్చన్‌లు మాత్రం పంపుతున్నారని.. ప్రజలు దీన్ని ఖండిచాల్సిన అవసరం ఉందన్నారు. 'రాజకీయ కారణాలతో కొంత మంది >>2

# రెడ్‌బుక్ అంటున్న వాళ్లకు డిజిటల్‌బుక్ చూపిస్తాం

## వైఎస్సార్సీ కార్యకర్తలకు ఇది శ్రీరామరక్ష: మాజీ సిఎం జగన్




**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** కార్యకర్తలకు శ్రీరామ రక్షలా డిజిటల్ బుక్ తీసుకొచ్చాం. ఇప్పుడు రెడ్ బుక్ అంటున్న వాళ్లందరికీ రాబోయే రోజుల్లో డిజిటల్‌బుక్ ఎలా ఉంటుందో అర్థమయ్యేలా చేస్తాం'అని మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. ఆ మేరకు జగన్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. జగన్ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. వైకాపా కార్యకర్తలకు ఎవరికి అన్యాయం జరిగినా ఈబుక్‌లో నమోదు చేసుకోవాలి. దీనిలో నమైదేన కేసులపై అధికారంలోకి వచ్చాక ప్రత్యేక బృందాలు వేస్తాం. అన్యాయం చేసిన వాళ్ల రిటైరైనా,ఎక్కడున్నా తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టి శిక్షపడేలా చేస్తాం.ఈ రోజు అన్యాయానికి గురైన వ్యక్తికి సంతోషం కల్గిస్తాం'అని జగన్ వెల్లడించారు. 'ప్రభుత్వ వైద్యకళాశాలను ప్రైవేటు వారికి అమ్ముతా మంటున్నారు. వీటిని పూర్తి చేయడానికి రూ.5వేలకోట్లు ప్లాన్ చేశారు. కానీ ప్రజలందరికీ >>2

# కక్షసాధింపు చర్యలుండవు

## క్రిమినల్స్ తప్పించుకోలేరు.. వారిని చట్టమే శిక్షిస్తుంది

## ఈగల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా మాదకద్రవ్యాల కట్టడి

## సైబర్ క్రైం నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ: అసెంబ్లీలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** కక్షసాధింపు చర్యలకు ఏఒక్కరిపైన తమ ప్రభుత్వం పాల్పడదని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టంచేసారు.అది ప్రభుత్వ ఆలోచన కాదన్నారు.అలా అనుకుంటే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే స్కాములు చేసిన వారిపై చర్యలకు ఉపక్రమించి ఉండేవారమన్నారు. ఉద్దేశ పూర్వకంగా ఆర్థిక నేరా లను చేసిన వారిని చట్టమే శిక్షిస్తుందన్నారు. క్రిమినల్స్ ఎన్ని ముసుగులు కప్పుకున్న తప్పుకో లేదరన్నారు.ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత పాలకుల హయాంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు, కేసులు, నేరస్థులకు అండగా నిలిచిన పరిస్థితులపై గట్టిగా మండిపడ్డారు. >>2

# దూసుకొస్తున్న వాయు గుండం

## పలు జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** వాయవ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా తీరంలో అల్పపీడనం కొనసాగుతోంది. ఇది గురువారం ఉదయానికి బలహీనపడనుంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది పశ్చిమ దిశగతా కదులుతూ, శుక్రవారం నాటికి వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. దీని ప్రభావంతో రాబోయే అయిదు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ >>2






యుపిలోని గ్రేటర్ నోయిడాలో అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ, సిఎం యోగి ఆదిత్యనాథ్ చిత్రంలో ఉన్నారు

## మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన అందరికీ శుభాకాంక్షలు: డిసిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయ ఉద్యోగార్థులు ఎన్నో ఏళ్లు డీఎస్సీ కోసం నిరీక్షించారు. ఏక కాలంలో 15,941 మంది ఉపాధ్యాయులను నియమించిన ఈ శుభ సమయం రాష్ట్ర విద్యారంగంలో చిరస్థాయిగా మిగిలిపోతుందని ఉప ముఖ్యమంత్రి కళ్యాణ్ "ఎక్స్" వేదికగా పవన్ తెలిపారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన మాటకు కట్టుబడి మెగా డీఎస్సీ ద్వారా వారికి దారి చూపిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. సిఎం చంద్రబాబు డీఎస్సీ నియామకాలపై తొలి సంతకం చేశారు. మంత్రి నారా లోకేష్ గారు ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లారు. ఈ ప్రక్రియలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నాను. ఆరోగ్యం సహకరించని దృష్ట్యా డీఎస్సీ నియామక పత్రాల ప్రదానం కార్యక్రమానికి నేను స్వయంగా హాజరు కాలేకపోయాను. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవితకు బాటలు వేసే బృహత్తర బాధ్యత ఈ రోజు నియామక పత్రాలు అందుకుంటున్న ఉపాధ్యాయులపై ఉంది. మరోసారి మెగా డీఎస్సీ - 2025లో ప్రతిభ చూపి ఉద్యోగ విధుల్లో చేరుతున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



గురువారం తిరుమలలో శ్రీవారి ధ్వజస్తంభానికి మొక్కుతున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు

# కక్షసాధింపు చర్యలుండవు

>> తాను, ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు అందరూ గత ప్రభుత్వ అరాచకాలకు బలయ్యారని, కేసుల వలయంలో ఇరుక్కుపోయారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారు. ప్రస్తుత స్పీకర్ అయ్యన్న పాత్రుడిపై అత్యాచార యత్నం కేసు కూడా పెట్టారు. గత పాలకుల అరాచకాలకు నేను మొదటి బాధితుడిని. నా మీద 17 కేసులు పెట్టారు. ఇది అరాచకానికి పరాకాష్ట" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర చేసిన మంత్రి లోకేష్ మీద కూడా కేసులు పెట్టారని గుర్తు చేశారు. అంగళ్లులో తనపై దాడి చేసి, మళ్లీ తనపైనే కేసులు పెట్టారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు కట్ చేసి వేధించారు" అని దుయ్యబట్టారు. ఆ సమయంలో అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, టీడీ జనార్దన్ రెడ్డి, ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి వంటి నేతలందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. రఘురామకృష్ణరాజును అరెస్టు చేసినప్పుడు తాము నిద్రపోలేదని, అమరావతి రైతుల పాదయాత్రలో కూడా అడుగడుగునా అడ్డంకులు కల్పించారని గుర్తు చేశారు. రైతులు స్నానం చేసే బాత్రూములపై డ్రోన్లు ఎగరేశారని, పారిశ్రామికవేత్తలే భరించలేక రాష్ట్రం విడిచిపోయారని వ్యాఖ్యానించారు. గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తరలించారని, రాజకీయాల నుంచి తప్పుకున్నారని చెప్పారు. గత పాలకులు ప్రవర్తించిన విధంగా మనం ప్రవర్తించకూడదు. తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదు. చట్టం ప్రకారం మాత్రమే చర్యలు తీసుకుంటాం" అని సిఎం స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి రాజీ లేదని, ప్రజల్లో భద్రతా భావన కలిగించేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. "జైల్లో నా కదలికలు చూడ్డానికి కూడా డ్రోన్ ఎగరేశారు. అయినా ప్రజలు నాపై నమ్మకంతో నన్ను నాలుగోసారి సీఎం చేశారు. కక్ష రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టులు చేసేవాళ్లం" అని వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టాం. ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికడుతున్నాం. పొరుగు రాష్ట్రాల నుంచి కొంతమేర వస్తున్నా, కఠిన చర్యలు తీసుకుంటున్నాం' అని వివరించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'మహిళలపై నేరాలు గతంతో పోలిస్తే 4.84 శాతం తగ్గాయి. వరకట్న మరణాలు 43శాతం తగ్గాయి. మహిళా హత్యలు 15శాతం తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59శాతం తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17శాతం తగ్గాయి. వరకట్న వేధింపులు 25 శాతం తగ్గాయి. 343 మందికి శిక్షలు పడ్డాయి" అని వివరించారు. మహిళలపై నేరం జరిగితే 810 నిమిషాల్లో పోలీసులు ఘటనాస్థలికి చేరుకునేలా వ్యవస్థ ఏర్పాటు చేశాం. శక్తి టీమ్‌లను ఏర్పాటు చేశాం. సెక్సువల్ అఫెండర్లపై రౌడీషీట్లు తెరుస్తాం. వారి ఫోటోలను ఆన్‌లైన్‌లో పెట్టి ఎక్స్‌పోజ్ చేస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది" అని హెచ్చరించారు.

గత పాలకుల హయాంలో కేసులు, వేధింపులు, నేరస్థులకు అండ, ప్రజాస్వామ్యంపై దాడులు జరిగాయని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చట్టప్రకారం నడుస్తుందని, శాంతిభద్రతల పునరుద్ధరణ, సైబర్ క్రైమ్ నియంత్రణ, డ్రగ్స్ అరికట్టడం, మహిళల భద్రత వంటి అంశాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.వివేకా హత్య కేసు విషయాన్ని ప్రస్తావిస్తూ ఆ ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్‌లో శంకరయ్య ఉన్నారు. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా నన్ను ఏమార్చారు. శంకరయ్య ఒక సీఎంకు నోటీసులు పంపించడం అంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. క్రిమినల్స్‌తో కలిసి పోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించే స్థాయికి శంకరయ్య చేరుకున్నారు" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ప్రస్తుతం ఫేక్ ప్రచారాలు, సైబర్ క్రైమ్స్ ఎక్కువయ్యాయి. "పేటీఎం బ్యాచ్" లు పెద్ద ఎత్తున ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. వీరిని ఎక్కడున్నా తీసుకువస్తాం. ఈ వ్యవహారంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశాం" అని అన్నారు. సైబర్ ఫ్రాడ్స్ వల్ల కోట్ల రూపాయల నష్టం జరుగుతోందని, ఇడి, కస్టమ్స్ పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని చెప్పారు. ఈ సమస్యను అరికట్టడానికి ప్రత్యేకంగా కార్యాచరణ ప్రారంభించామని తెలిపారు. తప్పు చేసిన వారెవరైనా శిక్షితులు. చట్టం ప్రకారం మాత్రమే చర్యలు తీసుకుంటాం" అని సిఎం స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి రాజీ లేదని, ప్రజల్లో భద్రతా భావన కలిగించేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. జైల్లో నా కదలికలు చూడ్డానికి కూడా డ్రోన్ ఎగరేశారు. అయినా ప్రజలు నాపై నమ్మకంతో నన్ను నాలుగోసారి సీఎం చేశారు. కక్ష రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టులు చేసేవాళ్లం" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఓ ఉద్యమంగా డ్రగ్స్ నియంత్రణ కార్యక్రమాలు చేపడుతున్నాం.ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, మాదక ద్రవ్యాలను కట్టడి చేస్తున్నాం డ్రగ్స్, గంజాయి పండించినా, స్మగ్లింగ్ చేసిన వ్యక్తులపై కేసులతో పాటు ఆస్తులు సీజ్ చేసేందుకు కూడా చర్యలు చేపట్టాంరాష్ట్రంలో గంజాయిని జీరో కల్టివేషన్ స్థాయికి తీసుకువచ్చాం. అయితే పొరుగు రాష్ట్రాల నుంచి కొంతమేర అక్రమంగా రవాణా అవుతోంది. సోషల్ మీడియా ద్వారా తీవ్రస్థాయిలో వేధింపులు చేస్తున్నారు.వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి ప్రపంచ వ్యాప్తంగా పేటియం బ్యాచ్ లను పెట్టి ఫేక్ ప్రచారం చేయిస్తున్నారు ఈ వ్యవహారంపై క్యాబినెట్ సబ్ కమిటీ వేశాం. ఫేక్ ప్రచారాలు చేసే నేరస్తులు ప్రపంచంలో ఎక్కడున్నా తీసుకువస్తామన్నారు. మహిళలపై కించపరిచేలా పోస్టులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారు. ఈ తరహా నేరాలపైసీరియస్‌గా వ్యవహరిస్తాం.. అలాగే రాష్ట్రంలో సైబర్ ఫ్రాడ్స్ తో కోట్లలో నష్ట పోతున్నారు.. బాగా చదువుకున్న వ్యక్తులు కూడా సైబర్ ఫ్రాడ్స్ ఉచ్చులో పడి నష్ట పోతున్నారు. ఇడి కస్టమ్స్ అనే పేరు చెప్పి డబ్బులు కాజేస్తున్న పరిస్థితి ఉంది.. సైబర్ క్రైమ్స్, ఫ్రాడ్స్‌పై మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.. సైబర్ క్రైమ్ నియంత్రణకు ప్రత్యేకంగా కార్యాచరణ చేపట్టాం.. ఫోరెన్సిక్స్ ను కూడా బలోపేతంచేస్తున్నాం.. తోట చంద్రయ్య హత్యకేసుపై సిఐడి దర్యాప్తునకు ఆదేశించాం .. బాపట్లలో అమర్నాథ్ గౌడ్‌ను కాల్చేసిన ఘటనపైనా దర్యాప్తు జరుగుతోందన్నారు.పౌరులు భద్రంగా ఉండాలంటే శాంతిభద్రతలు పటిష్టంగా ఉండాలి. గత పాలకుల హయాంలో జరిగిన అరాచకాలను ఇంకా జీర్ణించుకోలేకపో తున్నాం నేరస్థులను నియంత్రించి శాంతిభద్రతలను కాపాడుకోవాలి. ముఖ్యమంత్రిగా ఎప్పుడున్నా శాంతిభద్రతల విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదు. రాష్ట్ర ప్రజలు, ఎన్డీఏ కార్యకర్తలు అంతా గత పాలకుల చేతుల్లో బాధితులే, శాంతిభద్రతల్ని పూర్తిస్థాయిలో నిర్వహించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.

## అశాంతిని సృష్టిస్తారా?

>> సభ్యులు వెళ్లిపోతే.. ఆయన తనకు నెంబర్‌లేదని సభకు వచ్చి ప్రతిపక్షనేతగా రాజీనామా ఇచ్చేశారు. ఇప్పుడు నెంబర్ లేకుండా నాకెందుకు ఇవ్వరు అంటున్నారు. చివరకు నాపై హైకోర్టుకువెళ్లారు.... ఇప్పుడు సుప్రీం కోర్టుకు వెళ్లారు. నేను ఎక్కువ మాట్లాడలేను.. అయినా మాట్లాడాలి అనిపించింది. పిల్లల భవిష్యత్తు.. రాష్ట్ర భవిష్యత్త కోసం అందరూ పనిచేయాలి' అని స్పీకర్ వ్యాఖ్యానించారు. శాసనసభలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంశంపై చర్చను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని విమర్శించారు. సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులను హరించారని మండిపడ్డారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్టపగలు నడి రోడ్డుపై హతమార్చారని తెలిపారు. అందుకనే వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ప్రజలు మట్టి కరిపించారంటూ యరపతినేని వ్యాఖ్యలు చేశారు.

## వారం - వర్జ్యం

26-09-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చవితి ఉ.9.33
విశాఖ రా.10.09
వర్జ్యం : రా.2.38-4.26
దు.ఉ.8.23-9.11, మ.12.24-1.12
శుభసమయం : ఉ.6.30-7.15, సా.6.30-7.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** సుదూర ప్రాంతాలలోని మీ ఆత్మీయుల సహాయసహకారాలు అందుకుంటారు.

**వృషభం:** కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పొదుపు పథకాలపై దృష్టి సారిస్తారు.

**మిథునం:** విమర్శలను లెక్క చేయక మీ ఆలోచనలకు రూపకల్పన చేస్తారు.

**కర్కాటకం:** జీవిత భాగస్వామితో సంయమనం పాటించడం వలన లాభ పడుతారు. ఫలితాలు కూడా లాభసాటిగానే ఉంటాయి.

**సింహం:** చేపట్టిన వ్యవహారాలలో నిదానం అవసరం. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**కన్య :** పెద్దలతో మాట్లాడేటప్పుడు సంయయనం పాటించండి. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

**తుల :** ఉద్యోగులు అదనపు బాధ్యతలు మోయాల్సి ఉంటుంది. వాహనసౌఖ్యం పొందుతారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులతో కలిసి శుభకార్యాలలో పాల్గొంటారు. వస్తు, వస్త్రాల లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** దూరపు బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది. కళలు, రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.

**మకరం:** నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి.

**కుంభం:** పాత మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**మీనం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు
# తిరుమలేశుని దర్శనం

**తిరుమల, సెప్టెంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా, సంతృప్తిగా జీవించాలని ఆకాంక్షిస్తూ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు ప్రార్థించారు. తిరుమల పవిత్రతను కాపాడే ఆవశ్యకతను ప్రజల్లో విస్తరించాలన్నారు. ఇందుకు టిటిడితోబాటు శ్రీవారిసేవకులు కూడా ముందుండాలని సిఎం చంద్రబాబు కోరారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు గురువారం ఉదయం ఉపరాష్ట్రపతి రాదాకృష్ణన్ దంపతులు, కుటుంబంతో కలసి సిఎం చంద్రబాబునాయుడు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డుసభ్యులు భానుప్రకాశ్ రెడ్డి, దివాకర్‌రెడ్డి, నరేశ్, పనబాకలక్ష్మి, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆలయ సాంప్రదాయంతో ఇస్తికఫాల్‌తో స్వాగతంపలికారు. ఆలయం లోపలకు చేరుకున్న వీరివురూ తోలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకులు మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, సిఎం చంద్రబాబు, ఇఒ సింఘాల్‌కలసి శ్రీవారితీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటం, శేషవస్త్రంతో సత్కరించారు. దేవదేవుని దర్శనంచేసుకోవడం ఆనందంగాఉందని రాధాకృష్ణన్ అనుభూతి చెందారు.

## అసెంబ్లీకి ఎమ్మెల్యేల గైర్హాజరుపై సిఎం సీరియస్

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్న తీరుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు లేటుగా హాజరై.. కొద్దిసేపు సభలో ఉండి.. ఆ వెంటనే ఎమ్మెల్యేలు తిరిగి వెళ్లిపోతున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గమనించి.. వారిపై సీరియస్ అయ్యారు. గురువారం అసెంబ్లీ ప్రారంభమయ్యే సమయానికి.. సభలో కేవలం 30 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు గమనించి.. ఎమ్మెల్యేల హాజరుపై చీఫ్ వీప్ జివి ఆంజనేయులును ఆరా తీశారు. ఆయన వెంటనే అసెంబ్లీలోని వీప్‌లను అప్రమత్తం చేశారు. దీంతో అప్పటికప్పుడు అసెంబ్లీకి హాజరుకావాలంటూ సుమారు 15 మంది ఎమ్మెల్యేలను ఆదేశించారు. అలాగే ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని ఎమ్మెల్యేలకు సైతం విప్‌లు ఫోన్లు చేసి ఎందుకు హాజరు కాలేదంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రజా సమస్యలు.. రాష్ట్రాభివృద్ధిపై చర్చించేందుకు అసెంబ్లీ చక్కటి వేదిక అని సిఎం చంద్రబాబు నాయుడు నమ్ముతారు. అందుకే ఆయన ఈ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరువుతారు. ఆ క్రమంలోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలంటూ వైఎస్సార్సీ అధినేతతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటిది ఎమ్మెల్యేలు సైతం అసెంబ్లీ సమావేశాలకు ఇలా వచ్చి అలా వెళ్లిపోవడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తంచేశారు.

## సిబిఎన్ అంటే డిఎస్సీ, డిఎస్సీ అంటే సిబిఎన్
### మెగా డిఎస్సీ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డిఎస్సీ నియామక పత్రాల అందజేత కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. సుమారు 15,941 మంది విజేతలకు నియామక పత్రాలు అందజేసిన ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ మెగా డిఎస్సీని మెగా హిట్‌గా నిలిపిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. డిఎస్సీపై 106 కేసులు వేశారు. అయినా కేవలం 150 రోజుల్లోనే నియామక పత్రాలు అందించగలిగాం. ఇది కూటమి ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం" అని లోకేశ్ అన్నారు. ప్రతీ ఏటా డిఎస్సీ తప్పనిసరిగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. నవంబర్‌లో టెట్ పరీక్ష నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో 15 డిఎస్సీలు జరిగితే అందులో 14 టిడిపి హయాంలోనే జరిగాయి. ఇప్పటివరకు 2 లక్షల మందికి పైగా టీచర్లను నియమించిన ఘనత మా పార్టీదే. అందుకే సిబిఎన్ అంటే డిఎస్సీ, డిఎస్సీ అంటే సిబిఎన్" అని లోకేష్ వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్ర సమయంలో నిరుద్యోగ యువతతో కలిసినప్పుడు డిఎస్సీ హామీ ఇచ్చామని, అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం చంద్రబాబు మొదటి సంతకం మెగా డిఎస్సీపై చేశారని గుర్తు చేశారు. మన దేశంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి, ఫిన్లాండ్, సింగపూర్ వంటి దేశాలకు పంపి వారి విద్యా విధానాలను అధ్యయనం చేయించేలా సిఎం గారిని కోరాను. ప్రపంచానికి ఆదర్శంగా నిలిచేలా ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్‌ను చూపిద్దాం" అని తెలిపారు. మెగా డిఎస్సీ విజయవంతం కావడానికి అధికారులు, ఉపాధ్యాయులు, మా టీమ్ అందరూ కష్టపడ్డారు. అందుకే ఇది మెగా హిట్ అయ్యింది. గత అయిదేళ్లలో ఒక్క టీచర్‌ని కూడా నియమించకుండా నిరుద్యోగుల మనోభావాలను వైఎస్సార్సీపీ దెబ్బతీసింది, కూటమి ఇచ్చిన హామీని నెరవేర్చింది" అని తెలిపారు.

# యేటా డిఎస్సీ నోటిఫికేషన్

>> యాల కల్పన చేపడుతున్నామని తెలిపారు. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా బదిలీలు పూర్తి చేశామని గుర్తు చేశారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా ప్రతి ఒక్కరికి రూ.15 వేలు చొప్పున ఇచ్చామని వెల్లడించారు. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలని తెలిపారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. తాను నిత్య విద్యార్థినన్న చంద్రబాబు ఎప్పుడు కొత్త విషయాలు నేర్చుకుని ప్రజలకు ఉపయోగపడతా యనుకుంటే వాటిని అమలు చేస్తానన్నారు. 2019-24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం అన్నారు. 10 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారని తెలిపారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో మొదటి హామీ యువతకు 20 లక్షల ఉద్యోగాలివ్వడమే. దాంట్లో భాగంగా మెగా డిఎస్సీపై తొలి సంతకం చేశాను. మెగా డిఎస్సీని సూపర్ హిట్ చేశారు. ఉద్యోగం సంపాదించాలన్న మీకోరిక తీరింది... పేదరికం లేని సమాజం చూడాలనేది నా కోరిక. పేదరికంలేని సమాజాన్ని చూడాలంటే... విద్యతోనే సాధ్యం.. దాన్ని టీచర్లే నెరవేర్చాలి. మగవాళ్లకంటే మహిళలే మంచిగా చదువు చెప్పగలరు. ఇంటిని కూడా మహిళలే చక్కగా తీర్చిదిద్దుతారు. అందుకే సంక్షేమ కార్యక్రమాలు అందించే విషయంలో మహిళలకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాం. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం. స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం పథకం అమలు చేస్తున్నాం. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా.. వారందరికీ రూ. 15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. ప్రధాని సూపర్ జిఎస్టీ తెచ్చారు... ధరలు తగ్గించారు. దసరా, దీపావళి పండుగలను ఆనందంగా జరుపుకోవాలి. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి... ఆదాయం పెరుగుతుంది.. సంక్షేమం సజావుగా సాగించవచ్చు." అని చంద్రబాబు అన్నారు.విద్యా రంగాన్ని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. తొలిసారిగా సీఎం అయినప్పటి నుంచి విద్య పైనే ఎక్కువ శ్రద్ధ పెట్టాను. ఐటీ చదవమని ఆ రోజుల్లో చాలా మందికి చెప్పాను... కొందరు నా మాటపై నమ్మకంతో పట్టణాలకు వచ్చి చదువుకున్నారు. ఆరోజు చక్కగా చదువుకున్న వారు... ఇప్పుడు విదేశాలకు వెళ్లారు.. బాగా స్థిరపడ్డారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రులందరూ కలిసి ఎంత మంది టీచర్లను నియమించారో... నేను ఒక్కడినే అంత మంది టీచర్లను నియమించాను. ఇదీ నేను విద్యా రంగానికి ఇచ్చే ప్రాధాన్యత. విద్యా రంగాన్ని నేను ఎప్పుడూ అశ్రద్ధ చేయలేదు.. నిర్లక్ష్యం చూపలేదు. టీచర్లుగా బాధ్యతలు తీసుకున్న మీరంతా బాగా పని చేయాలి... మంచి పేరు తీసుకురావాలి. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేలా టీచర్లంతా పని చేయాలి. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నాం... సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. పేరెంట్‌టీచర్ మీటింగులు నిర్వహిస్తున్నాం. మన బడిమన భవిష్యత్ పేరుతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నాం. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా టీచర్ల బదిలీలు పూర్తి చేశాం. నారా లోకేష్ నో బ్యాగ్ డే విధానం తెచ్చారు... ఇది వినూత్నంగా ఉంది. స్కూళ్లు తెరిచేలోగానే స్కూల్ కిట్లు, పుస్తకాలు ఇచ్చాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.విలువలతో కూడిన విద్యను అందించేలా టీచర్లంతా పని చేయాలి. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీచర్లు పాఠాలు చెప్పాలి. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీచర్లు తీసుకోవాలి. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలి. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలి. నేను నిత్య విద్యార్థిని... కొత్త విషయాలు నేర్చుకుంటాను.. ప్రజలకు ఉపయోగపడే అంశాలు ఉంటే వాటిని అమలు చేస్తాను. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయి. నో అడ్మిషన్లు బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చారు... ఇది మరింతగా పెరగాలి. విద్యా శాఖ కఠినంగా ఉంటుందని చెప్పాను.. అయినా లోకేష్ ఛాలెంజ్ గా తీసుకున్నారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయి.. దీంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుంది." అని సిఎం వివరించారు.

ఏపీలో ఓ చేతకాని పక్షం ఉంది. ఆ చేతకాని పక్షం మంచి చేయదు. మంచి జరుగుతుంటే ఓర్వలేదు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారు. కానీ ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించారు. పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితి గతంలో ఉండేది. కానీ టిడిపి ప్రభుత్వంలో ఎప్పుడూ ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు ఇచ్చాం. 201924 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం. 10 లక్షల మంది పిల్లలు గత పాలకుల హయాంలో ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారు. ఇంగ్లీష్ మీడియం పేరుతో ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేశారు. తెలుగు మీడియంను రద్దు చేశారు. ఇంగ్లీష్ మీడియం అంటూ కొందరిని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు." అని ముఖ్యమంత్రి విమర్శించారు. గతంలో జరిగిన కార్యక్రమాలన్నింటికంటే భిన్నంగా జరిగిన ఈ సభలో కొత్తగా నియమితులైన టీచర్లతో సిఎం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.

# డిజిటల్‌బుక్ చూపిస్తాం

>> ఉపయోగపడే వైద్య కళాశాలలకు రూ.5వేల కోట్లు పెట్టేందుకు చంద్రబాబు తన దగ్గర డబ్బు లేదంటున్నారు'అని జగన్ దుయ్యబట్టారు. ఏడాదిన్నరలోనే ప్రజా వ్యతిరేకతను ఈ స్థాయిలో కూడగట్టుకున్న చంద్రబాబుకు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని,ఎన్నికలు సజావుగా జరిగితే డిపాజిట్లు కూడా రావని ఆయనకు తెలుసని వ్యాఖ్యానించారు. అందువల్లే ఎన్నికలను సజావుగా జరగనివ్వరని,కాబట్టి మీరంతా గట్టిగా నిలబడాలని పార్టీ నేతలకు సూచించారు. నియోజక వర్గ,గ్రామస్థాయి వరకు పార్టీ అనుబంధ విభాగాల కమిటీలను నియమించి,వాటిలో సభ్యులందరికీ సంక్రాంతి నుంచి గుర్తింపుకార్డులు ఇస్తామన్నారు. అధికారంలోకి రాగానే తొలుత వారందరికీ మంచి చేస్తామని జగన్ వెల్లడించారు. అన్ని స్థాయిల్లోనూ పార్టీని బలోపేతం చేయాలని, కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్రాంతి నాటికి పార్టీ ఐడి కార్డు అందరికీ అందిస్తామని చెప్పారు. పార్టీలో తన హోదా గురించి ప్రతి కార్యకర్తా గర్వంగా చెప్పుకునేలా చేస్తామని అన్నారు. కార్యకర్తలందరి డేటా తన వద్ద ఉందని, పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్లకు మంచి చేస్తామని, అందరికీ మేలు జరుగుతుందని అన్నారు. కష్టసమయాల్లో కార్యకర్తలు పార్టీని భుజాన వేసుకున్నారని వివరించారు. అలాంటి వారి గుర్తింపు కోసమే ఐడి కార్డులు ఇస్తున్నామని చెప్పారు.

# దూసుకొస్తున్న వాయు గుండం

>> కేంద్రం పేర్కొంది. శనివారం వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది.మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయ నగరం తదితర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలంలో 89.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com, Website: https://adcl.in
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.
**E-PROCUREMENT TENDER NOTICE**
**No.09/HOD/UG&F/ADCL/2025-26, Dt. 22.09.2025**

| S.No | Name of the work | ECV |
|---|---|---|
| 1. | Greenery on the Central median of NH-16 - Kanaka Durgamma Varadhi – Peddakakani (20 kms) and one year maintenance. | Rs. 648.35 Lakh |

The above bid from Sl.No. 1 can be downloaded on "ap e-procurement" portal from 26.09.2025 to 10.10.2025, 3.00 PM and due date for submission of Bid on 10.10.2025 up to 3.30 PM, bid opening is on 10.10.2025 @ 4.00 PM. Please refer to www.apeprocurement.gov.in for details. For any further clarifications contact Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: 7095599512.
Sd/- Chairperson & Managing Director
ADCL, Vijayawada

**ZUARI FARMHUB LTD.**
Regd. Office: Jai Kisaan Bhawan, Zuarinagar, Goa - 403726, INDIA

**100% నీటిలో కరిగే ఎరువుల మిశ్రమాల నిలువ మరియు అమ్మకం గురించి సూచన**

సాధారణ ప్రజానీకానికి మేము సంతోషిస్తూ తెలుపుతున్నదేమనగా, వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా 24 అక్టోబర్ 2015 నాడు జారీచేసిన ఆర్డర్ నం.2900 (E) ప్రకారం మరియు దాని సవరణను రెఫర్ చేస్తూ జువారి ఫామ్ హబ్ (ZFL) వారు 100 శాతం నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాల నిలువ ఇంకా అమ్మకం ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభిస్తున్నారు.

FarmHUB

| | Grades / Specification / Composition | 1 NPKSMg with Micronutrients 20:10:10:02:02 | 2 NPK with Micronutrients 10:0:40 | 3 NPKSMg with Micronutrients 16:08:16:02:02 | 4 NPK 18:46:0 | 5 NPK 05:55:17 | 6 NPKS with Micronutrients 18:12:15:02 | 7 NPKS with Micronutrients 12:06:28:05 | 8 PK 00:40:40 | 9 PK 00:48:47 | 10 PK 00:42:47 with Micronutrients | 11 NPK 0:09:46 | 12 NPK with Micronutrients 10:09:16 | 13 NPK 10:15:35 | 14 NPK 7.5:32:32 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Moisture per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen per cent by weight, minimum | 20.0 | 10.0 | 16.0 | 18.0 | 5.0 | 18.0 | 12.0 | - | - | - | - | 10.0 | 10.0 | 7.5 |
| 3 | Water soluble Phosphorous (as P2O5) per cent by weight, minimum | 10.0 | 0.0 | 8.0 | 46.0 | 55.0 | 12.0 | 6.0 | 40.0 | 48.0 | 42.0 | 9.0 | 9.0 | 15.0 | 32.0 |
| 4 | Water soluble Potassium (as K2O) per cent by weight, minimum | 10.0 | 40.0 | 16.0 | - | 17.0 | 15.0 | 28.0 | 40.0 | 47.0 | 47.0 | 46.0 | 16.0 | 35.0 | 32.0 |
| 5 | Sodium (as Nacl) per cent by weight on dry basis, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 6 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 7 | Sulphur (as S) per cent by weight, minimum | 2.0 | - | 2.0 | - | - | 2.0 | 5.0 | - | - | - | - | 2.0 | - | - |
| 8 | Magnesium (as MgO) per cent by weight, minimum | 2.0 | - | 2.0 | - | - | - | - | - | - | - | - | 2.0 | - | - |
| 9 | Calcium (as CaO) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | - | - | 2.0 | - | - |
| 10 | Zinc (as Zn) per cent by weight, minimum | 0.0 | - | - | - | - | 1.0 | - | - | - | - | - | - | - | - |
| 11 | Iron (as Fe) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | 2.8 | - | - | - | - |
| 12 | Boron (as B) per cent by weight, minimum | 0.1 | 0.5 | 0.5 | - | - | 0.2 | 0.1 | - | - | - | - | 0.003 | - | - |
| 13 | Molybdenum (as Mo) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | - | - | 0.001 | - | - |
| 14 | Total chloride (as Cl) per cent by weight on dry basis, max | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 15 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 16 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 17 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

# తిరుమల సమాచారం

## భక్తులకు మరింత అదనపు వసతి సంతోషం

### సాంకేతికతతో క్యూలైన్లనిర్వహణ అభినందనీయం

వెంకటాద్రినిలయం, ఐసిసి కేంద్రం ప్రారంభోత్సవంలో ఉపరాష్ట్రపతి, సిఎం



**తిరుమల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంమ కోసం ప్రపంచ నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతున్న సమయంలో టిటిడి అధికారులు భక్తులకు మరింత అదనపు వసతి కల్పించడం సంతోషనీయమని ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. 102కోట్లతో అధునాతన సదుపాయాలతో నిర్మించిన పిఎసి 5(వెంకటాద్రినిలయం)ను గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్‌తో కలసి ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ఎలాంటి ముందస్తు బుకింగ్ లేకుండా తిరుమలకు వచ్చిన భక్తులకు ఇక్కడ వసతి కల్పిస్తారన్నారు. ఒకేసారి నాలుగువేలమంది భక్తులకు ఉచిత సౌకర్యం కల్పిస్తారు. 16 డార్మిటరీలు, 2,400 లాకర్లు, 24గంటలూ వేడినీటి సదుపాయం తదితర సౌకర్యాలతో యాత్రికుల వసతిసముదాయం ఉందన్నారు.

1,400మంది భక్తులకు ఒకేసారి అన్నప్రసాదాలు వడ్డించే రెండు హాళ్ళు ,కల్యాణకట్ట సదుపాయం కల్పించారన్నారు. వసతి గృహం బుకింగ్ కౌంటర్‌లోకి వెళ్ళిన ఉపరాష్ట్రపతి, సిఎం అక్కడే ఓ భక్తురాలికి తొలి వసతి బుకింగ్ టోకెన్‌ను అందించారు. ఈ ప్రాంగణంలోనే ఏర్పాటుచేసిన వ్యర్థాల నుండి డబ్బువచ్చే యంత్రాన్ని వారిరువురూ పరిశీలించారు. టిటిడి ఏర్పాటుచేసిన విధానం బావుందని ఉపరాష్ట్రపతి అభినందించారు. తిరుమల పోటులోనూ సాంకేతిక ఆధారిత యంత్రాలు అందుబాటులోకి రావడంతో భక్తులకు నాణ్యత ప్రసాదాలు తక్కువ సమయంలో ఎక్కువ ప్రసాదాన్ని సిద్ధం చేసే వీలుకలిగిందన్నారు.

# గత ప్రభుత్వం పోలీసులను అతిగా ఉపయోగించింది

- రాష్ట్రంలో నేరాలు 16 శాతం మేరకు తగ్గాయి
- రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారు

హోం మంత్రి అనిత

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసులను గత ప్రభుత్వ హయంలో అతిగా ఉపయోగించండం జరిగిందని హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు.వారి దుర్మార్గ విధానాల కారణంగా నిదర్శనంగానే జగన్ మోహన్ రెడ్డి 151 నుంచి 11 సీట్లకు పడిపోయారని అన్నారు. వైనాట్ 175 అన్న వారికి ప్రతిపక్ష హోదాకు ప్రజలు ఇవ్వలేదన్నారు.రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్ల సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారని, వారి ఉన్మాదం పరిశ్రమల అభివృద్ధికే అడ్డంకిగా మారిందన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం పట్ల విద్వేష ప్రచారం జరుగుతోందని, కొందరు కులపేర్లు మార్చుకుని అసభ్య పోస్టులు పెడుతున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ కుమార్తెపైనా అసభ్యంగా మాట్లాడటం దారుణమని చెప్పారు. ఈ తరహా సోషల్ మీడియా నేరాలను అరికట్టేందుకు చట్టాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని హోం మంత్రి హితవు పలికారు. ఆర్థిక నేరాలు, డిజిటల్ నేరాల నియంత్రణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హోం మంత్రి స్పష్టం చేశారు. ఏపీ శాసనసభలో శాంతిభద్రతలపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్‌తో పాటు పలువురుపైనా పోలీసులను ప్రయోగించారని గుర్తుచేశారు. చాలా మందికి తాము ఎందుకు జైలుకు వెళుతున్నామో కూడా తెలియని పరిస్థితి అప్పట్లో ఉండేదన్నారు. శాంతిభద్రతలను కాపాడడానికి ఎంతో ప్రయత్నించామని... ఈ ఏడాది రాష్ట్రంలో 16 శాతం నేరాలు తగ్గాయని వెల్లడించారు. బలహీన వర్గాలు, మహిళలపై నేరాల సంఖ్య రాష్ట్రంలో తగ్గిందని సభకు తెలియజేశారు. విపరీతంగా గంజాయి పెరిగిపోయిందని.. గతంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు రాష్ట్రంలోనే ఉండేవని.. చివరకు స్కూళు బ్యాగుల్లోకి కూడా గంజాయి చేరిపోయిందన్నారు. గత అయిదేళ్ల ప్రభుత్వంలో నిఘా విఫలం అయ్యిందని చెప్పడానికి కారణం గంజాయి విపరీతంగా పెరిగిపోవడమని వెల్లడించారు. లిక్కర్ రేటు పెరిగిపోవడంతో గంజాయిని చాలా మంది మత్తు కోసం ఆశ్రయించారని హోంమంత్రి తెలిపారు. సెబ్‌ను రద్దు చేసి ఈగల్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసి ఐపీఎస్ అధికారితో పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఈరోజు గాంజా కల్టివేషన్ రాష్ట్రంలో జీరోకి చేరిందని పేర్కొన్నారు. జనవరి 1 నుంచి ఈరోజు వరకు 32 వేల కేజీల గాంజాను సీజ్ చేశామని సభలో వెల్లడించారు.



శాసనసభలో మంత్రి అనిత

మెడికల్ షాపులలో డ్రగ్స్‌కు సంబంధించినవి దొరుకుతున్నాయని సభ్యులు తమ దృష్టికి తెచ్చారని.. దీనికి వ్యతిరేకంగా ఆపరేషన్ గరుడా, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని నడిపామని తెలిపారు. 40 వేల బడ్డీలపై రైడ్ చేశామని... ఆపరేషన్ చైతన్య, సంకల్పలను పాఠశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు. గత అయిదేళ్ల మహిళల క్యారెక్టర్‌ను దిగజార్చి మాట్లాడారని మండిపడ్డారు. ఉమెన్, చైల్డ్ సేఫ్టీకి ఒక మహిళా ఐపీఎస్‌ను పెట్టి శక్తి యాప్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. ఒక అమ్మాయి..

ఇబ్బందుల వల్ల రైలు పట్టాలవైపు వెళుతుంటే అది చూసిన వారు శక్తి బృందానికి సమాచారం ఇచ్చారని.. ఆ బృందం వెళ్లి ఆ అమ్మాయిని రక్షిస్తే ఆమె ఇప్పుడు డీఎస్సీ రాసి ఉద్యోగం సాధించారని హోంమంత్రి అనిత తెలియజేశారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి తెలిపారు.

## వీణాపాణిగా హంసవాహనంపై మలయప్ప



**తిరుమల,సెప్టెంబర్ 25 ప్రభాత వార్తప్రతి నిధి:** శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి మలయప్పస్వామి వీణాపాణిగా భక్తులకు దర్శనమిచ్చాడు. సరస్వతీదేవి అలంకారంలో స్వామి వారిని విశేషాభరణాలతో తీర్చిదిద్దిన ఆలయ అర్చకులు సాయంత్రం వాహనమండపం వద్దకు వేంచేపు చేశారు. అక్కడ హంసవాహనంపై మలయప్పకు కర్పూరహారతులిచ్చారు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ టిటిడి ఈఓ బోర్డుసభ్యులు, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## మొహిత్ ముందస్తు బెయిల్ రద్దు చేయండి

'తుడా' ఛైర్మన్‌గా అధికార దుర్వినియోగం: హైకోర్టుకు వివరించిన సిఐడి

ఆయన్ని కస్టడీలోకి తీసుకుని విచారిస్తామని వెల్లడి

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం ముడుపుల సొమ్మును తరలించడానికి తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) వాహనాన్ని వినియోగించి,ఆ సంస్థ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఐడీ ఏపీ హైకోర్టుకు వివరించింది. సీఐడి తరపున హైకోర్టులో వాదనలు వినిపించారు. మార్చి 3,5 తేదీలలో వాహనం తిరుపతి పరిసరాల్లో తిరిగినట్లు లాగ్‌బుక్‌లో నమోదు చేశారని, వాస్తవానికి ఆ రోజుల్లో వాహనం హైదరాబాద్ వెళ్ళినటువంటి టోల్‌ప్లాజా సీసీ కెమేరాల్లో నమోదైందని చెప్పారు. వాస్తవానికి ఆ రోజుల్లో వాహనం హైదరాబాద్ వెళ్ళినట్లు టోల్‌ప్లాజా సీసీ కెమేరాల్లో నమోదైందని చెప్పారు. మద్యం ముడుపుల సొమ్మును తుడాకు సంబంధించి అధికార వాహనంలోఓ తరలించినట్లు గన్‌మెన్ మరికొందరు వాంగ్మూలం ఇచ్చారన్నారు. మోహిత్‌రెడ్డిపై పలు కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆయన కుటుంబ సభ్యులకు చెందిన కంపెనీలకు 2022 నుంచి భారీగా సొమ్ము చేరిందన్నారు. సొమ్ము లావాదేవీలపై మోహిత్‌రెడ్డిని కస్టడీలోకి తీసుకొని విచారించాల్సిన అవసరం ఉందని, ముందస్తు బెయిలు పిటీషన్‌ను కొట్టేయాలనికోరారు.

## కృత్రిమ మేధస్సుసాంకేతికతతో గంటకు 5,500మంది భక్తులకు దర్శనం

- క్యూలైన్ల నిర్వహణ ఐసిసి కేంద్రం ప్రారంభంలో సిఎం చంద్రబాబు



**తిరుమల,సెప్టెంబర్ 25ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వేచివుండే సమయం తగ్గించేలా అత్యుత్తమ విధానాన్ని టిటిడి అనుసరించడం మంచిదని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. దీనివల్ల గంటకు 5,500 మంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించే అవకాశం కలుగుతుందన్నారు. ఇప్పుడు నాలుగువేలమంది భక్తులకు దర్శనం చేయిస్తున్న టిటిడి అధికారులు ఇకపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం రెడీ అనలటిక్స్,మెషిన్ లర్నింగ్ సాయంతో స్వామి దర్శనం కోసం నిరీక్షణలో ఎంతమంది భక్తులు ఉన్నారో గుర్తించి,అందుకు అనుగుణంగా క్యూలైన్ నిర్వహణ చేపడతారన్నారు. తిరుమలలోని వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన ఏఐ సాంకేతికత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని గురువారం ఉదయం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్,టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు, మంత్రి నారాలోకేశ్,ఆనంరామనారాయణరెడ్డితో కలసి సిఎం చంద్రబాబునాయుడు ప్రారంభించారు.

ఈ సెంటర్‌ను ఆయన పరిశీలించి సాంకేతిక నిపుణులతో మాట్లాడారు. తిరుమలకొండపైకి నిషేధిత వస్తువులు తీసుకురాకుండా కూడా ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుండి నిశితంగా గమనించడం జరుగుతుందని నిపుణులు సిఎంకు వివరించారు. పవిత్రత,ఆధ్యాత్మికతకు ప్రాధాన్యతనిచ్చేలా ఈ కేంద్రం చక్కగా సేవలందించాలని సిఎం చంద్రబాబు సూచించారు.

# చిన్నశేషునిపై గురువాయూరు శ్రీకృష్ణుడు

**తిరుమల,సెప్టెంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు గురువారం ఉదయం మలయప్పస్వామి గురువాయూరు శ్రీకృష్ణుడుగా భక్తులకు అభయమిచ్చాడు. చేతిలో బంగారుపిల్లనగ్రోవి ,మరోచేతిలో బంగారు వెన్నగిన్నె, తలపై నెమలిపించం ధరించి మలయప్ప స్వామి ఐదుతలల చిన్నశేషునిపై ఆలయ మాడవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చాడు. ఎల్లప్పుడూ శేషునిమీద శయనించే స్వామి మళ్లీ ప్రీతితో రెండవసారి శేషవాహనంపై దర్శనమివ్వడం సంప్రదాయం. ఉదయం 8గంటలకు నిత్యకైంకర్యాలు ముగించుకుని వాహనమండపంవద్ద ఐదుతలల చిన్నశేషవాహనంపై వేంచేపుచేసిన శ్రీమలయప్ప ప్రత్యేక పూజలందుకుని అక్కడ నుండి భక్తులకు అభయమిచ్చేందుకు ముందుకు సాగారు. చిన్నశేష వాహనం వాసుకిగా భావిస్తారు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. శేషవాహనాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్పలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధించి సుఖశాంతులతో ఆనంద పరవశులవుతారని విశ్వాసం.

**- ఉపరాష్ట్రపతి,సిఎం చిన్నశేషవాహనంలో:** తిరుమల పర్యటనలోనే ఉన్న భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు గురువారం ఉదయం చిన్నశేషవాహనసేవలో పాల్గొన్నారు. ఆలయం ముందు స్వామివారి ఆశీస్సులందుకుని పరవశుల య్యారు. ఆలయం ముందు నిరీక్షిస్తున్న భక్తులకు చంద్రబాబు నాయుడు అభివాదం తెలియజేశారు. ఈ వాహన సేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ దంపతులు, సిఎం చంద్రబాబునాయుడు,



టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, బోర్డు సభ్యులు, సివిఎస్ఓ మురళీకృష్ణ,ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### తండ్రి కూతురు దుర్మరణం

**చిలకలూరిపేట,సెప్టెంబర్25,ప్రభాతవార్త:** మండలంలోని జాతీయ రహదారిపై తాతపూడి వద్ద బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుపతికి చెందిన జనరల్ సర్జన్ డాక్టర్ కేదర వెంకటకిషోర్ (42) వారి కుమార్తె అశ్విత (7) మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ కేదర వెంకటకిషోర్ తన భార్య డాక్టర్ అన్నాశ్వేత, కుమార్తె అశ్విత, మరో ముగ్గురు పిల్లలలో కలసి తిరుపతినుంచి గుంటూరుకు బుధవారం రాత్రి బయలుదేరారు. కాగా బుధవారం వేకువ ఝామున సమయంలో తాతపూడి గ్రామం వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టిన సంఘటనలో డాక్టర్ వెంకట కిషోర్, ఆయన కుమార్తె అశ్విత సంఘటనా స్థలంలోనే మృతిచెందారు. ఈ ప్రమాదంలో కారు ముందుబాగం పూర్తిగా దెబ్బతిన్నది. కాగా కారులో ప్రయాణిస్తున్న వెంకటకిషోర్ భార్య డాక్టర్ అన్నాశ్వేత మరో ముగ్గురు పిల్లలకు గాయాలు అయ్యాయి.

## కాత్యాయని మహామాయే! నవరాత్రి వేడుకల్లో దుర్గామాతకు పూజలు



**తిరుపతి,సెప్టెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** మొగలిచెర్ల అవధూత దత్తాత్రేయ మందిరంలో దేవీ నవరాత్రి మహోత్సవాల్లో గురువారం ఉదయం దుర్గామాతను కాత్యాయని దేవి అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ నిర్వాహకులు, అర్చకులు వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ ,పవని విష్ణుకౌశిక్ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## స్వామి సేవలో రెండవరోజు సిఎం చంద్రబాబు



**తిరుమల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని గురువారం ఉదయం మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దర్శించుకున్నారు. సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో బుధవారం రాత్రి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, తిరుమలేశుని ఆశీస్సులందుకున్నారు. గురువారం ఉదయం ఉపరాష్ట్రపతితో కలసి మరోసారి ఆయన శ్రీవారిని దర్శించుకుని, ఆనందంతో కనిపించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.ఛైర్మర్ బిఆర్‌నాయుడు ,ఈఓ సింఘాల్ శ్రీవారి తీర్థప్రసాదాలు ,స్వామివారి చిత్రపటం అందించారు. ఆలయం వెలుపల భక్తులకు నమస్కరిస్తూ అభివాదం చేశారు.

## కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలించిన డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 25,ప్రభాతవార్త** రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా గురువారం ఆధునికంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా దసరా,విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమాండ్ కంట్రోల్ నుండి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమేరాల ద్వారా బందోబస్తు ఏర్పాట్ల గురించి కొత్తగా ఎఐ ఆధారిత కెమేరాల ఏర్పాట్ల గురించి,రద్దీ పెరిగిన సమయంలో తీసుకునే చర్యల గురించి,హోల్డింగ్ ఏరియాల గురించి, ట్రాఫిక్,పార్కింగ్ ఏర్పాట్ల గురించి సిపి రాజశేఖరబాబు ఈ సందర్భంగా డిజిపి హరీష్‌కుమార్ గుప్తాకు వివరించారు. బందోబస్తు ఏర్పాట్లపై డిజిపి హరీష్‌కుమార్ గుప్తా సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ బందోబస్తు విధులు నిర్వహించే విధంగా చేయాలని సూచనలు చేశారు. దసరా,విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు.



డిజిపి హరీష్‌కుమార్ గుప్తాకు వివరిస్తున్న దృశ్యం

## సూపర్ 'సిక్స్' రగడ

- వైఎస్సార్సీ ఎమ్మెల్సీ వ్యాఖ్యలపై మండలిలో దుమారం
- సిఎంను కుప్పం ఎమ్మెల్యే అనడంపై టిడిపి సభ్యుల ఆగ్రహం
- వైఎస్సార్సీ సభ్యులు క్షమాపణ చెప్పాలని మంత్రుల డిమాండ్

**సచివాలయం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త :** సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ ఆరోపణ చేశారు.ఛాలెంజ్‌పై చర్చించేందుకు కుప్పం ఎమ్మెల్యే సిద్ధమేనా అని సవాల్ విసిరారు.దీనితో కూటమి సభ్యులు వైసీపీ సభ్యుడు రమష్ యాదవ్ క్షమాపణలు చెప్పాలని టిడిపి ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. సీఎం గా ఉన్న చంద్రబాబును కుప్పం ఎమ్మెల్యేగా మాట్లాడటం సీఎంను అగౌరవపరచడమేనని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు.విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ మాట్లాడిన మాటలను సమర్థించారుజగన్‌ను పులివెందుల ఎమ్మెల్యే అని అంటున్నారని,ఆయన మాజీ ముఖ్యమంత్రి అని టిడిపి సభ్యులకు తెలియదా అంటూ బొత్స పేర్కొన్నారు.గౌరవం అనేది ఇచ్చి పుచ్చుకోవాలని సూచించారు.బొత్స వ్యాఖ్యలేను మంత్రుల అభ్యంతరం వ్యక్తంచేశారు.మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ సభ్యుడు సీఎం చంద్రబాబును కప్పం ఎమ్మెల్యే అని సంబోధించారని రికార్డులు పరిశీలించి వైసీపీ సభ్యుడితో క్షమాపణలు చెపి ్పంచాలన్నారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సభా నాయకుడని ఆ విషయాన్ని వైసీపీ సభ్యుల ఎలామరి ్చపోతారన్నారు.ఛైర్మన్ కొయ్యే మోషన్ రాజు రికార్డుల పరిశీల కోసం శాసనమండలి ని వాయిదా వేశారు.మండలి ఛైర్మన్ మాట్లాడుతూ సభ్యుడు రమేష్ యాదవ్ మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు.సభ్యుడు వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగిస్తామన్నారు.కొత్తగా వచ్చిన ఎమ్మెల్సీలకు శిక్షణ ఇప్పించే ఏర్పాట్లు చేస్తామన్నారు.సభా నియమాలు,నిబంధనలపై అవగాహన కల్పిస్తామన్నారు. భీమవరంలో అవగాహన సదస్సు పెడదామని మంత్రులు, సభ్యులు రావాలన్నారు.సభ్యులకు ఏదైనా తెలియకపోతే నేర్చుకోవడంలో తప్పులేదన్నారు.సభ్యులు గౌరవంగా వ్యవహరించాలని కోరారు.సూపర్ సిక్స్‌లపై లఘుచర్చ రేపటికి వాయిదా వేసారు.

## తమిళనాడుకు తరలిస్తున్న వంద కిలోల గంజాయి పట్టివేత

- మదురైకు అక్రమ రవాణా - శాంతిపురం వాసులు అరెస్ట్



తమిళనాడు పోలీసులకు పట్టుబడిన నిందితులు

**కుప్పం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** తమిళనాడు రాష్ట్రం మధురైకు అక్రమంగా వంద కిలోల గంజా యిని తరలి స్తున్న ముగ్గురు వ్యక్తులను తమిళ నాడు రా ష్ట్రం కృష్ణగిరి పోలీ సులు అరెస్ట్ చేశారు. తమిళనాడు పోలీసులకు పట్టుబడిన వారిలో ఇద్దరు శాంతిపురం మండల వాసులు మరో తమిళనాడు వ్యక్తి ఉన్నట్లు సమాచారం. తమిళ పోలీసులు నిందితులను అదుపులో తీసుకుని గంజాయి, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీకి చెందిన వేణుగోపాల్ గంజాయి అక్రమ రవాణాకు పాల్పడేవాడన్నారు. ఇతనిపై ఇదివరకే ఒడిషా రాష్ట్రంలో కేసులు నమోదై జైలుకు సైతం వెళ్లి వచ్చాడన్నారు. మధురై నుంచి ఇతనికి వంద కిలోల గంజాయి ఆర్డర్ రావడంతో వేణుగోపాల్, కడపల్లికి చెందిన హరికృష్ణ, తమిళనాడుకు చెందిన వెల్లపాండి అనే ముగ్గురు ఓ టాటా సుమో వాహనంలో గంజాయి తరలిస్తూ మరో టువీలర్‌లో మధురైకు వెళ్తున్నట్లు తెలిపారు. మార్గమధ్యంలో తమిళనాడు రాష్ట్రంకృష్ణగిరి జిల్లాలోని మహరాజకడై ప్రాంతంలో కృష్ణగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. వంద కిలోల గంజాయితో పాటు సుమోవాహనం, టువీలర్‌ను తమిళనాడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కాగా శాంతిపురం మండలం ఎద్దులపల్లికి చెందిన మరో వ్యక్తి సైతం గతకొన్ని నెలల క్రితం గంజాయి తరలిస్తూ ఒడిషా ప్రాంతంలో పోలీసులకు పట్టుబడినట్లు సమాచారం.


AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com, Website: https://adcl.in
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.

E-PROCUREMENT TENDER NOTICE
No.09/HOD/UG&F/ADCL/2025-26, Dt. 22.09.2025

| S.No | Name of the work | ECV |
|---|---|---|
| 1. | Greenery on the Central median of NH-16 - Kanaka Durgamma Varadhi – Peddakakani (20 kms) and one year maintenance. | Rs. 648.35 Lakh |

The above bid from Sl.No.1 can be downloaded on "ap e-procurement" portal from 26.09.2025 to 10.10.2025, 3.00 PM and due date for submission of Bid on 10.10.2025 up to 3.30 PM, bid opening is on 10.10.2025 @ 4.00 PM. Please refer to www.apeprocurement.gov.in for details. For any further clarifications contact Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: 7095599512.
Sd/- Chairperson & Managing Director
ADCL, Vijayawada



ZUARI FARMHUB LTD.
Regd. Office: Jai Kisaan Bhawan, Zuarinagar, Goa - 403726, INDIA

100% నీటిలో కరిగే ఎరువుల మిశ్రమాల నిలువ మరియు అమ్మకం గురించి సూచన

సాధారణ ప్రజానికానికి మేము సంతోషిస్తూ తెలువుతున్నదేమనగా, వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా 24 అక్టోబర్ 2015 నాడు జారీచేసిన ఆర్డర్ నం.2900 (E) ప్రకారం మరియు దాని సవరణను రెఫర్ చేస్తూ జువారి ఫామ్ హబ్ (ZFL) వారు 100 శాతం నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాల నిలువ ఇంకా అమ్మకం ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభిస్తున్నారు.

FarmHUB

| | Grades | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Specification / Composition | NPKSMg with Micronutrients 20:10:10:02:02 | NPK with Micronutrients 10:0:40 | NPKSMg with Micronutrients 16:08:16:02:02 | NPK 18:46:0 | NPK 05:55:17 | NPKS with Micronutrients 18:12:15:02 | NPKS with Micronutrients 12:06:28:05 | PK 00:40:40 | PK 00:48:47 | PK 00:42:47 with Micronutrients | NPK 0:09:46 | NPK with Micronutrients 10:09:16 | NPK 10:15:35 | NPK 7.5:32:32 |
| 1 | Moisture per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen per cent by weight, minimum | 20.0 | 10.0 | 16.0 | 18.0 | 5.0 | 18.0 | 12.0 | - | - | - | - | 10.0 | 10.0 | 7.5 |
| 3 | Water soluble Phosphorous (as P2O5) per cent by weight, minimum | 10.0 | 0.0 | 8.0 | 46.0 | 55.0 | 12.0 | 6.0 | 40.0 | 48.0 | 42.0 | 9.0 | 9.0 | 15.0 | 32.0 |
| 4 | Water soluble Potassium (as K2O) per cent by weight, minimum | 10.0 | 40.0 | 16.0 | - | 17.0 | 15.0 | 28.0 | 40.0 | 47.0 | 47.0 | 46.0 | 16.0 | 35.0 | 32.0 |
| 5 | Sodium (as Nacl) per cent by weight on dry basis, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 6 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 7 | Sulphur (as S) per cent by weight, minimum | 2.0 | - | 2.0 | - | - | 2.0 | 5.0 | - | - | - | - | 2.0 | - | - |
| 8 | Magnesium (as MgO) per cent by weight, minimum | 2.0 | - | 2.0 | - | - | - | - | - | - | - | - | 2.0 | - | - |
| 9 | Calcium (as CaO) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | - | - | 2.0 | - | - |
| 10 | Zinc (as Zn) per cent by weight, minimum | 0.0 | - | - | - | - | 1.0 | - | - | - | - | - | - | - | - |
| 11 | Iron (as Fe) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | 2.8 | - | - | - | - |
| 12 | Boron (as B) per cent by weight, minimum | 0.1 | 0.5 | 0.5 | - | - | 0.2 | 0.1 | - | - | - | - | 0.003 | - | - |
| 13 | Molybdenum (as Mo) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | - | - | 0.001 | - | - |
| 14 | Total chloride (as Cl) per cent by weight on dry basis, max | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 15 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 16 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 17 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

వార్త

ఎవరు మహాబలశాలి అయినప్పటికీ, కోమల హృదయం కలిగి ఉంటాడో అతడే నిజమయిన మానవుడు, ధీరుడు.

- స్వామి వివేకానంద

# మిస్టరీగానే మిస్సింగ్ కేసులు!

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ కేసుల దర్యాప్తులో పోలీసులు అంతగా శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. అదృశ్యమైనవారిలో అధిక సంఖ్యలో పిల్లలు, మహిళలు ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. గత మూడేళ్లలో పది లక్షలకుపైగా మహిళలు అదృశ్యమయ్యారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఇటీవల రాజ్యసభలో వెల్లడించారు. జాతీయ నేరరికార్డుల బ్యూరో గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా మూడేళ్ల కాలంలో రెండు లక్షల అరవైఒక్కవేల మంది బాలికలు, మహిళలు అదృశ్యం కాగా తెలంగాణలో ముప్పైనాలుగు వేల నాలుగు వందల మహిళలు, ఎనిమిదివేల మంది బాలికలు అదృశ్యమైనట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇరవైరెండువేల రెండువందల మందికి పైగా మహిళలు, ఏడువేలతొమ్మిది వందల మంది బాలికలు అదృశ్యమయ్యారు. యేడాది యేడాదికి ఈ అదృశ్యాల సంఖ్య పెరిగిపోతున్నది. అయితే అదృశ్యమవుతున్నవారిలో అధికశాతం మంది తిరిగి ఇళ్లకు చేరుకుంటున్నారని, ఈ విషయం సంబంధిత వ్యక్తులు పోలీసులకు తెలియ చేయకపోవడంతో రికార్డుల పరంగా అదృశ్యాలు అలాగే మిగిలిపోతున్నాయని పోలీసు ఉన్నత వర్గాలు భావిస్తున్నాయి. అదృశ్యమైనవారిలో కొందరు చిన్నారులు అక్రమ రవాణా ముఠాకు చిక్కుతుండగా మరికొందరు వ్యభిచార కూపంలో మగ్గిపోతున్నారు. మధ్యప్రదేశ్‌లో అన్నిరాష్ట్రాల కంటే ఎక్కువగా మహిళలు అదృశ్యమైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2021నుంచి 2024వరకు ముప్పైఒక్క వేల మంది బాలికలు అదృశ్యమైనట్లు అధికారవర్గాలే వెల్లడించాయి. సగటున ఇరవైఎనిమిది మంది మహిళలు, ముగ్గురు బాలికలు రోజుకు అదృశ్యమవుతున్నట్లు ఆ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అదృశ్యమైన కేసులను చేధించడంలో పోలీసులు అంత శ్రద్ధచూపడం లేదనే వాదనలకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న దేశంలోని అనేక న్యాయస్థానాలు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యంచేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు కూడా ఉన్నాయి. గత యేడాది కాకినాడ జిల్లాలో ఒక బాలిక అదృశ్యమైంది. ఆమె కుటుంబ సభ్యులు ఎందరి చుట్టూ తిరిగినా, ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండాపోయింది. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి రావడంతో ఆయన సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో హుటాహుటిన ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి దర్యాప్తు చేయడంతో ఆ అమాయక బాలిక జమ్మూలోఉన్నట్లు పోలీసులు గుర్తించి తీసుకువచ్చారు. దీంతో న్యాయస్థానాలైనా, లేక అధికారంలో ఉన్న పెద్దలైనా పట్టించుకుంటే తప్ప ఫలితం ఉండదనే విశ్వాసం సామాన్యుల్లో రానురాను పెరిగిపోతున్నది. అయితే పోలీసులు ఇటీవల తీసుకుంటున్న చర్యలుసాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అదృశ్యమైన కొన్ని గంటల్లోనే నిందితులను అదుపులోకి తీసుకొని బాలబాలికలను విడిపిస్తున్న సంఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. అపహరిస్తున్న నిందితులపై పటిష్టమైన చర్యలు తీసుకొని మళ్లీమళ్లీ అలాంటి కిడ్నాప్‌లకు పాల్పడకుండా చర్యలు తీసుకోలేకపోతున్నారు. కోటి ఆశలతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న చిన్నారులు ఆకస్మికంగా అదృశ్యమైతే కన్నవారికి క్షోభ మాటలకు అందదు. అలాగే ఇంటి ఇల్లాలు మిస్స్ అయితే ఆ కుటుంబంఅంతా ఎంతటి దుఃఖ సముద్రంలో మునిగిపోతుందో వేరే చెప్పక్కర్లేదు. తమ బిడ్డలు, కుటుంబ సభ్యులు ఎక్కడ ఎటువంటి అవస్థలు పడుతున్నారనే ఆందోళన వారిని నిరంతరం కలచివేస్తున్నది. దేశవ్యాప్తంగా ఎన్ని లక్షల కుటుంబాలు కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నాయో చెప్పలేం. అనారోగ్యంతోనో, ప్రమాదంలోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కాలం గడిచేకొద్దీ ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను కొంతవరకు మరిచిపోతారు. మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్నివర్గాలు అయితే చనిపోయిన తిథిని, తేదీని గుర్తుంచుకొని పిండప్రదానం లాంటి కార్యక్రమాలు చేస్తుంటారు. మరికొందరు ప్రముఖులు, రాజకీయ నాయకులకైతే వర్ధంతి పేరున సభలు, సమావేశాలుపెట్టి వారి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటారు. కానీ ఆకస్మికంగా అదృశ్యమైతే నెలల తరబడి ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతను మాటల్లో వర్ణించలేం. చనిపోయారో బతికిఉన్నారో తెలియదు. బతికి ఉంటే ఎలా ఉన్నారో, తిరిగి వస్తారా? రారా? తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలంగాణలో ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణ చేసిన ఉన్నతాధికారి ఇంటి నుండి వెళ్లి అదృశ్యమైపోయారు. రెండు దశాబ్దాలు దాటిపోయినా నేటికీ ఆయన ఆచూకీ కన్పించలేదు. కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్ ఆయనకుమారుడు అదృశ్యమైనారు. ఇప్పటికీ ఆచూకీ లేదు. ఇలా ఎందరో మిస్స్ అయ్యారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధచూపాలి. అవసరమైతేచట్టంలో మార్పులు చేసి మరింత పదును పెట్టాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలి.

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

# ప్రపంచ దేశాల మధ్య అమెరికా వెనుకడుగు తప్పదా!

రష్యా అమెరికాతో సఖ్యతచాలుఅన్నట్లు ఈమధ్యకాలంలో క్రమేపీదూరం జరుగుతుండడంతో ఇతర దేశాలు కూడా ఆలోచనల్లో పడ్డాయి. పాకిస్థాన్, భారత్‌తో ఘర్షణలకు దిగకుండా కొంత కాలం విదేశీ వ్యవహారాలల్లో స్థబ్దుగా ఉండే అవకాశాన్ని కూడా కాదనలేం. బలహీనపడుతున్న బంగ్లాదేశ్, నేపాల్, అఫ్ఘానిస్థాన్ లాంటి దేశాలూ, అరబ్ దేశాలతోసహా రష్యా, చైనా, భారత్ నాయకత్వంలో అమెరికాకు దూరంగా జరగటమే కాకుండా, తమ అవసరాలకోసం తలపడే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలివి తక్కువగా అనవసరంగా ప్రపంచ రాజకీయాలను చిన్నాభిన్నంచేసి అనుభవరాహిత్యాన్ని చాటుకోవటంతో ఈ పరిస్థితులు దాపురించాయి. అన్నిదేశాలనూ, తమప్రయోజనాల కోసం ఆర్థికంగా దెబ్బకొట్టాలని అమెరికా భావిస్తే ఇతర దేశాలు చూస్తూ ఊరుకుంటాయా? రాజకీయాల్లో స్వలాభమే వ్యక్తికైనా దేశానికైనా పరిగణనలో ఉంటుంది. అందుకనే భవిష్యత్తు యు.యస్ బలహీనపడిన ఈ తరుణంలో ఏ విధంగా మల్చబడుతుందో కాకలు తీరిన నిపుణులు కూడా అంచనాలు వేయలేకుండా ఉన్నారు. అమెరికాకు మాత్రం తన మాట నెగ్గించుకొనే పరిస్థితి లేదని నిపుణులు ఖండితంగా చెప్తున్నారు.



రావులపాటి సీతారాం రావు

నవ్వుకొనే విషయమే అయినా, ట్రంప్ దెబ్బకు అమెరికా వరుల గిరాకీ ఇండియాలో తగ్గిందన్న వార్త చేదునిజంగానే ఉంటుంది. షేర్ మార్కెట్ లాభాలూ నష్టాలతో మానవ సంబంధాలను ముడిపడేట్లు చేసిన డొనాల్డ్ ట్రంప్ చరిత్రలో చాలాకాలం మననంలో ఉంటారు. ఉరుము ఉరిమి మంగలం మీదపడ్డట్లు ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ భారత్ ఆర్థిక స్థితిగతులను శాసించే చర్యగా ఉందని కొందరు ఆర్థిక నిపుణులు అంటున్నా, భారత ప్రధాని మాత్రం మన కాళ్లమీద మనం నిలబడే శక్తి కనీసం ఇప్పుడైనా తెచ్చుకోవాలని జ్ఞాపకం చేయటం అర్థవంతంగా ఆచరించే విధంగానే ఉంది. అంత మాత్రాన ప్రధాని మోడీతోసహా అంతకు మునుపు అధికారంలో ఉన్న నాయకులు భారత్ ఆర్థిక ప్రయోజనాలను పట్టించుకోలేదని విమర్శించటం హేతుబద్ధంగా ఉండదేమో! ఏ దేశ విధానాలైనా ఆదేశ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటాయి. వలసవాదుల నుంచి విముక్తి పొందిన యు.యస్.ఏ (యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా) బహు తక్కువ జనాభాతో స్వతంత్ర దేశంగా అవతరించింది. అయినా ఎక్కువ విస్తీర్ణం గల భూభాగాన్ని ఆర్థికవనరులను ఉత్పత్తి చేసేవిధంగా కాలక్రమేణా మార్చుకుంది. అంతేగాదు మానవ వనరులు అభివృద్ధికి ముఖ్యమని భావించి, తమ దేశంలోకి అందరూ ఆహ్వానితులేఅన్న దార్శనికతతో ఇతర దేశస్థులను నిండు మనసుతోఆహ్వానించి, తద్వారా దేశాభివృద్ధిని అన్ని విధాలా సాధించుకోగలిగింది. ముఖ్యంగా డాలర్‌ను సంపదకు ట్రేడ్ మార్కెట్‌గా గుర్తింపు తెచ్చుకొని ఇతర దేశాలు సహాయ సహకారాలతో అభివృద్ధి చెంది, సరైన నాయకత్వంతో శ్రమించి అగ్రరాజ్యంగా ప్రత్యేక స్థానాన్ని కొన్ని సంవత్సరాలలోనే సాధించుకోగలిగింది. అందుకు ఆ దేశ ప్రజలూ, నాయకులూ అందరూ అభినందనీయులే. అంతవరకు బాగానే ఉంది. అటు తర్వాతతమతో సమంగా కమ్యూనిస్టు దేశాలు మొదలు యుయస్‌యస్ఆర్, తర్వాత చైనా అగ్రరాజ్యాలుగా దాదాపు సమస్థాయిలో అభివృద్ధి చెందిన తర్వాత ప్రపంచ రాజ్యాధినేతగా అన్ని దేశాలనూ చెప్పుచేతల్లో ఉంచుకోవాలనే కాంక్షతో ఈ దేశాల మధ్య పోటీ ద్విగుణీకృతమైంది. అప్పుడే అలీన విధానంతో భారత్, జవహర్‌లాల్ నాయకత్వంతో కొన్ని ఆసియా, అరబ్ దేశాలతో జమకట్టి కోల్డ్‌వార్‌కు అడ్డుకట్ట వేయగలిగింది. ఎప్పుడైతే సోవియెట్ యూనియన్ చిన్నాభిన్నమైందో, అమెరికా పైచేయి సాధించటానికి అర్రులు చాచింది. చైనా కూడా ఆర్థికంగా బలపడి అటు అమెరికాకు, ఇటు బలహీనపడిన రష్యాకూ సవాలు విసిరే స్థాయికి ఎదిగింది. డోనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎంపిక అయ్యేంతవరకు విభిన్న దేశాల మధ్య ఉన్న ఘర్షణలూ, పొరపొచ్చాలు (ఉదాహరణకు ఇజ్రాయిల్-పాలస్తీనా, ఇండియా-పాకిస్థాన్‌ల మధ్య ఘర్షణలు) అగ్రదేశాల మధ్య రాజకీయ పోరుకు దారి తీయలేదు. రష్యాతో విడిపోయిన ఉక్రెయిన్ అమెరికా పంచన చేరగానే అమెరికాకు ఉక్రెయిన్ గనుల మీద కన్ను పడింది. రష్యాతో ఘర్షణలతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌ను అమెరికా దగ్గరకుతీసి అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధానికి దారి తీసింది. ఇజ్రాయిల్ కూడా అమెరికా అండ చూసుకొని గాజా భూభాగాన్ని ఆక్రమించుకొని పాలస్తీన్‌లను దెబ్బ తీసే ప్రయత్నంలో పడింది. ట్రంప్ చట్టాలను లెక్క చేయకుండానే కాంగ్రెస్‌ను ప్రత్యేకంగా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌ను తన విధానాలకు అనుకూలంగా మార్చుకొనే ప్రయత్నాలు చేసుకోవటంలో కొంత విజయం సాధించారు. స్పీకర్ ఆఫ్ ది హౌస్ కూడా అడుగులకు మడుగులొత్తే ధోరణి కనపరుస్తున్నట్లు అమెరికాలోని రాజకీయ వర్గాల భావన.



అమెరికా దేశంలోని ప్రజలు ఇంకా ట్రంప్ నిష్ప్రయోజకత్వాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నట్లు లేదు. ప్రపంచ అవనిక కొంచెం కొత్తగా, గజిబిజిగా కనపడుతున్న మాట నిజం. నిన్నమొన్నటి దాకా చైనా, పాకిస్థాన్‌కు అండగా ఉంటూ భారత్‌ను శత్రుదేశంగా దూరంచేసుకుంది. రష్యా, ఉక్రెయిన్‌తో తల మున్కలయి, పాత స్నేహితుల ఇబ్బందులు పట్టించుకోలేని పరిస్థితిలో పడింది. అమెరికా ట్రంప్ అడ్డగోలు వ్యవహారాలతో మొదటిసారి అమెరికా విదేశాంగ విధానాన్ని ఎవరికీ అర్థంకాని రీతిలో తలకిందులు చేసి చిన్న పిల్లవాడు గెంతులేసినట్లు నేనే ఎన్నో యుద్ధాలను ఆపాను! నావల్లే చాలా మంది మరణావస్థ నుంచి తప్పించుకున్నారు. అందుకని నోబెల్ బహుమతి నాకు లభించినా ఎవరూ ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదని బింకాలుపోతున్నాడు. రష్యా, చైనాలు ప్రపంచపరిస్థితుల్లో సమతుల్యత కోల్పోయిన విధానాన్ని ఇప్పుడు గమనించినట్లయింది. అందుకే ఆసియాలో గట్టిపట్టుతో అన్నివిధాలా అభివృద్ధి సాధిస్తున్న భారత్‌ను తమతో చేర్చుకొని అమెరికా అహంభావానికి అడ్డుకట్ట వేయాలని భావిస్తున్నది. అందుకు అనుగుణంగా రష్యా, చైనా, భారత్‌ల మీద ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లు అర్థం లేనివని, తగు మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరికలు చేస్తున్నది. ట్రంప్ యధావిధిగా ఎంతో సహాయకారిగా ఉన్న తనను కాదని భారత్, రష్యా, చైనాల పంచన చేరి మోసానికి పాల్పడుతున్నదని యూరప్ దేశాల సహాయ సానుభూతులకోసం ప్రయత్నిస్తున్నారు. ఇజ్రాయెల్ గాజాతో యుద్ధాన్ని ఆపకుండా వెస్ట్‌బాంక్‌లో సెటిల్‌మెంట్స్ సంపాదించుకొనేందుకు ముందు ముందుకుపోతే, యూరప్ దేశాలు ఇజ్రాయెల్‌కు ఆయుధాలు ఆపేసే అవకాశం ఉంది. వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్యుపై చేసుకోకుండా 'రెడ్‌లైన్'ను యూరప్ దేశాలు ప్రకటించొచ్చు కూడా. నెతన్యాహు, ఇజ్రాయెల్ అధినేత గోడ మీద రాతను చూడటం లేదు. అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ఒంటరి అయ్యే ప్రమాదం, అమెరికా బలహీనపడుతున్న ఈ తరుణంలో సంభవించే అవకాశం ఉంది. యుద్ధాలలో గెలుపు వాకిటనే ఓటమి కూడా ఉంటుంది. ఇజ్రాయెల్ ఎన్నో సాహసోపేతమైన ఘర్షణలను ఎదుర్కొని విజయాలను సాధించింది కానీ ఎల్లకాలమూ విజయం దక్కటం కష్టమే. గతంలో యూరప్, అమెరికాతో సహ ఇజ్రాయెల్‌కు అండగా నిల్చాయి. ఇప్పుడు ఆ పరిస్థితులు కనపడటంలేదు. ఫ్రాన్స్, ఇంగ్లండ్ దేశాలు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒంటెద్దుపోకడలను సహించే స్థితి కనుమరుగవుతున్నది. ఆసియా దేశాలలో భారత్, చైనా ఒకటిగా ముందడుగు వేసే పరిస్థితులు తాత్కాలికమే అయినా, కనపడుతున్నాయి. రష్యా అమెరికాతో సఖ్యత చాలుఅన్నట్లు ఈ మధ్యకాలంలో క్రమేపీదూరం జరుగుతుండడంతో ఇతర దేశాలు కూడా ఆలోచనల్లో పడ్డాయి. పాకిస్థాన్, భారత్‌తో ఘర్షణలకు దిగకుండా కొంతకాలం విదేశీ వ్యవహారాలల్లో స్థబ్దుగా ఉండే అవకాశాన్నికూడా కాదనలేం. బలహీనపడుతున్న బంగ్లాదేశ్, నేపాల్, అఫ్ఘానిస్థాన్ లాంటి దేశాలూ, అరబ్ దేశాలతోసహ రష్యా, చైనా, భారత్ నాయకత్వంలో అమెరికాకు దూరంగా జరగటమే కాకుండా, తమ అవసరాల కోసం తలపడే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలివి తక్కువగా అనవసరంగా ప్రపంచ రాజకీయాలను చిన్నాభిన్నం చేసి అనుభవరాహిత్యాన్ని చాటుకోవటంతో ఈ పరిస్థితులు దాపురించాయి. అన్ని దేశాలనూ, తమ ప్రయోజనాల కోసం ఆర్థికంగా దెబ్బకొట్టాలని అమెరికా భావిస్తే ఇతర దేశాలు చూస్తూ ఊరుకుంటాయా? రాజకీయాల్లో స్వలాభమే వ్యక్తికైనా దేశానికైనా పరిగణనలో ఉంటుంది. అందుకనే భవిష్యత్తు యు.యస్ బలహీనపడిన ఈ తరుణంలో ఏ విధంగా మల్చబడుతుందో కాకలు తీరిన నిపుణులు కూడా అంచనాలు వేయలేకుండా ఉన్నారు. అమెరికాకు మాత్రం తన మాట నెగ్గించుకొనే పరిస్థితి లేదని నిపుణులు ఖండితంగా చెప్తున్నారు. ●

# గర్భ నిరోధకతపై అవగాహన అవసరం

ఆర్. కిష్టయ్య

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం మహిళా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, యువత శక్తి, సమాజ అభివృద్ధి గురించి అవగాహన పెంపొందించే ప్రధాన దినంగా గుర్తించబడింది. ఈ దినోత్సవం ప్రధానంగా గర్భనిరోధక పద్ధతుల సురక్షిత, సమర్థవంతమైన వినియోగం, వ్యక్తిగత జంట హక్కులపై దృష్టిసారించడం కోసం ఏర్పాటు చేయబడింది. గర్భనిరోధక పద్ధతుల అవగాహన కేవలం వ్యక్తిగత సమస్యలకు పరిమితం కాకుండా సమాజం, దేశ స్థిరత్వానికి కూడా కీలకంగా ఉంది. భారతదేశంలో కుటుంబ నియంత్రణకు సంబంధించిన అవగాహన ప్రాచీనకాలం నుంచే ఉంది. ఆయుర్వేద గ్రంథాలలో ఫర్టిలిటీ నియంత్రణ, మూలికల ఆధారిత గర్భనిరోధక పద్ధతులు వివరంగా వర్ణించబడ్డాయి. మహాభారత, రామాయణ వంటి ప్రాచీన కాలంలో కూడా కుటుంబ పరిమాణాన్ని నియంత్రించడంలో వ్యక్తిగత బాధ్యత, సమాజ పరిమితుల ప్రాధాన్యం ప్రస్తావించబడింది. 20వ శతాబ్దంలో, జనాభా విస్తరణ, మహిళాఆరోగ్యం, కుటుంబ సంక్షేమం ప్రధాన సమస్యలుగా మారడంతో, అంతర్జాతీయంగా గర్భనిరోధక అవగాహనపై ప్రత్యేక దృష్టిసారించడం ప్రారంభమైంది. 2007లో సెప్టెంబర్ 26ని ప్రపంచ గర్భనిరోధక దినోత్సవంగా ప్రకటించింది. గర్భ నిరోధక పద్ధతులు మూడు ప్రధాన వర్గాల్లో విభజించవచ్చు. హార్మోనల్ పద్ధతులలో గర్భనిరోధక పిల్‌లు, ఇంజెక్షన్‌లు, ఇంప్లాంట్‌లు ముఖ్యమైనవి, ఇవి హార్మోన్ల మార్పుల ద్వారా గర్భసాధ్యాన్ని నిరోధిస్తాయి. ప్రకృతి ఆధారిత పద్ధతులలో ఫర్టిలిటీ అవేర్‌నెస్, చక్రగణన, శరీర ఉష్ణోగ్రత పద్ధతులు ఉన్నాయి, వీటిని జాగ్రత్తగా ఉపయోగిస్తే గర్భనిరోధకత సాధ్యమవుతుంది. గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా స్త్రీలలో సుమారు 60 శాతం మంది సురక్షిత గర్భనిరోధక పద్ధతులను ఉపయోగిస్తారు. అయితే అభివృద్ధి చెందని కొన్ని దేశాల్లో ఈసంఖ్య 30శాతం కన్నాతక్కువ. భారత్‌లో స్త్రీలలో సుమారు 58 శాతం మంది మాత్రమే సురక్షిత గర్భనిరోధక పద్ధతులను ఉపయోగిస్తున్నారు. 2015లో ఇది 50 శాతం మాత్రమే ఉండటం, క్రమంగా మార్పు జరుగుతున్నదని సూచిస్తుంది. గర్భనిరోధక పద్ధతులవినియోగం మహిళా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, యువత ప్రగతికి కీలకంగా మారింది. అసురక్షిత గర్భనిరోధకత, అనూహ్య గర్భస్రావాలు, గర్భపాతం వల్ల ఏర్పడే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. పిల్లల సంఖ్యను నియంత్రించడం ద్వారా ప్రతి పిల్లకు సరైన పోషణ, విద్య, వైద్య సౌకర్యం లభిస్తుంది. అలాగే, కుటుంబ వ్యయం, వైద్య ఖర్చులు సమర్థవంతంగా విభజించవచ్చు. సురక్షిత గర్భనిరోధక పద్ధతులు యువతకు చదువు, కెరీర్ అవకాశాలను తగ్గకుండా పెంపొందిస్తాయి. భారతదేశంలో కుటుంబ సంక్షేమ, గర్భనిరోధక అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత ఇంప్లాంట్, శిక్షణా వర్క్‌షాప్‌లు అందించడం జరుగుతుంది. ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్, వైద్య పాఠశాలలు ద్వారా మహిళలు, యువతకు అవగాహన కల్పించబడుతుంది. అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల లోపలి విద్య, సాంప్రదాయ పరిమితుల కారణంగా అవగాహన ఇంకా తక్కువగా ఉంది. ఈ కారణంగా, తల్లితనం రేటు, బాలికల ఆరోగ్యం, మహిళల ఆర్థిక స్వావలంబనపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం సందర్భంగా వర్క్‌షాప్‌లు, సదస్సులు, సామాజిక మీడియా ప్రచారాలు, పబ్లిక్ క్యాంపెయిన్‌లు జరుగుతాయి. యువత, మహిళలు, కుటుంబాలు, వృద్ధులు, సర్వసాధారణ ప్రజలకు సులభంగా, స్పష్టంగా సమాచారం అందించడానికి కృషి జరుగుతుంది. ఈ దినోత్సవం ద్వారా ప్రతి వ్యక్తికి అందించే ముఖ్య సందేశం, ప్రతి వ్యక్తి, ప్రతి జంట గర్భనిరోధక పద్ధతుల గురించి అవగాహన కలిగి, వాటిని సురక్షితంగా ఉపయోగించడం అనేది వారి హక్కు. ఇది మహిళా శక్తి, కుటుంబ సంక్షేమం, సమాజ అభివృద్ధికి మూలాధారం. ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం కేవలం గుర్తింపు మాత్రమే కాదు. సురక్షిత, సమర్థవంతమైన, సులభంగా అందుబాటులో ఉండే గర్భనిరోధక పద్ధతులు సమాజానికి ప్రగతి, ఆరోగ్యం, మహిళా శక్తి, ఆర్థిక స్వావలంబన తీసుకొస్తాయి. ●

# పారిశ్రామికాభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించాలి

వి. వరదరాజు

ఆర్థిక సంస్కరణలు 1990లో ప్రవేశపెట్టాక విదేశీ పెట్టుబడులు వచ్చాయి. పారిశ్రామిక రంగం కొత్త చిగురు తొడిగింది. పరిశ్రమల ఆధునీకరణకు, సాంకేతిక సృజనలకు ద్వారాలు తెరుచుకొన్నాయి. దేశాన్ని ప్రపంచ విఫణితో కలిపాయి. ఈ కామర్స్, కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ రంగాలకు విదేశీ పెట్టుబడులు భారీగా తరలివచ్చాక, ఈ రంగాలు బాగా విస్తరించాయి. అధిక స్థాయిలో నాణ్యమైన ఉద్యోగాల కల్పన జరిగింది. 2023 నాటికి నేరుగా 54 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. పరోక్షంగా మరెన్నో అందించాయి. కానీ ఇటీవల విదేశీ పెట్టుబడుల ధోరణి మారింది. వాటి రాకకూడా తగ్గింది. ఇప్పటికీ ఇండియా పెట్టుబడులను ఆకర్షించగలుగుతోంది. కానీ వాటిలో అధిక భాగం తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఆర్జించే రంగాల వైపు మరలుతున్నాయి. పారిశ్రామిక, సాంకేతిక రంగాలకు దూరంగా జరిగాయి. దేశీయ పారిశ్రామిక వేత్తలు కూడా విదేశాల్లో పెట్టుబడి పెట్టడానికి మొగ్గు చూపిస్తున్నారు. ఈ ధోరణి దేశ పెట్టుబడి వాతావరణ ఆరోగ్యం క్షీణింపచేస్తోంది. ఇటీవల పెట్టుబడుల రాక ప్రోత్సాహకరంగానే వుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 81 బిలియన్ డాలర్లు వచ్చాయి. 2011 సంవత్సరంలో 46 బిలియన్లు వస్తే, అవి 2021 నాటికి 84.8 బిలియనల్లకు పెరిగాయి. ఇదే అత్యధిక పెట్టుబడిగా చెప్పవచ్చు. అప్పటి నుండి వీటి రాక మెల్లగా మందగించింది. 2023-24లో 71 బిలియన్లకు తగ్గింది. కోవిడ్ తరువాతి నాలుగేళ్ల కాలంలో స్థూల పెట్టుబడి సగటున 0.3 శాతం పెరుగుతూ వచ్చాయి. కానీ అదే కాలంలో డిజిన్వెస్ట్మెంట్, పెట్టుబడి తరలింపు బాగా పెరిగింది. సగటు తరలింపు 18 శాతం. పెట్టుబడులు రాకపోకల మధ్య అంతరం చాలా ఎక్కువగా వుంది. కరోనా తరువాతి కాలంలో ఇండియాకు 308 పైచిలుకు బిలయన్ డాలర్స్ వచ్చాయి. వచ్చిన దాంట్లో సగానికిపైగా మూలధనం వెనక్కి మరలిపోయింది. చాలా వేగంగా పెట్టుబడులు వెనుదిరుగుతుండడం వలన దీర్ఘకాల అభివృద్ధికి అవరోధమైంది. టాక్స్ ఆర్బిట్రేజ్, ట్రేడ్ బేస్డ్ మార్గాల్లో పెట్టుబడులు ఎక్కువగా మరలుతున్నాయి. ఆర్థిక సంస్కరణల తొలినాళ్లలో వచ్చిన మూలధనం ఎక్కువ కాలం నిలిచి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పాడ్డాయి. ప్రస్తుతం వచ్చిన పెట్టుబడుల్లో ఆ కోవకు చెందినవి కేవలం 12 శాతంగా వున్నాయి. విదేశీ పెట్టుబడులు వేగంగా తరలిపోతున్నందున అర్థవంతమైన దేశాభివృద్ధికి బాటలు పడటం లేదు. పారిశ్రామీకరణ, మౌలిక సదుపాయాలు, సృజనలకు నిరంతర పెట్టుబడులు అందుబాటులో లేనందున దేశ అభివృద్ధికి అవరోధంకలుగుతోంది. అలాగే దేశీయ పెట్టుబడులు బయటకు తరలిపోవడంకూడా మరో పెద్ద అడ్డంకి. 2011-12లో 13 బిలియన్ డాలర్లు వెనక్కు మరలితే, 2024-25లో 30 బిలియన్లు వెనుదిరిగాయి.



ఇక్కడి రెగ్యులేటరీ అసమర్థతలు, మౌలిక వసతుల కొరత, అనూహ్యమైన విధానం వలనే మేం సరిహద్దులు దాటిపోవలసి వస్తుందని పారిశ్రామిక వేత్తల ముక్త కంఠ ఫిర్యాదు. మూలధనం బయటకు తరలిపోవడం వలన దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతోంది. ఉద్యోగ కల్పన బలహీనంగా ఉందని 2024 ఐయల్ఓ నివేదిక పేర్కొంది. 2020 జులై నుండి 2024 జులై మధ్యకాలంలో 49 వేలకు పైగా ఎంస్ఎంఇలు మూటపడ్డాయి. 3లక్షల 18వేల మంది ఉపాధిపోయింది. ఆవిష్కరణలు మొగ్గ తొడగడం లేదు. అభివృద్ధికి ఇంజనైన పారిశ్రామీకాభివృద్ధి కుంటుపడుతోన్నది. ప్రభుత్వం సంస్కరణలు చేపట్టాక స్వేచ్ఛావ్యాపార రేటింగ్ మెరుగైంది. ఐనప్పటికి అస్పష్ట నియంత్రణ, న్యాయపరమైన చిక్కులు, పాలనా లోపాలు వంటి నిర్మాణాత్మక అడ్డంకుల వలన పెట్టుబడుల అస్థిరత పెరుగుదలకు కారణాలఔతున్నాయి. దేశ, విదేశీ పారిశ్రామికవేత్తల మధ్య పెరుగుతున్న ప్రవర్తన గమనిస్తే, ప్రభుత్వ విధానంలోలోతైన క్రమానుగుణ శూన్యత పొడసూపుతోంది. ఈ ధోరణిని ప్రభుత్వం త్రిప్పి కొట్టాలని భావిస్తే విధాన లోపాలను వేగంగా సరిదిద్దాలి. కేంద్రం దీర్ఘకాల పెట్టుబడులను ఆకర్షించేలా సంస్కరణలు చేయాలి. నియంత్రణలు సులభతరంకావింపు, సుస్థిర విధాన అవలంభన, మౌలికవనరులపై దృష్టి సారించాలి. ఇవే కాకుండా ఆధునిక పారిశ్రామిక అవరాలను తీర్చేలా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి. దేశ పారిశ్రామిక అభివృద్ధికి మేలిమి మానవ వనరుల అభివృద్ధి అత్యంత ముఖ్యమని నిపుణులు గత కొంత కాలంగా చెబుతున్నారు. డిజిన్వెస్మెంట్ పెరుగుదల, పారిశ్రామికవేత్తల ప్రాధాన్యతల మార్పు, మూలధనం దేశ ఎల్లలు దాటిపోవడం అంటే దేశ ఆర్థిక దృక్పథంపై పెట్టుబడిదారులకు నమ్మకం సడలడమే కాదా ! సింగపూర్, మరిషస్‌లు అధిక పెట్టుబడులు ఎలా రాబట్టగలుగుతున్నాయి? ఆ దేశాలు పన్ను వ్యూహంద్వారానే అవి ఆర్థిక ఆధిపత్య కేంద్రాలుగా ఏదిగాయి. దేశ పారిశ్రామిక రంగానికి స్థిరంగా మూలధనం అందించే అమెరికా, జర్మనీ, యుకెలు నేడు ముఖం చాటేస్తున్నాయి. ఆర్థిక సేవలు, ఎనర్జీ పంపిణీ, హాస్పిటాలిటి రంగాలకు మాత్రమే పెట్టుబడులు వస్తున్నాయి. ఈ రంగాలు కూడా జీడీపీ పెరుగుదలకు తోడ్పాడతాయి. కానీ పరిశ్రమలు, మౌలిక వసతులు, ఆధునిక సాంకేతికతలు అత్యంత ముఖ్య రంగాలు. ఇవి బహుళ ప్రయోజనకారులు. ఇవి సుస్థిరాభివృద్ధి కావిస్తాయి. నేడు దేశ స్థూల ఆర్థిక వ్యవస్థ సుస్థిరత ఫ్.డి.ఐతో పెనవేసుకుంది. విదేశీ పెట్టుబడులు పలు ప్రయోజనాలు చేకూర్చుతాయి. ఇవి మూలధన వనరుగా నిలుస్తాయి, చెల్లింపుల సమతుల్యతా మద్దతు, ద్రవ్య పరిపుష్టి కలిగిస్తాయి. నికర విదేశీ పెట్టుబడులు క్షీణిస్తే ఆ ఖాతా నిర్వహణకు సంబంధించిన చిక్కులు, ద్రవ్య యాజమాన్య ఇబ్బందులు తలెత్తుతాయని రిజర్వ్‌బ్యాంకు హెచ్చరించింది. దేశానికి రావాల్సిన పెట్టుబడులు అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు ఎగరేసుకుపోతున్నాయి. కారణాలు ఉన్నత స్థాయి పాలక, ఉద్యోగ వర్గాలకు తెలిసినవే. ఆయాదేశాల పన్నుల విధానం, మార్కెట్ సుస్థిరత, నైపుణ్య మానవ వనరులను కలిగి ఉండటమే. దశాభివృద్ధికి దోహదపడే పెట్టుబడులను ఆకార్షించే సుస్థిర విధానం అవసరం. ●

# ప్రజావాక్కు



## టీ.ఇ.టి.పై పునఃసమీక్ష పిటిషన్

టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీ.ఇ.టి.) గురించి సుప్రీంకోర్టు తీర్పుతో రాష్ట్రంలో కొత్త చర్చ మొదలైంది. ఈ తీర్పు వల్లఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అనిశ్చితి ఏర్పడుతుందన్న భయంతో ప్రభుత్వంపునఃసమీక్ష పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించుకోవడం సమంజసం. టీ.ఇ.టి. అనేది విద్యా నాణ్యతకు కీలకమైన పరీక్ష. అయితే అర్హత ప్రమాణాలు, రిజర్వేషన్ విధానం, మూల్యాంకనంపై ఎప్పటికప్పుడు వివాదాలు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. రాష్ట్రం పిటిషన్ దాఖలు చేయడం ద్వారా స్థానిక పరిస్థితులు, సామాజిక న్యాయం, విద్యా అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రయత్నిస్తోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ట్రంప్ నోబెల్ శాంతికెలా అర్హుడు?

రెండో ప్రపంచ యుద్ధాన్ని అడ్డుకోవడంలో నానాజాతి సమితి చేతులెత్తేసినసమయంలో ఐక్యరాజ్య సమితిని ఏర్పాటుచేసారు. ప్రపంచ దేశాలమధ్య ఘర్షణాత్మక వాతావరణంతలెత్తకుండా చూడటం, ప్రపంచశాంతి భద్రతలను పరిరక్షించడం, స్నేహ సౌహార్ద్రాలతో మానవాళి యావత్తూసమిష్టిగాపురోగమించేలా చేయడంవంటివి ఐక్యరాజ్య సమితి లక్ష్యాలు. వాటిని సాధించడంకోసం నిర్దేశించుకున్న అంతర్జాతీయ కట్టుబాట్లను అమెరికా కాలదన్నిన ఉదంతాలు అనేకం. అలాంటి అమానవీయ అగ్రరాజ్యాధిపతి అంతర్జాతీయ శాంతినోబెల్‌బహామతికి అర్హుడననడం ట్రంపు మానసిక అంధత్వానికి ప్రబల నిదర్శనం.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించాలి

అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో స్థానికసంస్థలలో ఎన్నికలు జరగనున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నికల కమిషన్ ఎస్సీఎస్టీబీసీ మహిళలకు జనరల్ స్థానాలలో ఆయా నియోజకవర్గాలను జనాభా నిష్పత్తి ప్రకారం ఓటర్ల సంఖ్యనుబట్టి రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లుగానే వికలాంగులకుకూడా 5శాతంరిజర్వేషన్ కల్పించాలి. వికలాంగులు ఓటువేసే యంత్రాలు గానే కాకుండా ఎన్నికలలో పోటీ చేసి ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యే అవకాశాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## అమెరికాకు భారత్ దూరమవుతుందా?

నరేంద్రమోడీ తనకు ప్రియ స్నేహితుడిని అంటాడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్. అసలు స్నేహంలో గల లక్షణాలు ఆయనకు తెలిసినట్టు లేదు. తాను బాధపడుతున్నా స్నేహితుడికి కష్టాన్ని కలిగించకూడదనే ప్రాథమిక సూత్రం ఏ మాత్రం తెలియదు. తెలుసుకోవాలని లేదు. కొన్నిజీవితాలు అంతే. వారు బాగా బ్రతికేస్తారు. తెలియని మంచి విషయాలు తెలుసుకోవాలనే జిజ్ఞాస ఈ షన్మాత్రం కలుగదు. ట్రంప్ ఓ చిత్రమైన మనస్తత్వం గల వ్యక్తి. బహుశ ఇటువంటి చపలచిత్తుడైన అధ్యక్షుణ్ణి అమెరికా ఇంతవరకు చూసిఉండదేమో. సుంకాల మోత మోగుతూనే ఉంది. దీనికికారణం రష్యానుండి క్రూడ్ఆయిల్ భారత్ దిగుమతి చేసుకోవడం ట్రంప్‌కు ఇష్టంలేదు. భారత్ అమెరికా విదేశాంగమంత్రుల సమావేశంలో భారత్‌నువదులుకోబోమని మరోకసారి తెలియ జేయడం జరిగింది. ట్రంప్ వైఖరిలో మార్పు రాకపోతే భారత్‌ను దూరం చేసుకుంటున్నట్టే అనుకోవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## వందేభారత్‌లో స్లీపర్ క్లాస్

భారతీయ రైల్వేశాఖ కొత్తగా రెండు స్లీపర్ క్లాస్‌తో వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టనున్నట్లు ఆ శాఖ మంత్రివర్యులు ప్రకటించారు. వందే భారత్‌లో ఉన్న రెండు తరగతుల ధరను సామాన్యులే కాకుండా, అత్యవసరం కానిచో జీతగాళ్లు కూడా భరించే అవకాశం లేదు. ఐతే విమాన ప్రయాణం కన్నా ఈ ధర చాలా తక్కువ. ఈనేపథ్యంలో స్లీపర్ తరగతితో ఉన్న వందేభారత్ రైలు టికెట్ ఛార్జీ , ప్రయాణం చాలా ఉపయోగపడుతుంది. అత్యంత సాంకేతికతతో, సత్వరం గమ్యం చేరే సదుపాయం హెచ్చు ప్రయాణీకులకు సాధ్యమవుతూ రాబడి పెంచే బహుళ ప్రయోజనం. తొలి దశలో అటువంటి రైలు నడిచిన తర్వాత అన్నివిధాల అనుకూలమైతే ఇతర రాష్ట్రాలకు సాధ్యమైన మార్గాలకు విస్తరించవచ్చు.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## మెడిసిన్‌లను కనిపెట్టాలి

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన వ్యాధులైన క్యాన్సర్, బ్లడ్ ప్లెజర్, డయాబెటిస్, న్యుమోనియా, టైఫాయిడ్, థైరాయిడ్, డెంగీ , మలేరియా, తదితర దీర్ఘ కాలిక వ్యాధులకు తాత్కాలిక మెడిసిన్‌లకు బదులు ఆ వ్యాధుల పూర్తి నివారణకు మెడిసిన్‌లను ఫార్మాకంపెనీలు, శాస్త్రవేత్తలు కనిపెట్టాలి. తక్కువ సమయంలో పూర్తిగా నివారించే విధంగా మెడిసిన్‌లను కనిపెట్టాలి.

-డి. చాంద్ బాషా, కర్నూలు

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జిఎస్టీ సవరణలపై ప్రతిపక్షాల తప్పుదారి

## పన్నుల దోపిడీ అంతా కాంగ్రెస్ హయాంలోనే

## లక్నో అంతర్జాతీయ ట్రేడ్ ఎక్స్‌పోలో ప్రధానిమోడీ

**లక్నో, సెప్టెంబరు 25:** జిఎస్టీ రేట్ల తగ్గింపు అంశంపై కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదారి పట్టించాయని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. టూత్‌పేస్ట్ నుంచి ట్రాక్టర్ల వరకు ప్రతి వస్తువు ధరలపై పన్నుభారం తగ్గిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాల హయాంలో పన్ను దోపిడీ జరిగిందన్న ఆయన భారీ పన్నులతో ప్రజలపై భారం మోపారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభించిన మోడీ మాట్లాడుతూ మూడురోజుల కిందట జిఎస్టీ సంస్కరణలు అమలులోకి వచ్చాయని, ఇది నిర్మాణాత్మక మార్పుగా పేర్కొన్నారు. ఇవి భారతదేశ వృద్ధి కథకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ సంస్కరణలు జిఎస్టీ నమోదును సులభతరం చేస్తాయని.. పన్ను వివాదాలను తగ్గిస్తాయన్నారు. ఎంఎస్ఎంఇలకు రిటర్న్లను వేగవంతం చేస్తాయని ప్రతి రంగానికి ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు దేశ ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తాయన్నారు.

2014కి ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్, మిత్రపక్షాలు తమ ప్రభుత్వ వైఫల్యాలను దాచడానికి ప్రజలకు అబద్ధాలు చెబుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పన్నుల ద్వారా భారీ దోపిడీ జరిగిందని దోచుకున్న డబ్బును మరింత దోచుకున్నారని, దేశంలోని సామాన్య పౌరుడు పన్ను భారంతో ఇబ్బందిపడ్డాడని ప్రధాని పేర్కొన్నారు. తన ప్రభుత్వం పన్నులను గణనీయంగా తగ్గించిందని, ద్రవ్యోల్బణాన్ని అరికట్టిందని, ప్రజల ఆదాయంతో పాటు పొదుపును పెంచిందన్నారు. రూ.12లక్షల వరకు ఆదాయాన్ని పన్ను నుంచి మినహాయించడం ద్వారా కొత్త జీఎస్టీ సంస్కరణలను అమలు చేయడం ద్వారా పౌరులు ఈ ఏడాది రూ.2.5లక్షల కోట్లు ఆదా చేస్తారన్నారు. దేశం జీఎస్టీతో పొదు పండుగ జరుపుకుంటోందన్నారు.



2014కి ముందు అధిక పన్ను భారం వ్యాపార ఖర్చులు, గృహ బడ్జెట్‌ను నిర్వహించడం కష్టతరం చేసిందని.. 2014కి ముందు రూ.1000 రేటుఉన్న చొక్కాపై రూ.170 పన్ను విధించారన్నారు. 2017లో జిఎస్టీ అమలులోకి వచ్చాక ఈ పన్ను రూ.50కి తగ్గిందన్నారు. సెప్టెంబర్ 22న అమలులోకి వచ్చిన సంస్కరణలతో అదే రూ.1000 విలువైన షర్ట్‌పై జిఎస్టీ రూ.35 మాత్రమేచెల్లించాల్సి ఉంటుందన్నారు.

2014లో టూత్‌పేస్ట్, షాంపూ, హెయిర్ ఆయిల్, షేవింగ్ క్రీమ్ వంటి ముఖ్యమైన వస్తువులపై రూ.100 ఖర్చు చేస్తే రూ.31 పన్ను విధించారని, బిల్లు రూ.131 పెరిగిందని ఆరోపించారు. 2017లో జిఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత రూ.100 విలువైన వస్తువు ధర రూ.118కి తగ్గిందని, అంటే రూ.13 ఆదా అవుతుందని.. ఇటీవలి జిఎస్టీ సంస్కరణల తర్వాత ఈ ఖర్చు రూ.105కి తగ్గిందని, ఫలితంగా 2014 ముందు రేట్లతో పోలిస్తే ప్రజలకు మొత్తం రూ.26 ఆదా అవుతుందన్నారు.

2014లో నిత్యావసరాల కోసం ఏడాదికి రూ.లక్ష ఖర్చు చేసే కుటుంబం రూ.20వేల నుంచి రూ.25వేలవరకు పన్నులు చెల్లించాల్సి ఉంటుందని జిఎస్టీ సంస్కరణల తర్వాత రూ.5వేల నుంచి రూ.6వేలు మాత్రమే చెల్లిస్తుందన్నారు. 2014కి ముందు ట్రాక్టర్ కొనుగోలు చేసేందుకు రూ.70వేల కంటే ఎక్కువగా పన్ను చెల్లించేదని ఇప్పుడు అదే ట్రాక్టర్‌పై రూ.30వేల మాత్రమే ఖర్చు అవుతుందని రూ.40వేల కంటే ఎక్కువగానే ఆదా అవుతుందని ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన నాటి రోజుల పోలిస్తే ప్రస్తుతం స్కూటర్ల ధరలు రూ.8వేల నుంచి రూ.9వేలు తగ్గుతాయన్నారు. సంస్కరణల పేద, మధ్య తరగతుల వారందరికీ జిఎస్టీ సంస్కరణలతో ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.



# అగ్ని ప్రైమ్ క్షిపణి పరీక్ష విజయవంతం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** భారత రక్షణ పరిశోధన సంస్థ(డిఆర్‌డిఒ) ఆధ్వర్యంలో నూతనంగా అభివృద్ధి చేసిన మధ్యశ్రేణి రేంజ్ 'అగ్ని ప్రైమ్ క్షిపణి' పరీక్ష విజయవంతమైంది. ఈమేరకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 'ఎక్స్' ఖాతాలో వీడియోను షేర్ చేశారు. డిఆర్‌డిఒ శాస్త్రవేత్తలను అభినందించారు. ముఖ్యంగా భారత్‌వంటిదేశాలకు స్వల్ప, మధ్యస్థ, దీర్ఘశ్రేణి క్షిపణుల పరీక్ష అనేది సాధారణమే. అయితే ఇది సాధారణ క్షిపణి పరీక్ష కాదు. 2 వేల కి.మీ పరిధి కల్గిన అణ్వాయుధ సామర్థ్యం. గత అగ్ని ప్రైమ్‌ను భారతీయ రైల్వే లోకోమోటివ్ లాగిన్ లాంచ్ బెడ్ నుండి ప్రయోగించారు. ఈ ప్రయోగంతో రష్యా, అమెరికా, చైనా వంటి ఎలైట్ జాబితాలో భారత్ చేరింది. రైల్‌కార్ ఆధారిత ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు లేదా ఐసీబీఎంలను ప్రయోగించగల సామర్థ్యం కలిగి ఉంది. "ఈ రకమైన మొట్టమొదటి ప్రయోగం ప్రత్యేకంగా రూపొందించిన, రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుండి నిర్వహించబడింది" అని రక్షణ మంత్రి అన్నారు. ముందస్తు షరతులు లేకుండా రైలు నెట్‌వర్క్‌లో కదలగల సామర్థ్యం ఉంది. ఇది తక్కువ ప్రతిచర్య సమయం, క్రాస్-కంట్రీ మొబిలిటీని అనుమతిస్తుంది అని రాజ్‌నాథ్ సింగ్ తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. ఈ విజయవంతమైన పరీక్ష భారత్‌ను ఆన్-ది-మూవ్ రైలు నెట్‌వర్క్‌ల నుండి క్యానిస్టరైజ్డ్ లాంచ్ సిస్టమ్‌లను అభివృద్ధి చేసిన ఎంపిక చేసిన దేశాల సమూహంలో చేర్చింది అని రక్షణ మంత్రి పేర్కొన్నారు.



# బీహార్ ఎన్నికల బిజెపి ఇన్‌చార్జిగా ధర్మేంద్ర ప్రధాన్

## బెంగాల్‌కు భూపేందర్ యాదవ్, తమిళనాడుకు బైజయంత్ పాండ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు బిజెపి ఎన్నికల ఇన్‌చార్జీలను ప్రకటించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్ షా బీహార్‌లో విస్తృతంగా పర్యటిస్తూ అనధికారికంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారం నిలబెట్టుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగానే బిజెపి అగ్రనాయకత్వం ఆ పార్టీ అగ్రనేత, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమించింది. ప్రధాన్‌తోపాటు కేంద్ర జల్ శక్తి మంత్రి సిఆర్ పాటిల్, ఉత్తర్ ప్రదేశ్ మంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్యలను సహ ఇన్‌చార్జులుగా వ్యవహరించనున్నారు. మరో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను పశ్చిమబెంగాల్‌కు ఇన్‌చార్జిగా ప్రకటించింది. ఆయనకు తోడుగా, త్రిపుర మాజీ సిఎం బిప్లబ్ కుమార్ దేబ్‌ను నియమించింది. ఢిల్లీకి చెందిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పాండాకు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించింది. పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహుల్ పాండాకు సహాయకారి పనిచేయనున్నాడు.

# సౌదీ గ్రాండ్ ముఫ్తీ కన్నుమూత

**దుబాయి, సెప్టెంబరు 25:** సౌదీ సామ్రాజ్యానికి ఇస్లామిక్ వ్యవహారాల సలహాదారుగా సుమారు రెండు దశాబ్దాలకుపైబడి పనిచేసిన గ్రాండ్‌ముఫ్తీ షేక్ అబ్దుల్ అజజ్ బిన్ అబ్దుల్లా బిన్ మొహ్మద్ ఆల్‌షేక్ కన్నుమూసారు. సౌదీ సామాజిక సరళీకరణకు కృషిచేసిన ఇస్లామిక్ పండితునిగా ఆయనకు పేరు ప్రఖ్యాతులు లభించాయి. గ్రాండ్ ముఫ్తీగా ఆయన సున్నీ ముస్లిం ప్రపంచంలో కీలక పాత్రపోషించారు. మహిళలడ్రైవింగ్‌కుఅనుమతించడాన్ని సినిమా థియేటర్ల ప్రారంభాన్ని, సామాజిక సరళీకరణను సమర్థించారు. ఉగ్రవాదసంస్థల కార్యకలాపాలు తీవ్రంగా వ్యతిరేకించారు. ముఫ్తీ మరణంతో సౌదీ అరేబియా ఒకగొప్ప విజ్ఞాన నిపుణుడిని కోల్పోయిందని సౌదీ రాజాస్థానం ప్రకటన విడుదలచేసింది.

# వితంతువు ఆస్తులు పిల్లలు లేకుంటే భర్త వారసులకే

## సుప్రీం కోర్టు సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** హిందూ వారసత్వ చట్టంపై సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఒక హిందూ మహిళ వీలునామా రాయకుండా భర్త, పిల్లలు లేకుండానే చనిపోతే, ఆమె ఆస్తి పుట్టింటి కుటుంబానికి కాకుండా భర్త వారసులకే చెందుతుందని కోర్టు పేర్కొంది. ఈ విషయంలో హిందూ సంప్రదాయాలు, వివాహ వ్యవస్థను పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. హిందూ వారసత్వ చట్టం 1956లోని సెక్షన్ 15(1)(బి)ని సవాల్‌చేస్తూ దాఖలైన ఒక పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ బి.వి. నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారిస్తూ.. పిటిషనర్ల వాదనలకు ముందు కొన్ని ముఖ్య విషయాలను గుర్తు చేసింది. "ఇది హిందూ వారసత్వ చట్టం. హిందూ అంటే ఏమిటి, హిందూ సమాజం ఎలా నియంత్రించబడుతుంది, దాని అర్థం ఏమిటో దయచేసి గుర్తుంచుకోండి. మీరు ఆ పదాలను ఉపయోగించడానికి ఇష్టపడకపోవచ్చు కానీ కన్యాదానం జరిగినప్పుడు ఒక మహిళకు గోత్రం మారుతుంది, పేరు మారుతుంది. ఆమెభర్తనుంచి జీవన భృతిని కోరగలదు" అని ధర్మాసనం పేర్కొంది. జస్టిస్ నాగరత్న దక్షిణ భారతదేశంలోని కొన్ని సంప్రదాయాలనుకూడా ప్రస్తావించారు. "దక్షిణ భారత దేశంలో జరిగే వివాహాలలో.. ఒకగోత్రం నుంచి మరొక గోత్రంలోకి మారుతున్నట్లు ఆచారబద్ధంగా ప్రకటిస్తారు. మీరు ఈ వాస్తవాలన్నింటినీ విస్మరించలేరు" అని ఆమె అన్నారు. ఒక మహిళ వివాహం చేసుకున్న తర్వాత చట్టం ప్రకారం ఆమె బాధ్యత భర్త, అతని కుటుంబంపై ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆమె తన తల్లిదండ్రుల లేదా తోబుట్టువుల నుంచి జీవన భృతిని కోరలేదని గుర్తు చేసింది. ఒకమహిళ వివాహం చేసుకుంటే..చట్ట ప్రకారం ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించింది. అలాగే భర్త, అత్తమామలు, పిల్లలు, భర్త కుటుంబమే ఉంటుందని కోర్టే సమాధానం కూడాచెప్పింది. ఆమె తన సోదరుడిపై జీవన భృతి పిటిషన్ దాఖలు చేయలేదని కూడా వ్యాఖ్యానించింది. ఒకమహిళకు పిల్లలు లేనట్లయితే.. ఆమె ఎప్పుడైనా వీలునామా రాసుకోవచ్చని జస్టిస్ నాగరత్న తెలిపారు. ఈ చట్టం అన్యాయం, వివక్షతో కూడుకున్నదని సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ వాదించారు. "ఒక పురుషుడు వీలునామా లేకుండా మరణిస్తే.. అతని ఆస్తి అతని కుటుంబానికి చెందుతుంది. మరి ఒకమహిళ పిల్లలులేనప్పుడు ఆమె ఆస్తి కేవలం ఆమె భర్త కుటుంబానికి మాత్రమే ఎందుకు చెందాలని ఆయన ప్రశ్నించారు. ఈ వాదనపై ధర్మాసనం స్పందిస్తూ న్యాయనిర్ణయాల ద్వారా వేల సంవత్సరాలుగా ఉన్న సంప్రదాయాలను మార్చడం సరికాదని హెచ్చరించింది.

# పెళ్లికోసమే మతమార్పిడి అయితే చెల్లదు!

## అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు



**అలహాబాద్, సెప్టెంబరు 25:** వివాహం కోసం జరిపే మతమార్పిడి చట్టవిరుద్ధమని తేలితే, ఆ వివాహానికి ఎలాంటి చట్టబద్ధత ఉండదని అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అలాంటి పెళ్లి దానంతట అదే రద్దయిపోతుందని, చట్టం దృష్టిలో వారు భార్యాభర్తలుగా పరిగణించబడరని స్పష్టం చేసింది. ఒక జంట వివాహానికి సంబంధించిన కేసులో ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. హిందూ మతానికి చెందిన చంద్రకాంత, ముస్లిం మతానికి చెందిన మహమ్మద్ బిన్ కాసీం అలియాస్ అక్బర్ ప్రేమించుకున్నారు.

పెళ్లి చేసుకోవడం కోసం చంద్రకాంత ఇస్లాం మతంలోకి మారినట్లుగా ఓ సర్టిఫికెట్‌ను సృష్టించారు. ఖాన్‌కారే ఆలియా అరిఫీయా అనే సంస్థ ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఈ ధ్రువపత్రం జారీ చేసినట్టుగా ఉంది. దాని ఆధారంగా మే 26న ఖాజీ వారికి ముస్లిం సంప్రదాయం ప్రకారం వివాహం జరిపించారు. అయితే, తమ కుమార్తెను మభ్యపెట్టి, నకిలీ సర్టిఫికెట్‌తో మతం మార్చి పెళ్లి చేసుకున్నారని చంద్రకాంత తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు, తమ వివాహంలో ఎవరూ జోక్యం చేసుకోకుండా ఆదేశాలుఇవ్వాలని కాసీంకూడా పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం అసలు నిజాన్ని రాబట్టింది. విచారణలో భాగంగా ఖాన్‌కారే ఆలియా అరిఫీయా సంస్థను కోర్టు వివరణ కోరగా, తాము చంద్రకాంతకు ఎలాంటి మతమార్పిడి సర్టిఫికెట్‌ను జారీ చేయలేదని ఆ సంస్థ కార్యదర్శి స్పష్టం చేశారు.

దీంతో సమర్పించిన ధ్రువపత్రం నకిలీదని నిర్ధారణ అయింది. దీని ఆధారంగా మతమార్పిడే చట్టవిరుద్ధమైనప్పుడు, దానిపై ఆధారపడి జరిగిన వివాహం కూడా చెల్లదని న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అయితే, ఆ జంట కలిసి జీవించాలనుకుంటే మరో మార్గం ఉందని కోర్టు సూచించింది. మతమార్పిడి అవసరం లేని ప్రత్యేక వివాహ చట్టం కింద వారు తమ పెళ్లిని రిజిస్టర్ చేసుకోవచ్చని, దాని ద్వారా తమ బంధానికి చట్టబద్ధత కల్పించుకోవచ్చని న్యాయస్థానం మార్గం చూపింది.

# ఐరాసలో నాకు అవమానం..

## దర్యాప్తుకోసం సీక్రెట్ సర్వీస్‌కు ట్రంప్ ఆదేశం



**న్యూయార్క్, సెప్టెంబరు 25:** ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించేందుకు వెళ్లే క్రమంలో ఎదురైన చేదు అనుభవాలపై ట్రంప్ సీరియస్‌గా స్పందించారు. సీక్రెట్ సర్వీస్ దానిపై దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు చేశారు. ఈ విషయాన్ని ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'ఐరాసలో నిన్న నాకు అవమానం జరిగింది. ఒక్కసారి, రెండుసార్లు కాదు.. ఏకంగా మూడు దురదృష్టకర ఘటనలు జరిగాయి. తొలుత పైకి వెళుతున్న ఎస్కలేటర్ ఆగిపోయింది. ఆ తర్వాత టెలిప్రాంప్టర్ పని చేయలేదు. అది దాదాపు 15 నిమిషాలు ఆగిపోయింది. కానీ, నా ప్రసంగానికి అద్భుతమైన రివ్యూలు వచ్చాయి' అని పేర్కొన్నారు. ఇక ఆడిటోరియంలోని సౌండ్ సిస్టమ్ ఘోరంగా ఉందని ఎద్దేవాచేశారు. తాను మాట్లాడిన తర్వాత భార్య మెలానియా వైపు చూడగా.. ఆమె ఒక్క ముక్క కూడా వినిపించలేదని పేర్కొన్నారు. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు. ఈ మూడూ ఉద్దేశపూర్వకంగా చేసినవే అని పేర్కొన్నారు. ఈలోపాలపై దర్యాప్తు చేపట్టాలని ఐరాస సెక్రటరీ జనరల్‌కు లేఖ రాస్తానని చెప్పారు. దీనిలో సీక్రెట్ సర్వీస్‌ను భాగస్వామి చేయాలన్నారు. అయితే దీనిపై ఐరాస ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ స్పందిస్తూ.. అమెరికా అధ్యక్షుడి బృందంలోని ఓ వీడియోగ్రాఫర్ ట్రంప్-మెలానియాను ఎదుటినుంచి చిత్రీకరిస్తూ ఎస్కలేటర్ సేఫ్టీ వ్యవస్థను పొరబాటున నొక్కి ఉండొచ్చని తమ దర్యాప్తులో భావిస్తున్నామన్నారు. భార్య మెలానియాతో కలిసి సర్వప్రతినిధి సభకు వచ్చిన ఆయన.. సమావేశ ప్రాంగణానికి చేరుకునేందుకు ఎస్కలేటర్ ఎక్కారు. వారిద్దరూ అలా అడుగుపెట్టారో, లేదో ఆ యంత్రం హఠాత్తుగా ఆగిపోయింది. వారు కాస్త తూలినట్లయ్యారు. దీంతో ఒక్క క్షణం అంతా బిత్తరబోయారు. మెలానియా కాస్త చొరవగా మెట్లెక్కి వెళ్లారు. ఆమె వెంటే ట్రంప్ అడుగులు వేశారు. ఈ విషయాలను ఆయన సమావేశంలో ప్రస్తావించారు. 'ఈ రోజు రెండు విషయాలు ప్రతికూలంగా జరిగాయి. ఒకటి చెత్త ఎస్కలేటర్.. రెండోది పనిచేయని టెలిప్రాంప్టర్. థాంక్యూ వెరీమచ్' అంటూ వ్యంగ్యంగా ప్రసంగాన్ని ప్రారంభించారు.

## జుబిన్‌గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తునకు సిట్ ఏర్పాటు: అసోం సిఎం మహంత

**గువాహతి, సెప్టెంబరు 25:** అస్సామీ గాయకుడు జుబిన్‌గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపించేందుకు అస్సాం ప్రభుత్వం 10 మంది సభ్యులతో సిట్ ఏర్పాటుచేసింది. సిఐడి స్పెషల్ డైరెక్టర్ జనరల్ ఎంపి గుప్తా ఈ సిట్‌కు నేతృత్వం వహిస్తారు. నిర్దిష్టమైన వ్యవధిలోపు సమగ్ర నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మ ఆదేశాలు జారీచేసారు. గార్గ్ మృతికి సంబంధించి ఎవరి ప్రమేయం ఉన్నప్పటికీ ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. గార్గ్ మృతదేహంనుంచి సేకరించిన నమూనాలను సిఎఫ్ఎస్ఎల్‌కు పంపించామని సమగ్ర పరీక్షల నివేదిక వచ్చినతర్వాత మరింత వేగం పుంజుకుంటుందన్నారు. సిట్‌కు దర్యాప్తులో పూర్తిస్వేచ్ఛనిస్తున్నట్లు తెలిపారు. గార్గ్ తన స్నేహితులు, సహచరులతో ఈత కొడతుండగానే సముద్రంలో మునిగి చనిపోయారని చెపుతున్నారు. ఇందుకు సంబంధించి అస్సాంరాష్ట్రం మొత్తంగా కనీసం 54 ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. దీనితో సిఎం గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. గాయకుడు, గీతరచయిత, నటుడు, చిత్రనిర్మాత అయిన 52 ఏళ్ల జుబిన్‌గార్గ్ ఈనెల 19 నుంచి 22వరకూ ఈశాన్య ఉత్సవాలు నిర్వహించేందుకు సింగపూర్‌కు వెళ్లారు. అస్సాం పారిశ్రామికవేత్త శ్యాంకను మహంతా ఈ వేడుకలను నిర్వహించారు. ఆరోగ్యం సజావుగా లేకున్నా గార్గ్‌ను ఈతకొట్టేందుకు ఎవరు అనుమతించారన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. సిట్‌దర్యాప్తుపై గార్గ్ సతీమణి, ఫ్యాషన్ డిజైనర్ గరిమా సైకియా గార్గ్ స్పందించారు. అస్సాం ప్రభుత్వం, దర్యాప్తుపైనా తనకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు.

# సంక్షిప్తంగా..

## ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడికి ఐదేళ్లు జైలు, లక్ష యూరోల జరిమానా



**పారిస్, సెప్టెంబరు 25:** ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీకి ఐదేళ్ల జైలు శిక్ష పడింది. అంతర్జాతీయ వేదికపై లిబియా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడానికి బదులుగా అక్రమ నిధులు పొందడానికి గడాఫీతో ఒప్పందం కుదుర్చుకున్నారని సర్కోజీపై ఆరోపణలొచ్చాయి. చట్టవిరుద్ధమైన నిధులపై లిబియాతో నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు పారిస్ కోర్టుగా దోషిగా తేల్చింది. ఐదేళ్ల జైలు విధిస్తూ గురువారం తీర్పు వెలువరించింది.లక్ష యూరోల జరిమానా విధించింది. అవినీతితో సహా ఇతర ఆరోపణల నుంచి సర్కోజీని నిర్దోషిగా ప్రకటించారు. గడాఫీతో అలాంటి ఒప్పందం కుదుర్చుకున్నారని లేదా లిబియా పంపిన డబ్బు సర్కోజీ ప్రచార ఖజానాకు చేరుకుందని అనడానికి ఎటువంటి రుజువు లేదని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు. నికోలస్ సర్కోజీకి శిక్ష విధించడంఅంటే, అతను అప్పీలు దాఖలు చేయాలావద్దా అనే దానితో సంబంధం లేకుండా సర్కోజీ జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. కోర్టు తీర్పు అనంతరం నికోలస్ సర్కోజీ మీడియాతో మాట్లాడుతూ, తాను నిర్దోషినని, కోర్టు తనకు ఐదేళ్ల జైలు శిక్ష విధించిన తీర్పుపై అప్పీలు చేస్తానని అన్నారు.

## ఇండియాకు పెద్ద అభిమానినే కానీ..: అమెరికా మంత్రి క్రిస్‌రైట్

**న్యూయార్క్, సెప్టెంబరు 25:** తమ అద్భుత మిత్ర దేశమైన భారత్‌తో అమె రికా ఇంధన సహకారాన్ని విస్తరించుకోవాలని కోరుకుంటున్నట్లు అగ్రరాజ్య ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ తెలిపారు. ఉభయ దేశాల మధ్య ఇంధన, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసే అంశంపై భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో చర్చించినట్లు వెల్లడించారు. న్యూయార్క్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో క్రిస్ రైట్ ఈ వ్యాఖ్యలుచేశారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు అంశాన్నీ ఆయన ప్రస్తావించారు. 'నేను భారత్‌కు పెద్ద అభిమానిని. ఆ దేశమంటే మాకు చాలా ఇష్టం. ప్రపంచం లోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌తో ఇంధన వాణిజ్యాన్ని మరింత పెంచుకునేందుకు మేం ఎదురుచూస్తున్నాం. అయితే, ప్రస్తుతం ఆ దేశం మరో విషయంలో (రష్యా చమురు కొనుగోలును ఉద్దేశిస్తూ) చిక్కుకుంది' అని క్రిస్ రైట్ అన్నారు.

## మిగ్ - 21 వీడ్కోలులో స్క్వాడ్రన్ లీడర్ ప్రియాశర్మ!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** వాయుసేన తన ఒకప్పటి తురుపుముక్క మిగ్-21 ఫైటర్ జెట్లకు ఘనంగా తుది వీడ్కోలు పలికేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో స్క్వాడ్రన్ లీడర్ ప్రియాశర్మ పేరు వార్తల్లో నిలిచింది. వాయుసేన చీఫ్ ఎపి సింగ్‌తో పాటు చివరి సార్టిలో పాల్గొనే పైలట్లలో ఈమె కూడా ఒకరు. సెర్మోనియల్ ఫ్లైపాస్ట్‌కు నిర్వహించిన రిహార్సల్స్‌లో ప్రియాశర్మ పాల్గొన్నారు. పాంథర్స్‌గా పిలిచే 23వ స్క్వాడ్రన్‌కు చెందిన మిగ్-21లు దీనిలో పాల్గొననున్నాయి. రాజస్థాన్‌లోని ఝున్‌ఝున్‌ను జిల్లాకు చెందిన ప్రియ ఇంజనీరింగ్ తర్వాత తండ్రి అడుగుజాడల్లోనే నడిచి వాయుసేనలో చేరారు. తన బ్యాచ్‌లో ఆమె ఒక్కరే మహిళ కావడం విశేషం. 2018లో 2018లో దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ప్రియాశర్మ గ్రాడ్యుయేషన్ చేశారు.

## పదిరోజుల్లో కేజీవాల్‌కు ఇంటిని కేటాయిస్తాం: కేంద్రం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు పది రోజుల్లోగా ప్రభుత్వ నివాసం కేటాయిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ మేరకు ఢిల్లీ హైకోర్టుకు తెలియజేశారు. గురువారం వర్చువల్‌గా కోర్టు విచారణకు హాజరైన ఆయన జస్టిస్ సచిన్ దత్తాకు హామీ ఇచ్చారు. 'ఈరోజు నుంచి పది రోజుల్లోగా ఆయనకు (కేజ్రీవాల్) తగిన వసతి కేటాయిస్తాం. మీరు నా స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయవచ్చు' అని అన్నారు. కాగా, 2024 అక్టోబర్‌లో ఢిల్లీ సిఎం పదవినుంచి వైదొలిగిన అరవింద్ కేజ్రీవాల్, ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లోని అధికార నివాసాన్ని ఖాళీచేశారు. నాటినుంచి మండి హౌస్ సమీపంలోని మరో పార్టీసభ్యుడి అధికారిక గృహంలో ఆయన నివసిస్తున్నారు.

## హాస్టల్ భవనంపైనుంచి దూకి ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**పాట్నా, సెప్టెంబరు 25:** ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థిని హాస్టల్ బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ప్రిన్సిపాల్ వేధిస్తున్నట్లు విద్యార్థులుఆరోపించారు. బీహార్ రాజధాని పాట్నా సమీపంలోని చాంది ఇంజినీరింగ్ కాలేజీలో ఈ సంఘటనజరిగింది. ముంగేర్ జిల్లాలోని బరియార్‌పూర్ బ్లాక్‌కు చెందిన ఇంజినీరింగ్ రెండో ఏడాది విద్యార్థిని 20 ఏళ్ల సోనమ్ కుమారి సివిల్ ఇంజనీరింగ్ చదువుతోంది. బుధవారంరాత్రి హాస్టల్ బిల్డింగ్ మూడో అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడింది. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ నందన్, స్టూడెంట్లను వేధించడంతోపాటు బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. సోనమ్ రక్తం మడుగుల్లో అరగంట పడి ఉన్నప్పటికీ కాలేజీవాహనంలో ఆమెను హాస్పిటల్‌కుతరలించేందుకు ప్రిన్సిపాల్ నిరాకరించినట్లు విమర్శించారు.తర్వాత స్థానికఆసుపత్రికి తరలించగా అప్పటికేఆమెమరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు.

# సింధుజలాలు ఉత్తరాదికి మళ్లించే భారీ ప్రాజెక్టుకు శ్రీకారం



## డిపిఆర్ తయారీ ఎల్‌అండ్‌టికి అప్పగింత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** ఉత్తరాది రాష్ట్రాల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సింధూ నదీ వ్యవస్థలో భారీ మార్పులకు కేంద్రంలో మోడీ సర్కారు సిద్ధమైంది. సింధూ నదిపై భారీ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి 2029 ఎన్నిలకు ముందే సిద్ధం చేసే దిశగా అడుగులు వేస్తోంది. సింధూ నది వ్యవస్థలో భాగమైన సింధు, దాని ఉపనది బియాస్‌ను కలుపుతూ 14 కి.మీ పొడవైన సొరంగం నిర్మించేందుకు డిపిఆర్ సిద్ధమవుతోంది. ప్రాజెక్ట్ సమగ్రనివేదిక తయారీ బాధ్యతలను ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్ అండ్ టి)కి అప్పగించారు. మొత్తం 113 కి.మీ. పొడవైన కాల్వ ద్వారా సింధూ నది జలాలను ఉత్తరాది రాష్ట్రాలకు మళ్లించే అంశాన్ని కూడా సమీక్షించినట్టు తెలుస్తోంది. ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య 1960లో సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి తర్వాత 'నీళ్లు, రక్తం కలిసి ప్రవహించలేవు' అని పేర్కొంటూ ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా భారత్ నిలిపివేసింది. అప్పటి నుంచి సింధూ నదీ జలాల వాటాను పూర్తిగా వినియోగించుకునేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఇవి కార్యరూపం దాల్చేలా ఇంటర్ బేసిన్ సింధు జలాల బదిలీ పథకం కింద ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వ అత్యున్నత స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో అత్యంత సవాల్‌గా నిలిచేది 14 కిలోమీటర్ల సొరంగం నిర్మాణం అని అధికార వర్గాలు చెబుతున్నాయి. అలాంటి సొరంగానికి పర్వత రాళ్లపై సవివరంగా అధ్యయనం అవసరం ఉంటుంది. రాళ్లు బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో సొరంగాన్ని పైపుల ద్వారా వేయాల్సి ఉంటుంది. దీనిపై ప్రభుత్వానికి డీపీఆర్ నివేదిక అందిన తర్వాతే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి. త్వరగా, సురక్షితంగా సొరంగ తవ్వకానికి బోరింగ్ మెషీన్లు, రాక్ షీల్డ్ టెక్నాలజీని వినియోగించాలని ప్రతిపాదించారు. జమ్మూ కశ్మీర్ కథువా జిల్లాలోని ఉఝూ బహుళార్థకసాధక ప్రాజెక్ట్‌కు ఈ సొరంగాన్ని అనుసంధానం చేసి, రావి ఉప నది ఉఝూ నదినుంచి నీటిని బియాస్ బేసిన్‌లోకి తరలిస్తారు. ఈ సొరంగంతో రావిబియాస్ సుట్లెజ్ వ్యవస్థ సింధు బేసిన్‌తో అనుసంధానమవుతుంది. దీని ద్వారా సింధూ నది జలాల్లో భారత్ తన వాటాను గరిష్టంగా వినియోగించుకునే అవకాశం లభిస్తుంది. అధికార వర్గాల అంచనాల ప్రకారం ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి మూడు నుంచి నాలుగేళ్ల పడుతుందని, 2028 నాటికి సిద్ధం కావచ్చుని అంటున్నారు. దీనికి రూ.నాలుగునుంచి ఐదువేల కోట్ల వరకు వ్యయమవుతుందని అంచనా.



అసెంబ్లీ ప్రాంగణంలో చీఫ్ విప్, విప్‌ల కోసం నిర్మించిన భవన శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన స్పీకరు అయ్యన్నపాత్రుడు

# అసెంబ్లీ ప్రాంగణంలో చీఫ్ విప్, విప్‌ల భవనం

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ ప్రాంగణంలో చీఫ్ విప్, విప్‌ల కోసం నిర్మించిన భవనాన్ని శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ఉదయం ప్రారంభించారు. ఆ భవనంలో చీఫ్ విప్, విప్‌ల కోసం 16 క్యాబిన్‌లు, అదే విధంగా డైనింగ్, మీడియా పాయింట్ ఏర్పాటు చేశారు. భవన ప్రారంభ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఈ భవనాన్ని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో పూర్తి చేయగలిగామని తెలిపారు. సుమారు రూ.5 కోట్ల అంచనాతో నిర్మాణం చేపట్టగా కేవలం రూ.3 కోట్ల 67 లక్షల వ్యయంతో పూర్తి చేశారని వివరించారు. ఈ భవన నిర్మాణం పూర్తి చేయడంలో సహకరించిన మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మీడియా పాయింట్‌కు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి డాక్టర్ పి.నారాయణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్, సూర్యదేవర, విప్పు అంజనేయులు, రెడ్డప్ప మాధవి, ఇతర శాసనసభ్యులు పాల్గొన్నారు.

# వైసిపి హింసను ప్రోత్సహిస్తోంది!



**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగిందని టిడిపి ఎంఎల్‌ఏ యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేసి ప్రజల్ని ఇబ్బందులకు గురిచేశారని చెప్పారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్టపగలు నడి రోడ్డుపై హత మార్చారని తెలిపారు. పల్నాడు ప్రాంతంలో టిడిపి కార్యకర్తలు గ్రామాల్లో ఉండలేని పరిస్థితి కల్పించారన్నారు. శాంతిభద్రతలపై శాసనసభలో జరిగిన లఘు చర్చలో యరపతినేని మాట్లాడారు. 'వైకాపా హయాంలో టిడిపి ముఖ్య నేతలు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సోమిరెడ్డి వంటి వారిపై అక్రమ కేసులు పెట్టారు. టిడిపి కార్యకర్తలపై కేసులు పెట్టి వేధించారు. 2019-24 మధ్య రాష్ట్రంలో దాదాపు 90 మంది కార్యకర్తలు హత్యకు గురవ్వగా... 250 మంది గాయ పడ్డారు. వందలాది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు.

# బొబ్బిలిలో గ్రోత్ సెంటర్ అభివృద్ధికి చర్యలు



**- పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్**

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** బొబ్బిలిలో గ్రోత్ సెంటర్ అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. గ్రోత్ సెంటర్‌లో అవకతవకలపై శాసనసభలో బొబ్బిలి ఎమ్మెల్యే రంగారావు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. మినీ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు ఎవరైనా ముందుకు వస్తే సహకరిస్తామన్నారు. వైకాపా హయాంలో అడ్డగోలుగా ఇచ్చిన యూనిట్లనను రద్దు చేస్తామని తెలిపారు. గ్రోత్ సెంటర్‌లో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటును పరిశీలిస్తామని వివరించారు. ఇక శాసనమండలి ప్రశ్నోత్తరాల్లోను మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 3,48,891 మంది ఉపాధి కల్పించామని, ఇందులో మెగా డిఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. దీనిని వైసిపి సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము ప్రైవేట్ సంస్థలకు భూములు కేటాయింపులు ద్వారా కల్పించిన ఉద్యోగాలు గురించి అడిగామని, మంత్రి ఇచ్చిన సమాధానానికి ఆ ప్రశ్నకు పొంతన లేదని వారు అన్నారు. దీనికి జవాబుకు ఇచ్చిన అనుబంధం 2లో 1,46,890 ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందని పొందుపరిచామని మంత్రి భరత్ చెప్పారు. ఆ సమాధానం కూడా తమకు అందలేదని, తాము ఎన్ని ఉద్యోగాలు ఇప్పటిదాకా వచ్చాయో చెప్పాలని అడిగామంటూ వైసిపి సభ్యులు ఆందోళనకు దిగారు. ఆ సమయంలో కొంత గందరగోళం నెలకొంది. అంతకుముందు వైసిపి సభ్యులు మాధవరావు మాట్లాడుతూ ఇండోసోల్ కంపెనీకి రూ.42వేల కోట్లు, బిపిఎల్ అనే కంపెనీకి రూ.72 వేల కోట్లు ప్రోత్సాహకాల రూపంలో ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. కంపెనీలకు కల్పించే ఈ సబ్సిడీని ప్రభుత్వం ఎక్కడి నుంచి తెస్తోందో చెప్పాలన్నారు. లులూ అనేది షాపింగ్ మాల్ అని, ఆ కంపెనీ మలేషియాలో ఇప్పటికే దివాలా తీసిందన్నారు. అలాంటి కంపెనీకి విశాఖపట్నం, విజయవాడల్లో అత్యంత ఖరీదైన స్థలాలను ఎలా అప్పగిస్తారని నిలదీశారు. ప్రైవేట్ సంస్థలకు భూములు కేటాయించే సమయంలో స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

# స్వచ్ఛభారత్ ప్రతి ఒక్కరి సంకల్పం కావాలి

నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: స్వచ్ఛ భారత్ ప్రతిఒక్కరి సంకల్పంగా మారాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. గురువారం ఉదయం బారాషహీద్ దర్గా ప్రాంగణంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, మున్సిపల్ కమిషనర్ నందన్, కార్పొరేషన్ ఉద్యోగులు, సచివాలయాల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. దర్గా ప్రాంగణమంతా కలియ తిరుగుతూ చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను శుభ్రం చేసిన కలెక్టర్ ప్రతిఒక్కరిలో స్వచ్ఛభారత్ స్ఫూర్తి నింపారు.

# మహిళలకు గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి

- ఉచితంగా కుట్టుమిషన్, సర్టిఫికెట్ అందజేత
- గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి కల్పనకు కృషి
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళా సాధికారితలో భాగంగా టైలరింగ్‌లో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు రాష్ట్రంలోని వివిధ గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శాసన సభా సమావేశాల్లో ఆరో రోజు గురువారం ఎమ్మెల్యే బత్తుల బాల రామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి సవిత పైవిధంగా సమాధానమిచ్చారు. మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబు అని, ప్రతి ఇంటి నుంచి మహిళను పారిశ్రామిక వేత్తగా తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో మహిళల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 2019-24 మధ్య అప్పటి ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని గాలికొదిలేసిందన్నారు. మళ్లీ సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా, ఏపీ బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి మహిళల జీవనోపాధి నిమిత్తం ఉచిత టైలరింగ్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. 90 రోజుల పాటు టైలరింగ్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడమే కాకుండా సర్టిఫికెట్ కూడా ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళల కుట్టు శిక్షణ విజయంతంగా నిర్వహిస్తున్నామని, శిక్షణ పట్ల మహిళల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. శిక్షణకు హాజరయ్యే మహిళలను ఫేషియల్ రికగ్నేషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) హాజరు తీసుకుంటున్నామన్నారు. మహిళల ఉపాధి కల్పనకు ఏపీ స్కిల్ డవలప్‌మెంట్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. పలు గార్మెంట్ సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి, టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత సభకు వెల్లడించారు.

**దసరా నుండి దీపావళి వరకు**

# జిఎస్టీ 2.0 ప్రయోజనాలపై ప్రత్యేక ప్రచారం

**సచివాలయం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు జిఎస్టీ 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెలరోజులపాటు అనగా దసరా నుంచి దీపావళి వరకు ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. జిఎస్టీ 2.0ప్రయోజనాలపై కార్యదర్శులకు అవగాహన కల్పించేందుకు గురువారం రాష్ట్ర సచివాలయంలో సెన్సిటైజేషన్ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు, శాఖాధిపతులు వారి శాఖలకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్లి విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని సీఎస్ విజయానంద్ ఆదేశించారు.

# ధైర్య లక్ష్మీదేవిగా ఆదిలక్ష్మీ అమ్మవారు



**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ అధిలక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు నాల్గవ రోజైన గురువారం అమ్మవారికి శ్రీ ధైర్య లక్ష్మీదేవి అలంకారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి పట్టువస్త్రాల సమర్పణ, పూలాంగి సేవ నిర్వహించారు. తదుపరి అమ్మవారి ఉత్సవ మూర్తికి పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం(అభిషేకం) నిర్వహించారు. అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవ, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పద్మపీఠోత్సవం, ఆస్థాన సేవ నిర్వహించారు. తదుపరి అమ్మవారికి ధైర్య లక్ష్మీదేవి అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి,వినోద్ స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, సాయి స్వామి, నాగరాజు స్వాములు, ఉభయకర్తలుగా పల్లమాల రమేష్ శ్రీలిత, పీర్ల పెంచల నరసయ్య యాదవ్ బ్రదర్స్, రాపూరి ప్రభాకర్ రెడ్డి అనిల సింగానిలు వ్యవహించారు.

## పూజతో దేవి కరుణా కటాక్షాలు

నవరాత్రులలో ఏకాగ్రతతో దేవిని పూజించడం ద్వారా అమ్మ కరుణా కటాక్షాలు లభిస్తాయని భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలోని మణిద్వీప మహా సంస్థానంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో నాల్గవ రోజైన గురువారం ఉదయం 5 గంటలకు గర్భాలయంలోని శ్రీ లలితాంబికా దేవి, శ్రీ మహా లక్ష్మీదేవి, శ్రీ మహా సరస్వతీ దేవిలకు,శ్రీ మహా గణపతి, శ్రీ సుబ్రమణ్యేశ్వరల స్వాములకు అభిషేకాలు, సుప్రభాత సేవ నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు ఆశ్రమ వ్యవస్థాపకరాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తన స్వహస్తాలతో అభిషేకాలు, విశేష అర్చనలు, కమలార్చనలు, మహా మంగళ హారతులు నిర్వహించి, భక్తులకు దేవి నవరాత్రుల ప్రాముఖ్యతను అనుగ్రహ బాషణం చేశారు. 9.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆశ్రమంలోని యాగశాలలో శ్రీ మహా గణేశ హోమం, శ్రీ లలితా సహస్రనామ హోమం, శ్రీ ఛండీ హోమం, నవగ్రహ శాంతి హోమం, శ్రీ లక్ష్మీ నృసింహ హోమం,శ్రీ గురు దక్షిణా మూర్తి మూలమంత్ర హోమం, శ్రీ మేధా దక్షిణా మూర్తి హోమం, శ్రీ దత్తాత్రేయ హోమాలు నిర్వహించి భగవతి విజయేశ్వరీ దేవి పూర్ణహుతిని హోమ గుండాలలో సమర్పించారు. సాయంత్రం 6.30కి మణి ద్వీప మహా సంస్థానంలో సామూహిక శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన, రాత్రి శ్రీ లలితాంబికా దేవికి శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరీ దేవి అలంకారం నిర్వహించి, అశ్వ వాహనంపై ఆశ్రమంలోని మాఢవీదులలో క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ముగ్గురమ్మలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.



పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలో అమ్మవారికి మహా మంగళ హారతులు నిర్వహిస్తున్న దృశ్యం

# అరుదైన, ప్రాణరక్షక శస్త్రచికిత్స

**శ్వాసనాళం వరకు వ్యాపించిన పాపిల్లరీ థైరాయిడ్ క్యాన్సర్‌కి విజయవంతమైన శస్త్రచికిత్స**

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో ఇటీవల 52 ఏళ్ల మహిళకు శ్వాసనాళం (ట్రాకియా) వరకు వ్యాపించిన అరుదైన, సంక్లిష్టమైన పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమా కేసును శస్త్రచికిత్స ద్వారా మణిపాల్ హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. రక్తంతో దగ్గు (హీమోప్టిసిస్)తో ఆస్పత్రిని సంప్రదించిన ఈ రోగికి, మొత్తం థైరాయిడ్ గ్రంథి (టోటల్ థైరాయిడెక్టమీ), మధ్య మెడ లింఫ్ నోడ్ల తొలగింపు (సెంట్రల్ కంపార్ట్‌మెంట్ నెక్ డిసెక్షన్), శ్వాసనాళం భాగం తొలగింపు (ట్రాకియల్ రిసెక్షన్), తిరిగి కుట్టివేసే (ప్రైమరీ అనాస్టమోసిస్) వంటి అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలు నిర్వహించారు. రోగిని మొదట రక్తస్రావం, శ్వాసలో ఇబ్బందులను పరిశీలించారు. సీటీ స్కాన్‌లో ట్రాకియాలో గడ్డ గుర్తించబడింది. మొదట ఇది ట్రాకియల్ అడినోకార్సినోమా అని అనుమానించగా, ఆపై వివరమైన ఇమ్యునోహిస్టో కెమిస్ట్రీ పరీక్షలు ఇది పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమా అని నిర్ధారించాయి. పీఈటీసీటీ స్కాన్‌లో శరీరంలోని ఇతర భాగాలకు వ్యాప్తి లేనందున, శస్త్రచికిత్సే ఉత్తమ చికిత్స అని తేల్చారు. ఆంకాలజీ, పాథాలజీ, రేడియాలజీ, సర్జరీ నిపుణులు బృందం మణిపాల్ ట్యూమర్ బోర్డు సమీక్ష అనంతరం, శస్త్రచికిత్స జాగ్రత్తగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించింది. ట్యూమర్ శ్వాసనాళంలోకి విస్తరించినప్పటికీ, శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయ్యింది. హిస్టోపాథాలజీ రిపోర్ట్ ప్రకారం ఇది అధునాతన దశలోని పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమాఅని నిర్ధారించబడింది. మణిపాల్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ వి. ధర్మేంద్ర కుమార్ మాట్లాడుతూ, ఇది తాము చేసిన అత్యంత క్లిష్టమైన థైరాయిడ్ క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో ఒకటి. పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమాలో ట్రాకియల్ ఇన్‌వాల్‌మెంట్ చాలా అరుదు. శస్త్రచికిత్స నైపుణ్యంతో పాటు బహుళ విభాగాల సమన్వయం కలగలిసి పూర్తి ట్యూమర్ తొలగింపునకు, దీర్ఘకాలిక జీవనావకాశాలకు దోహదపడ్డాయి. రోగి వేగవంతంగా కోలుకోవడంలో, మా సమగ్ర క్యాన్సర్ సేవల నైపుణ్యాన్ని చూపిస్తుంది" అని అన్నారు. శస్త్రచికిత్స అనంతరం రోగి త్వరగా కోలుకున్నారు. ఆపై మిగిలి ఉండే సూక్ష్మ కణాలను నాశనం చేయడానికి అధిక మోతాదు రేడియోధార్మిక అయోడిన్ (I131) చికిత్స అందించారు. ఈ సందర్భంగా మణిపాల్ హాస్పిటల్ డైరెక్టర్ రామాంజనేయ రెడ్డి మాట్లాడుతూ, అత్యంత అరుదైన, అధునాతన స్థాయి క్యాన్సర్ కేసులను కూడా సుదీర్ఘ ప్రణాళిక, కచ్చితత్వంతో చికిత్స చేయగల సామర్థ్యం తమకు ఉందని ఈ విజయం మరోసారి నిరూపించిందన్నారు.



# కూష్మాండ అలంకారంలో దుర్గమ్మ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. గురువారం ఆలయానికి అనుబంధంగా ఉన్న కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో మూలవిరాట్టుకు 'కూష్మాండదేవి అలంకారం' ఆకట్టుకుంది. దసరా ఉత్సవాలను అమ్మవారి ఆలయంతో పాటు ఆలయంలో వెలసిన బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం వద్ద పూజలు, అలంకారాలు నిర్వహించారు. కాగా దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రతి రోజూ బంగారు చీరతో అలంకారం నిర్వహించారు. ఇక ముత్యాలమ్మ ఆలయంలో వెలసిన మూలవిరాట్టుకు, ఏడుగంగమ్మల ఆలయంలో అమ్మవారికి 'కుష్మాండ అలంకారం' నిర్వహించారు. ఈ ఆలయాలకు మహిళా భక్తులు తండోపతండాలుగా హాజరై పూజలు నిర్వహించారు. గురువారం ఆలయానికి విశేష సంఖ్యలో మహిళా భక్తులు హాజరౌతారని భావించిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయాధికారులతో సమీక్షించారు. చిన్న ఆలయాల పర్యవేక్షకులు లక్ష్మయ్య, ఈశ్వరయ్యలకు సూచనలు చేస్తూ వచ్చిన భక్తుల మనోభావాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని అలాగే ప్రసాదాలు పుష్కలంగా ఏర్పాటు చేయాలని సూచించారు.

**భవాని మాతలతో ఆలయాలు కళ కళ:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది భవాని మాల ధరించిన మహిళలు, పురుషుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మాలధరించిన వారు వేకువ జామున స్నానమాచరించి పట్టణ నడిబొడ్డులోని కనకాచలంపై వెలసిన కనక దుర్గమ్మ, ముత్యాలమ్మ గుడివీధిలోని ముత్యాలమ్మ, ఏడుగంగమ్మల ఆలయంలో దర్శనానికి వస్తున్నారు. ఆలయాలు కళకళ లాడుతున్నాయి.

# నారా బ్రాహ్మణి రాహు, కేతు పూజలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం నారాబ్రాహ్మణి మహిమాన్విత రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్నారు. రాష్ట్ర ఐటి శాఖ నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి కుమారుడు వేవాన్ష్‌లు స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. వారికి ఆలయ దక్షిణ గోపురం వద్ద డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఏఈవో మోహన్ సారథ్యంలో వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలోని సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించారు. తరువాత వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి శ్రీకాళహస్తిలోని శిల్పకళను చేసి ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఇక క్షేత్ర ప్రాశస్త్యం గురించి పూజారులు, వేదపండితులను అడిగి తెలుసుకున్నారు. దక్షిణామూర్తి ఆలయం వద్ద ఆమెకు వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. తరువాత ఆలయ డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డిచే స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సుదర్శనం నాయుడు, ఏపీఆర్‌వో రవి, హరియాదవ్, వేదపండితులు కరుణాకర్ గురుకుల్, అర్ధగిరి ప్రభాకర్‌శర్మ, శ్రీనివాస గురుకుల్, అవినాష్‌లు తదితరులు పాల్గొన్నారు.



నారా బ్రాహ్మణికి స్వామి వారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

# జీవనశైలి వ్యాధుల చికిత్సకు రూం నంబరు 222

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** భోధనాస్పత్రుల్లో వైద్యసేవల కోసం వెళ్ళేవారు ఓపీ(అవుట్ పేషెంట్) గది నంబర్ల ఆధారంగానే ఆయా విభాగాలకు చేరుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ఒక్కో ఆస్పత్రిలో ఒక్కో ఓపీ గది కేటాయిస్తుంటారు. అయితే జీవనశైలి సంబంధిత వ్యాధుల చికిత్సకు వెళ్ళే వారి కోసం మాత్రం రాష్ట్రవ్యాప్తంగా '222' అనే ప్రత్యేక ఓపీ నెంబరుతో సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల్లో ఉన్న భోధనాస్పత్రులన్నింటా ఈ సంఖ్యతోనే ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్లను నిర్వహిస్తున్నారు. అసంక్రమిత వ్యాధి భాధితులకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, అస్పత్రులకు వచ్చేవారు గందరగోళానికి గురికాకుండా ఇలా చేస్తున్నారు. ప్రతి సోమ, బుధవారాల్లో ఊబకాయం, పోషకాహార లోపం, బీపీ, మధుమేహం తదితర జీవనశైలి సంబంధిత వ్యాధులకు చికిత్సలు అందిస్తారు. వాటి బారిన పడకుండా వివిధ రకాల థెరపీలపై అవగాహన కల్పిస్తారు. ప్రతి మంగళ, గురువారాల్లో నోటి గర్భాశయ ముఖద్వార, రొమ్ము క్యాన్సర్ బాధితులకు వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్‌సీడీ సర్వేలో గుర్తించిన క్యాన్సర్ అనుమానితులను నేరుగా ఇక్కడికి పంపించి నిపుణులతో పరీక్షిస్తున్నారు. ఈ యూనిట్‌లో సేవల కోసం భోధనాస్పత్రిలో ఓపీ చీటీ రాయించుకోనవసరం లేదు. ఎన్‌సీడీ సర్వేలో గుర్తించిన వారికి పీహెచ్‌సీ వైద్యులు ఓ పింక్ రిఫరల్ స్లిప్ ఇస్తారు. దానిని పట్టుకుంఒని నేరుగా వచ్చేస్తే వైద్యులు చికిత్స అందిస్తారు.




విలేకరులతో మాట్లాడుతున్న చిత్తూరు ప్రీతం, వేలూరు నర్వీ ఆస్పత్రుల వైద్యులు

# చిత్తూరులో వేలూరు నర్వి ఆస్పత్రి వైద్య సేవలు

**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** తమిళనాడు వేలూరులో ప్రసిద్ధి చెందిన నర్వీ ఆస్పత్రి వైద్య సేవలు ఇకపై చిత్తూరులో అందుబాటులోకి రానున్నాయని ప్రీతం ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. చిత్తూరు ప్రీతం ఆస్పత్రిలో గురువారం వేలూరు నర్వీ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గుండె రోగులు, గుండె సంబంధిత వ్యాధులు వున్న వారికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రీతం ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, నర్వీ హాస్పిటల్ కార్డియాక్ సర్జన్లు డాక్టర్ వినాయక్ శుక్లా, డాక్టర్ రేజార్జ్, నరంబిల్ సర్జన్ డాక్టర్ డాక్టర్ లోకేష్, విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు పరిసర ప్రాంతాల నుండి తమిళనాడు వేలూరులోని నర్వీ ఆస్పత్రికి అత్యధిక రోగులు చికిత్స కోసం వస్తుంటారని, వారి సౌలభ్యం కోసం ప్రీతం ఆస్పత్రిలో నర్వీ ఆస్పత్రి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ప్రతి నెలలో రెండు రోజులు నర్వీ ఆస్పత్రి వైద్యులు ప్రీతం ఆస్పత్రిలో ఓపిలు నిర్వహించి రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారన్నారు. ఆపరేషన్లు వేలూరు నర్వీ ఆస్పత్రికి తీసుకెళ్ళి ఆపరేషన్లు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో నర్వీ ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శరవణన్ రామన్, ప్రీతమ్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సరమట్టపల్లెలో హెరిటేజ్ చిల్లింగ్ సెంటర్

**గంగవరం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి గురువారం చిత్తూరు జిల్లా గంగవరం మండలం సరమట్టపల్లెలో హెరిటేజ్ ఫుడ్స్ చిల్లింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం హెరిటేజ్ సంస్థ ద్వారా రోజుకు 18 లీటర్ల పాలను దేశంలోని 9 రాష్ట్రాల్లో 9వేల గ్రామాల నుండి 3లక్షల మంది రైతుల ద్వారా సేకరిస్తున్నామని తెలిపారు. చిత్తూరు జిల్లాలోనే రోజుకు 2 లక్షల లీటర్ల పాలు సేకరిస్తున్నామని వివరించారు. పలమనేరు, పరిసర ప్రాంతాల రైతుల సంక్షేమం కోసం ఈ చిల్లింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, ఇది మొదట 10 వేల లీటర్ల సామర్థ్యంలో ప్రారంభమై త్వరలో 20 వేల లీటర్లకు పెరుగుతుందన్నారు. మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టితో ఈ సెంటర్‌లో 100 శాతం మహిళలే పనిచేస్తారని ప్రారంభ దశలో 26 గ్రామాలకు సేవలు అందించి త్వరలో 60 గ్రామాలకు విస్తరించనున్నట్లు తెలిపారు. గత 33 ఏళ్ళుగా హెరిటేజ్ సంస్థ ద్వారా సమయానికి పాల బిల్లులు చెల్లిస్తున్నామని, ఒక్క చిత్తూరు జిల్లాలోనే ఏడాదికి రూ.300 కోట్లకు పైగా పాల బిల్లులు అందజేస్తున్నట్లు వివరించారు. రైతు సంక్షేమం కోసం కంపెనీ ఉచిత జిపిఎ బీమా, పశుబీమా సేవలు, ఉచిత వైద్యశిబిరాలు, పశుదాణా సరఫరా, రుణ సహాయం వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 27 కుటుంబాలకు బీమా క్లైమ్ రూపంలో రూ.32.11 లక్షల సహాయం అందించామన్నారు. హెరిటేజ్ పాలసేకరణ శాఖ అధిపతి రామ్మోహన్‌రావు, జోనల్ హెడ్ గోపాల క్రిష్ణన్, రైతు సంక్షేమ అధికారి భానోత్ శ్రీను, రీజనల్ హెడ్ సర్వోత్తమరెడ్డి ఆపరేషన్ హెడ్ హరిబాబు, ఏరియా మేనేజర్ ఆదినారాయణ, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిత్తూరు జిల్లా హెరిటేజ్ చిల్లింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న నారా భువనేశ్వరి

# పర్యాటక ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు

**- కొత్త పర్యాటక విధానం అమలుకు మార్గదర్శకాలు**

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ రాష్ట్ర పర్యాటక విధానం 2024-29 అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. ఈ మార్గదర్శకాలను అనుసరించి పర్యాటక ప్రాజెక్ట్‌లను మొత్తం ఆరు క్యాటగిరీలుగా ప్రభుత్వం విభజించింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా, భారీ, మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులుగా పేర్కొంది. రూ.కోటి నుంచి రూ.500 కోట్లకు పైగా పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని ఈ వర్గీకరణం చేసింది. ఇప్పటికే ఉన్న పర్యాటక ప్రాజెక్ట్‌ల్లో కనీసం 25శాతం స్థిర పెట్టుబడి, 20శాతం సామర్థ్యం పెంపు జరిగితే అలాంటి వాటిని విస్తరణ ప్రాజెక్టులుగా గుర్తించి ప్రోత్సాహకాలు అందిస్తారు. ఇప్పటికే ఉన్న ప్రాజెక్ట్‌లో కనీసం 25శాతం కొత్త స్థిర పెట్టుబడి, 20శాతం సామర్థ్యం పెంపు జరిగితే అలాంటి వాటిని విస్తరణ ప్రాజెక్టులుగా గుర్తించి ప్రోత్సాహకాలు అందిస్తారు. పెంపు జరిగితే వైవిధ్యమైన ప్రాజెక్టుగా పరిగణిస్తారు. ఈ ఉద్యోగాలు తప్పనిసరిగా ఏపీలోనే ఉండాలి. ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా మార్గదర్శకాల వివరాలతో పుస్తకాలు ఆవిష్కరించనున్నారు. పర్యాటక రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు కూటమి ప్రభుత్వం గత 15 నెలల్లో అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. పర్యాటక విధానాన్ని ప్రకటించడంతో పాటు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించింది. పన్నులు, విద్యుత్తు రిజిస్ట్రేషన్లపై స్టాంపు డ్యూటీ తదితర అంశాల్లో పెద్ద ఎత్తున రాయితీలు ప్రకటించింది. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే వారు రాయితీలు ఎలా వినియోగించుకోవాలి. ఇందుకోసం జత చేయాల్సిన పత్రాలు, ఇతర ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు పొందేందుకు అనుసరించాల్సిన విధానం తదితర వివరాలను మార్గదర్శకాల్లో పర్యాటక శాఖ పేర్కొంది.



# బతుకమ్మకుంట పునరుద్ధరణ శభాష్

## మంత్రి కొండా సురేఖతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో గురు వారం సచివాయలంలోని అటవీ శాఖ మంత్రి ఛాంబర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మంత్రి సురేఖ అభినందించారు. బతుకమ్మకుంట పునరుద్ధరణకు శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. అయితే, తన పరిధిలో ఉన్న ఎండోమెంటు శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి గుర్తు చేయగా... సీఎం అనుమతితో చర్యలు తీసుకుంటామని రంగనాథ్, మంత్రి సురేఖకు వివరణ ఇచ్చారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. అందు కోసం ప్రభుత్వ పరంగా... శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. హైడ్రా వచ్చాక చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్... మంత్రికి సమగ్రంగా వివరించారు. అయితే, మంచి పనులు చేసే సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని... కానీ, సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. హైడ్రా చేస్తున్న పనులు రానున్న కాలంలో అందరికీ తెలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వరంగల్ నాలాల ఆక్రమణలను కూడా రంగనాథ్‌తో చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని అన్నారు. అందుకు ఆయన సుముఖత తెలిపారు. కాగా, బతుకమ్మ కుంట వేడకులకు మంత్రి సురేఖను, రంగనాథ్ ఆహ్వానించారు.

# పునరుద్ధరించబడిన బతుకమ్మకుంటకు నేడు సిఎం రేవంత్ ప్రారంభం

## మాజీ పిసిసి అధ్యక్షుడు విహెచ్

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** కెసిఆర్ అనుచరుడి కబ్జానుంచి విముక్తిచేసి పునరుద్ధరించబడిన బతుకమ్మకుంటను శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించను న్నారని మాజీ పిసిసి ప్రసిడెంట్ మాజీ ఎంపి వి. హనుమంతరావు తెలిపారు. గాంధీ భవన్‌మాజీ ఎంపీ హనుమంతరావు మాట్లాడుతూ బతుకమ్మ కుంటను కాపాడిని ఘనత సిఎం రేవంత్ రెడ్డికి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు దక్కుతుందని అన్నారు. రాజీవ్ గాంధీని ప్రధానిని చేయాలని ఆరోజు నేను కోరాను. ఇప్పుడు రాహుల్ గాంధీ కూడా ప్రధాని కావాలని కోరుకుంటున్నా, రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశ ప్రజలకు న్యాయం జరుగుతది అని ఆయన అన్నారు.

బతుకమ్మ కుంటను కాపాడాలని కెసిఆర్‌ను కలిసిన కానీ ఆయన అనుచరుడే కబ్జా చేశాడు కాబట్టినప్పుడు చేయలేదని ఆరోపించారు. బతుకమ్మ కుంటను కాపాడడానికి పోరాటం చేసి సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మకుంటను కాపాడి పునరుద్ధరణ చేశాడు. శుక్రవారం బతుకమ్మకుంటను సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభోత్స వానికి మహిళలు పెద్దఎత్తున బతుకమ్మలతో వచ్చి నీరాజనాలు పట్టాలని కోరారు.

# పాలిథిలిన్ పైపులు, ఉత్పత్తుల పరిశ్రమపై బిఐఎస్ దాడులు

## ధ్రువీకరణ లేని రూ.3 లక్షల విలువైన ఉత్పత్తుల జప్తు : డైరెక్టర్ పివి.శ్రీకాంత్

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** బిఐఎస్ ధ్రువీకరించిన ఐఎస్ఐ మార్క్ లేని ఉత్పత్తులను చేశారన్న సమాచారంతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) హైదరాబాద్ శాఖ అధికారులు రాంపల్లి, మేడ్చల్ మల్కా జిగిరి పరిశ్రమపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బీఐఎస్ ధ్రువీకరణ పొందని పాలిథిలిన్ పైపులు గుర్తించి సీజ్ చేసినట్లు బిఐఎస్ డైరెక్టర్ పివి.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరా బాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ ఆదేశాలతో బీఐఎస్ హైదరాబాద్ శాఖ డైరెక్టర్ సుజాత తమ్మడి, డిప్యూటీ డైరెక్టర్ కెవిన్, సీనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ యమ్. శివాజీ, వి సురేందర్, అటెండర్ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. రాంపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి లో ఉన్న ఓ పరిశ్రమలో బుధవారం బీఐఎస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా దాదాపు రూ.3 లక్షల పైగా విలువైన 2485 మీటర్లు ఉత్పత్తులకు బీఐఎస్ ధ్రువీకరణ లేదని గుర్తించినట్లు తెలిపారు. ఐఎస్ఐ మార్క్ లేని, నకిలీ ఐఎస్ఐ ముద్ర ఉన్న ఉత్పత్తులను జప్తు చేసినట్లు వెల్లడించారు. వీటిలో 32 ఎంఎం, 40 ఎంఎం, 75ఎంఎం పైపులు తదితర వస్తువులను జప్తు చేసి కేసు నమోదు చేయనున్నట్లు వెల్లడించారు. బీఐఎస్ అనుమతి పొందకుండా వస్తు వులు తయారు చేసినా, విక్రయించినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ వెల్లడించారు. భారతీయ ప్రమాణాలపై ప్రతీ ఒక్క వినియోగ దారుడూ అవగాహన కలిగి ఉండాలని, బీఐఎస్ కేర్ యాప్ ద్వారా వస్తువుల నాణ్యతా ప్రమా ణాలను గుర్తించాలని, ఉల్లంఘనలను గుర్తిస్తే అదే యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.



# పోతిరెడ్డిపల్లిలో వ్యక్తి మృతి, తీవ్ర ఉద్రిక్తత

## భూమి రిజిస్ట్రేషన్ కోసం పెద్దఎత్తున ఆందోళన

### పది రోజుల్లో పరిష్కరిస్తామనడంతో సద్దుమణిగిన గొడవ

**చేర్యాల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** అప్పు కింద భూమిని రిజిస్ట్రేషన్ చేసుకుని తిరిగి తన పేరిట చేయకపోవడంతో మనస్తాపానికి గురై గుండె పోటుతో వ్యక్తి మృతి చెందాడని అతడి కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామస్థులతో కలిసి రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి ఇంట్లో మృతదేహాన్ని ఉంచి ఆందోళన చేయడంతో పోతిరెడ్డిపల్లిలో ఉద్రిక్త వాతవరణం నెలకొంది. కుటుంబసభ్యులు, గ్రామస్థుల వివరాల ప్రకారం.. మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన పోలోజు చంద్రం (43) అదే గ్రామానికి చెందిన కత్తుల భాస్కర్‌రెడ్డి దగ్గర నాలుగేళ్ల క్రితం రూ.3 లక్షలు అప్పుగా తీసుకుని, దాని కింద పడమటి కేశ్వాపూర్ శివారులోని ఎకరం భూమిని రిజిస్ట్రేషన్ చేశాడు. అయితే మూడేళ్ల తర్వాత భాస్కర్‌రెడ్డి అప్పు గురించి అడగడంతో రూ.3లక్షలతో పాటు కొంతమిత్తిని కలిపి ఇస్తానని తీర్మా నించినట్లు తెలిపారు.

అయితే చంద్రం అందుకోసం మరికొంత సమయం కావలనడంతో భాస్కర్‌రెడ్డి నిరాకరించాడు. దాంతో మనస్తాపానికి గురైన చంద్రంను గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం గుండెపోటుతో మృతిచెందడంతో పోస్టుమార్టం నిర్వహించి గురువారం కుటుంబసభ్యులకు అప్పగించారు. భాస్కర్‌రెడ్డి వేధింపులే చంద్రం మృతికి కారణమని మృతదేహాన్ని భాస్కర్ రెడ్డి ఇంటి ముందు ఉంచగా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనస్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను, గ్రామ స్థులను సముదాయించి పదిరోజుల తరువాత మాటా డుకుని మృతుడి కుటుంబానికి తిరిగి భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని ఒప్పందం కుదర్చడంతో గొడవ సద్దుమణిగింది.



ఆందోళన చేస్తున్న మృతుడి బంధువులు, గ్రామస్థులు

# సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మళ్లీ డి.రాజా

## సెంట్రల్ కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా నారాయణ

## కమిటీ సభ్యులలో ఎపి నుంచి పి.దుర్గాభవాని

**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 25:** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ ప్రధాన కార్యదర్శిగా డి రాజా తిరిగి ఎన్నికయ్యారు. చండీగడ్‌లో జరిగిన పార్టీ 25వ జాతీయ మహాసభల్లో రాజాను మరోసారి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. జాతీయ మహాసభలు ఈ నెల 21 నుంచి 25 వరకు చండీగడ్‌లో జరిగాయి. మహాసభల్లో 11 మంది జాతీయ కార్యదర్శులు, 31 మంది ఎగ్జిక్యూటివ్ కమిటీని ఎన్నుకున్నారు. సెంట్రల్ కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా డాక్టర్ కె నారాయణను ఎన్నుకున్నారు. జాతీయ కార్యదర్శిగా పల్లా వెంకట్‌డ్డిని ఎన్నుకోగా.. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును జాతీయ కార్యవర్గంలోకి తీసుకున్నారు. సిపిఐ జాతీయ సమితిలో తెలంగాణ రాష్ట్రానికి సముచిత స్థానం లభించింది. సిపిఐ జాతీయ కార్యదర్శిగా పల్లా వెంకట్ రెడ్డి తొలిసారిగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు జాతీయ కార్యదర్శివర్గంలో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా తప్పుకున్నారు. నల్లగొండ జిల్లాకు చెందిన పల్లా వెంకట్ రెడ్డి ఎఐఎస్ఎఫ్ నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి జాతీయ కార్యదర్శిగా ఎదిగారు. ఆయన సిపిఐ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ప్రాతినిధ్యం వహించారు.

ఆయన గతంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడిగా, 2004లో మునుగోడు నియోజకవర్గం నుంచి శాసనసభ సభ్యులుగా ఎన్నికయ్యారు. అలాగే సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కూడా వ్యవహరించారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ జాతీయ కార్యవర్గంలోకి ఎన్నికయ్యారు. అలాగే కంట్రోల్ కమిషన్ సభ్యులుగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎం.డి.యూసుఫ్ ఎన్నికయ్యారు. కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ఆయన జాతీయ సమితికి శాశ్వతాహ్వానితులుగా ఉంటారు. రాష్ట్రం నుంచి సిపిఐ జాతీయ సమితికి పది మంది సభ్యులు ఎన్నికయ్యారు. కూనంనేని సాంబశివరావు,పశ్య పద్మ,పల్లా వెంకట్ రెడ్డి, తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, ఇ.టి.నర్సింహా, బాగం హేమంతరావు, కలవేన శంకర్, ఎం.బాలనర్సింహా, ఎస్.కె.సాబీర్ పాషా ఉన్నారు. క్యాండిడేట్ సభ్యుడుగా పాల్మాకుల జంగయ్య ఎన్నికయ్యారు. వారిలో ఎస్.కె.సాబీర్ పాషా, పాల్మాకుల జంగయ్య తొలిసారిగా ఎన్నికయ్యారు.

# గాంధీ శిల్పబజార్‌ను సందర్శించిన సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్: ఆలపాటి సురేష్ కుమార్

**విజయవాడ, సెప్టెంబర్ 25. ప్రభాతవార్తప్రతినిధి:** చేతివృత్తుల,చేనేత కళాకారుల ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేయడంలో చేతివృత్తుల అభివృద్ధి కమీషన్, అపిటికో సంస్థలు చేస్తోన్న కృషిని సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ప్రశంసించారు. స్థానిక మెరిస్టెల్లా కాలేజి ఇండోర్ స్టేడియం లో నిర్వహిస్తోన్న "గాంధీ శిల్ప బజార్" ను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల వృత్తి కళా కారులు, చేనేత కళాకారుల ఉత్పత్తులను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఆయా ఉత్ప త్తుల తయారీలో వారి వారి అనుభవాలను,సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా వృత్తి కళాకారులకు శ్రమకు తగిన ప్రతిఫలం అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. పశ్చిమ బెంగాల్ కు చెందిన బాటిక్‌పెయింటింగ్ వస్త్ర ఉత్పత్తులను చైర్మన్ పరిశీలించారు. అనంతరం తూరుగోదావరి జిల్లా ఉప్పాడ కు చెందిన "జాంధిని" చేనేత వస్త్రాల ప్రత్యేకతలను ఆయన అడిగితెలుసుకున్నారు. చీర రెండువైపులా ఒకే విధంగా దారపు పోగులు కనపడకుండా నాణ్యత కలిగి ఉండడం ఆ వస్త్రాల ప్రత్యేకతగా ఉత్పత్తిదారులు చైర్మన్ కు వివరించారు. ఇటీవల ఢిల్లీలో యేర్పాటు చేసిన ప్రదర్శనలో ఇటువంటి చీరలు రెండు రాష్ట్రపతి కొనుగోలుచేశారని వారు తెలిపారు. అదేవిధంగా మన్యం జిల్లాకు చెందిన ఖిసవరఖి గిరిజనుల చేతివృత్తుల కళాకారులు నైపుణ్యంతో తయారు చేసిన వస్త్రాలను, పెయింటింగ్ లను ఆయన తిలకించారు. తెలంగాణా కు చెందిన ఖిలేసుఖి కళాకారుల ఉత్పతులను, హైదరాబాద్ కు చెందిన గాజుల తయారీదారులు ఉత్పత్తులను ఆయన ప్రశంసించారు. ప్రదర్శనలో 86 స్టాళ్లలో వివిధ రాష్ట్రాల చేతి ఉత్పత్తుల కళాకారులు, చేనేత కళాకారులు పాల్గొని, తమ ఉత్పత్తుల అమ్మకాలు కోన సాగిస్తున్నారని, అపిట్కో వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఐ.ఎస్. రావు, సీనియర్ కన్సల్టెంటు శ్రీ పి.డి. సుధాకర్ లు చైర్మన్ కు వివరించారు. వృత్తి కళాకారుల ఉత్పత్తులకు సరైన ధరలు అందించేందుకు వీలుగా ఆర్టిసాన్ ప్రొడ్యూసర్ కంపెనీలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు వివరించారు. చేతివృత్తుల కళలు ప్రస్తుత తరం తో ఆగి పోయే ప్రమాదం వుందని, దీన్ని నివారించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్టు వారు వివరించారు. చేతి వృత్తుల కళా కారుల కోసం ఏర్పాటుచేసిన క్లస్టర్లను ఒకసారి సందర్శించాలసిందిగా వారు చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సి.ఆర్.మీడియా అకాడమీ మేనేజర్ శ్రీ ఎం.భాస్కర నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆలపాటి సురేష్ కుమార్‌ను సత్కరిస్తున్న చేతివృత్తుల అభివృద్ధి కమీషన్, అపిటికో సంస్థల ప్రతినిధులు

# కాత్యాయనీదేవిగా దుర్గమ్మ - శ్రీశైలం, అన్నవరం దేవస్థానాల నుండి పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త** సకల లోకాల రక్షణకు అవతరించిన శ్రీ కాత్యాయని దేవిగా బెజవాడ దుర్గమ్మవారు గురువారం భక్తులను అనుగ్రహించారు. కాత్యాయన మహర్షి తపఃఫలితంగా ఆవిర్భవించిన కాత్యాయనిదేవిగా దుర్గమ్మవారిని సాయంత్రం 5 గంటలవరకు 66,313 మందిదర్శించుకున్నారని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. 18,028 మంది అమ్మవారి అన్నప్రసాదం స్వీకరించారని ఇఓ తెలిపారు. విఐపిల దర్శనాలతో సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. గురువారం సాయంత్రానికి రు.29లక్షల ఆదాయం వచ్చిందన్నారు. భక్తులకందుతున్న సౌకర్యాలను కలెక్టర్ లక్ష్మీషా, సబ్‌కలెక్టర్, ఆర్డీవో కావూరి చైతన్య, దేవదాయ శాఖ కమీషనర్, ఇఓ లు పరిశీలిస్తు తగు చర్యలు తీసుకున్నారు. దుర్గమ్మవారికి శ్రీశైలం, అన్నవరం పుణ్యక్షేత్రాల నుండి గురువారం పట్టువస్త్రాలు అందించారు. శ్రీశైలం దేవస్థానం ఇఓ శ్రీనివాస్, అన్నవరం దేవస్థానం ఇఓ సుబ్బారావు తమ బృందాలతో కలిసి పట్టువస్త్రాలను ఆలయానికి తీసుకురాగా ఇఓ వికె శీనా నాయక్ వారికి మంగళవాయిద్యాలు, మేళతాళాలు, వేదమంత్రపఠనాల నడుమ స్వాగతం పలికి శ్రీ దుర్గమ్మవారి సన్నిధికి తోడ్కొనివెళ్ళారు. అక్కడప్రత్యేక పూజలు చేసిన అనంతరం వారికిదుర్గమ్మవారి దర్శనంఏర్పాటు చేసి శ్రీ అమ్మవారి ప్రసాదాలు,శేషవస్త్రం,మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలుపలికారు. దుర్గమ్మవారిని దర్శించుకునే భక్తులకందిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ లక్ష్మీషా, సబ్‌కలెక్టర్ ఇలక్కియ పరిశీలిస్తూ పలు సూచనలందిస్తున్నారు. శ్రీ కాత్యాయనిదేవిగా దర్శనమిచ్చిన బెజవాడ దుర్గమ్మవారిని పలువురు విఐపిలు గురువారం దర్శించుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్ర, ఎంపి అప్పలనాయుడు తదితరులు దుర్గమ్మవారిని దర్శించుకున్నారు.



దుర్గమ్మకు కుంకుపూజ



ముద్దాడ రవిచంద్రకు దుర్గమ్మవారి జ్ఞాపిక

# 5 నుంచి ఎప్‌సెట్ బైపిసి కౌన్సెలింగ్

## 7 నుంచి 9 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్‌లో బైపీసీ చదివిన విద్యార్థులు ఎప్‌సెట్-2025 ద్వారా బి ఫార్మసీ, ఫార్మా-డి, బైయో టెక్నా లజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాసూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి కౌన్సెలింగ్‌ను అక్టోబర్ 5 నుంచి ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన గురువారం ప్రకటించారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో తమ వివరాలను తెలుపుతూ స్లాట్ బుక్ చేసుకోవడానికి అక్టోబర్ 5 నుంచి 8 వరకు అవకాశం కల్పించారు.

అక్టోబర్ 7 నుంచి 9 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. అక్టోబర్ 8 నుంచి 10 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. అక్టోబర్ 13న మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. సీటు పొందిన విద్యార్థులు అక్టోబర్ 13, 14 తేదిల్లో ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని కమిషనర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ అక్టోబర్ 16 నుంచి ప్రారంభం కానుంది. అక్టోబర్ 17న సర్టిఫికెట్‌వెరిఫికేషన్ ఉంటుంది. అక్టోబర్ 17, 18 తేదిల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. అక్టోబర్ 21లోగా ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. సీటు పొందిన విద్యార్థులు అక్టోబర్ 21, 22 తేదిల్లో ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. అక్టోబర్ 22, 23 తేదిల్లోగా సీట్లు పొందిన విద్యార్థులు నేరుగా కాలేజీల్లో చేరాలని కమిషనర్ సూచించారు. అక్టోబర్ 24న కాలేజీల్లో చేరిన విద్యార్థుల సంఖ్యను ఆయా కాలేజీలు అప్‌డేట్ చేయాలని సూచించారు. అక్టోబర్ 23న స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేయనున్నట్టు కమిషనర్ శ్రీదేవసేన ప్రకటనలో పేర్కొన్నారు.

# గొప్ప ఊహాజనిత వాక్యం లేకుండా ఆధునిక కవిత్వం రాదు

## రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** కవిత్వమంటే గొప్ప ఊహాజనితమైన వాక్య మెరుపు లేకుండా ఆధునిత కవిత్వం వచ్చే అవకాశమే లేదని, వచ్చినా ఏమాత్రం నిలవదని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాల కుడు, సాహితీవేత్త డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. కవిత్వం కలలను పండిస్తుంది.. మనసులోపొంగే భావజాలాన్ని ఉసిగొల్పుతుంది... వేలయేళ్ల చరిత్రలోని మూలాలను పెకిలిస్తుంది.. కలల్లోని అంతరంగాల్ని ఆవిష్కరిస్తుంది. మరు గునపడిన కళలను మెరుగుపరుస్తుంది.. అని అత్యంత ఆశావహ దృక్పథంతో రాస్తూ ఉంటారని తెలిపారు. సృజన భారతి ఆధ్వర్యంలో నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయంలో డా. టి.గౌరీశంకర్ సభాధ్యక్షతన జరిగిన గ్రంథావిష్కరణకు ముఖ్యఅతిథిగా నరసింహారెడ్డి విచ్చేశారు. విశిష్ట అతిథులు డా. ఎం.కె.రాము, రచయిత నార కృష్ణమూర్తి రాపర్తి సురేందర్ కుమార్, డా. శరత్‌జ్యోత్స్నారాణి, తాళ్ల నిరంజన్‌గౌడ్, జాలాది రత్నసుధీర్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. కొమ్మూరి ప్రసాద్ తదితరులతో కలిసి చేజారిన జీవనగమ్యం కవితా సంపుటిని ఆవిష్కరించి ప్రసంగించారు. కృష్ణమూర్తి చేజారిన జీవనగమ్యంలో చైతన్యం నుండి వచ్చిన కవితలు న్నాయని, ముఖ్యంగా టైటిల్ పద్యం 17పేజీల దీర్ఘకవిత అద్భుతమన్నారు. జనాభా లెక్కల్లో నాపేరు తొలగించారు.. నేను బతికుండగానే నాభూమిని ఎవరో అమ్మేశారు... అధికారులనడిగితే నీవు కాగితాల్లో మరణించావన్నారు... సాక్ష్యం చెల్లదాయే, న్యాయం దొరకదాయె, శోకం ఆగదాయె, ఆకలి తీరదాయె, ఆలోకంలో ధర్మమెక్కడో తెలువనే తెల్వదాయె అనే ఇందులోని జనాభా లెక్కలు కవితను వినిపించి ఆహుతులను మైమరపించారు. చివరిగా ఒక ప్రభుత్వ బాధ్యతాయుత అధికారిగా ఉండి కవి కావడం చాలా కష్టమని, అయినా కవిగా నిలదొక్కుకున్న నార కృష్ణమూర్తిని హృదయపూర్వకంగా అభినందిస్తునని అన్నారు.



చేజారిన జీవనగమ్యం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న నరసింహారెడ్డి, గౌరీశంకర్, కృష్ణమూర్తి, రాము, ప్రసాద్ తదితరులు

# అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా భూభారతి టెక్నికల్ సిబ్బంది

## సర్కారుకు ఉద్యోగ జెఎసి చైర్మన్ లచ్చిరెడ్డి కృతజ్ఞతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి చాలా సందర్భాల్లో విన్నవించామని, తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మెన్ వి. లచ్చిరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ టెక్నికల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించిందన ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.అంతే కాకుండా వీరికి ప్రతినెల రూ.21,446 వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ నిర్ణయం తో రాష్ట్రవ్యాప్తంగా 708 మందికి మేలు జరుగుతుందని,ఎన్నో యేండ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ సమస్యను దసరా పండుగకు ముందు పరిస్కరించి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన సిఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి, సీసీఎల్‌ఏ కమిషనర్‌కి, రెవెన్యూ సెక్రటరీకి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




న్యాయవాదుల దీక్షలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్

# న్యాయవాదుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## ధర్నా చౌక్‌లో అడ్వొకేట్ల న్యాయదీక్ష

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** న్యాయవాదుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో న్యాయవాదుల న్యాయ దీక్ష నిర్వహించారు.

ఈ దీక్షకు ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్‌నేత వి.హను మంత రావు, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్‌లు మద్దతు తెలిపి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ చట్టం అమలుచేయాలని, జూనియర్ న్యాయవాదులకు నెలకు 15వేల రూపాయలు స్టైపెండ్ ఇవ్వాలని అన్నారు. న్యాయవాదులు కూడా పేదలను దృష్టిలో పెట్టుకుని, వారికి ఎక్కడైనా అన్యాయం జరిగితే అండగా ఉండి, పేదల పక్షాన పోరాడాలని సూచించారు. అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ అర్హులైన న్యాయవాదులందరికీ హెల్త్‌కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రముఖ రచయిత కొంపెల్లి వెంకట్‌గౌడ్ కన్నుమూత

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** ప్రముఖ రచయిత కొంపెల్లి వెంకట్‌గౌడ్ కన్నుమూశారు. గురువారం నల్లకుంట, తిలక్‌నగర్‌లో ఆయన నివాసం ఉంటున్న ఇంట్లో తెల్లవారుజామున గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు, సన్నిహితులు హుటా హుటిన సమీప ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆ తర్వాత ఆయన మృతదేహాన్ని సన్నిహితులు గాంధీ ఆసుపత్రికి అప్పగించారు. 'వొడువని ముచ్చట', 'నీళ్ల ముచ్చట' 'సర్వాయి పాపన్న చరిత్ర' తదితర పుస్తకాలను ఆయన రాశారు. వెంకట్ గౌడ్ మృతిపట్ల మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, నిరంజన్‌రెడ్డి, పిసిసి టాడీటాపర్ విభాగం ఉపాధ్యక్షులు నాసగోని రాజయ్యగౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘాల నేతలు బాలగోని బాలరాజుగౌడ్, ఐలి వెంకన్న తదితరలు సంతాపం వ్యక్తం చేశారు. బీసీల రాజకీయ చైతన్యం కోసం వెంకట్‌గౌడ్ కృషి చేశారని కేసీఆర్ పేర్కొన్నారు. ఆయన మృతి తెలంగాణ సాహిత్య రంగానికి తీరని లోటు అని హరీశ్‌రావు నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ తత్వం, ఉద్యమ భావజాలాన్ని కలంలో నింపుకొన్న రచయిత వెంకట్‌గౌడ్ అని కొనియాడారు.



కొంపెల్లి వెంకట్‌గౌడ్






# నేడు స్కంద మాత అవతారంలో అమ్మవారు దర్శనం

**కోనసీమ బ్యూరో , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త ) :**
అమలాపురం, పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ఎదురుగా శ్రీసాయికృష్ణ నగర్లో గల ప్రణవనాద నిలయమునందు శ్రీదేవి శరన్నవరాత్రి పూజా మహోత్సవాలలో భాగంగా దుర్గాదేవిని సంప్రదాయం ప్రకారం తొమ్మిదిరోజులు నవదుర్గా స్వరూపంగా ఆరాధించడం జరుగుతుంది.నేడు ఐదవ రోజు స్కందమాత అవతారంలో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు పొందగలరనివారుకోరారు.

**ఐదోవరోజు స్కందమాత..ఓం దేవీ స్కందమాతాయై నమ :**

**మంత్రం :- ఓం హ్రీం సః స్కందమాతై నమ :**

స్కంద భగవానుని తల్లిగా, బాలస్కందుడు ఒడిలో కూర్చొని ఉండుట వలన యాదేవిని స్కందమాత అని పిలుస్తారు. మయూరవాహనుడైన స్కందునికి కార్తికేయుడు, కుమారస్వామి, సుబ్రహ్మణ్యం, శక్తిధరుడనే అనే పేర్లు ప్రసిద్ధమైనవి. స్కందమాత శ్వేతవర్ణ శోభతో, సింహవాహనారూఢయై కమలాసనముపై కూర్చుని తన ఒడిలో ఉన్న స్కందుని ఒక కుడిచేతితో పట్టుకొని, రెండవ చేతిలో కమలం ధరించి, ఎడమచేతులు రెండింటిలో ఒకచేతిలో కమలం ధరించగా, రెండవచేయి అభయముద్రలో ఉండును. 'స్కందమాత ఆరాధన స్కందునకు కూడా చెందటం అత్యంత విశేషం. స్కందమాత ఉపాసకులకు వారి చుట్టూ అలౌకిక ప్రభామండలము అదృశ్యముగా పరివ్యాప్తమై ఉండును. 'నవరాత్రులలో ఐదవ అవతారమైన స్కందమాత ఉపాసనతో 'సాధకుని మనస్సు శుద్ధమై విశుద్ధచక్రమునందు స్థిరమై, లౌకిక ధోరణులు, చిత్తవృత్తులు అంతరించి, సమస్త సాంసారిక బంధముల నుండి విముక్తులై, పరమశాంతిని అనుభవిస్తూ శుద్ధ చైతన్య స్వరూపముతో మోక్షమార్గమున పురోగమించెదరు.'

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పుల్లేటికుర్రు విద్యార్థులు



**అంబాజీపేట , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త ) :**
రాష్ట్రస్థాయి బాల్ బాడ్మింటన్, ఖో-ఖో, వాలీబాల్,అథ్లెటిక్స్ పోటీలకు పుల్లేటికుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. వెంకటరావు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా ఈనెల 22,24 తేదీల్లో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో బాల్ బ్యాడ్మింటన్ లో సిహెచ్. జ్యోతి సాయి పల్లవి, ఎ.రష్మిత, వాలీబాల్ లో జి.రమా అక్షితలు ఎంపికయ్యారన్నారు. అలాగే అథ్లెటిక్స్ లో భాగంగా 1500 మీటర్ల పరుగు పోటీలో సిహెచ్. హర్షవర్ధిని ప్రథమ స్థానం, మూడు ,నాలుగు కి.మీ పరుగు పోటీలో ఎం.తేజస్విని దుర్గా శ్రీ, మర్రి తేజస్వ లు ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక య్యారని తెలిపారు. జూనియర్ అథ్లెటిక్స్ లో పాల్గొన్న కొప్పిశెట్టి మనోజ్ విశేష ప్రతిభ కనబర్చి ట్రయా థ్లిన్ పోటీలకు ఎంపికయ్యా డన్నారు. మర్రి తేజస్వ, సిహెచ్ .హర్షవర్ధని లు ఖో-ఖో పోటీలకు కూడా ఎంపిక కావడం విశేషం. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను, వారికి తర్ఫీదునిచ్చిన వ్యాయా మోపా ధ్యాయులు అందే సూర్యనారాయణ, దొమ్మేటి ఉదయ భాస్కర్లను హెచ్ఎం వెంకట్రావుతో పాటు గ్రామ సర్పంచి జల్లి బాలరాజు, ఎస్ఎంసి చైర్ పర్సన్ నూకల శ్రీ రత్నమాల, స్టాఫ్ సెక్రటరీ జి.వి .రమణ, ఉపాధ్యాయులు అభినందించారు.

# స్వస్థ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ పథకం

## - మహిళల ఆరోగ్యానికి భరోసా : వైద్యాధికారి హైమశ్రీ



**ఆత్రేయపురం , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త ) :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల ఆరోగ్య సంరక్షణ కొరకు ఏర్పాటు చేసిన స్వస్థ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగపరుచుకోవాలని వైద్యాధికారి హైమ శ్రీ, అన్నారు. మండలంలోని వసంతవాడ ఆర్ బి కే సెంటర్ నందు ఐసిడిఎస ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో సర్పంచ్ గాదిరాజు రామకృష్ణంరాజు, సొసైటీ అధ్యక్షులు దండు సీతారామరాజు, బైర్రాజు బంగార్రాజు,లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హైమశ్రీ మహిళలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలు స్వస్థ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ పథకం కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తుందని, ఈ కార్యక్రమంలో మహిళల ఆరోగ్య సమస్యలు రక్తపోటు, మధుమేహం వంటి వాటికి వైద్య పరీక్షలు నిర్వహించి, రొమ్ము, నోటి, గర్భాశయ కాన్సర్ వంటి వాటికి స్క్రీనింగ్, మానసిక వ్యాధులకు కౌన్సిలింగ్ క్షయ వ్యాధులకు పరీక్షలు చికిత్స వయోవృద్ధులు కిషోర బాలికలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తామన్నారు. ముఖ్యంగా మహిళలకు పోషకాహారం గురించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పుతామంటూ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు ,శాంతి ప్రియ, దేవి, రామచంద్రం, ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది , ఏఎన్ఎం,లు, యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ ఎన్నికపట్ల ఎమ్మెల్యే బండారు కృషి కి అభినందనలు తెలిపిన తెలుగు యువత

**ఆత్రేయపురం , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త ) :**
ప్రముఖ పుణ్యక్షేత్రం కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన చైర్మన్గా ఇటీవల నియమితులైన ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్)ను ఆత్రేయపురం మండల తెలుగు యువత అధ్యక్షుడు వెత్స అనిల్ కుమార్, కొత్తపేట నియోజకవర్గ టీడీపీ యువత, వాడపల్లి దేవస్థానం సిబ్బంది తదితరులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ - రాబోయే రోజుల్లో దేవస్థానం మరింత అభివృద్ధి సాధించేందుకు సరైన నాయకుడికి అవకాశం దక్కడం ఆనందకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎంతోమంది సీనియర్ నాయకులు ఈ దేవస్థాన చైర్మన్ పదవికి పోటీ పడిన కొత్తపేట నియోజకవర్గానికి తీసుకు



రావడంలో అహర్నిశలు కృషి చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకి ప్రత్యేక అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు భావన శ్రీను,ప్రధాన కార్యదర్శి కముజు వరప్రసాద్, ఆత్రేయపురం మండల తెలుగు యువత అధ్యక్షుడు వెత్స అనిల్ కుమార్, రావులపాలెం మండల తెలుగు యువత అధ్యక్షుడు పుల్లగం వేణు శేఖర్ రెడ్డీ, కార్యదర్శి పప్పు రమేష్ రెడ్డీ,రావుల పాలెం గ్రామ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కోటా శ్రీహరి, రావులపాలెం గ్రామ యూత్ ప్రెసిడెంట్ ఆకుల రవితేజ, ఎండిఎస్. శ్రీనివాస్, అడ్డాల సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, కిట్టయ్య, యర్రంశెట్టి వెంకటశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



**కోనసీమ బ్యూరో ,సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త )**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు లో జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మేధావుల సమావేశం లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ పాల్గొని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, ముఖ్య వక్తగా రాష్ట్ర విస్తారక్ ఇంచార్జి ఉన్ని కృష్ణన్ , రిటైర్డ్ డీఎస్పీ డి.రమావర్మ , రిటైర్డ్ ఎంఈవో జొన్నలగడ్డ గోపాల కృష్ణ మరియు మేధావులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిహెచ్సిలో పరిసరాల పరిశుభ్రత చేసిన ప్రధాన వైద్యాధికారి



**రౌతులపూడి , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త ) :**
పండిట్ దీన్ దయాల్ఉపాధ్యాయ జన్మదినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ కార్యాలయాల్లో ఒక గంట శ్రమదాన కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక సిహెచ్సిలో ప్రధాన వైద్యాధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, సిబ్బందితో కలిసి చీపురు పట్టి పరిసరాల పరిశుభ్రతను చేపట్టారు. దీంతో అక్కడ ఉన్న వారంతా చేయి చేయి కలిపి చెత్త ను పారదోలారు. వైద్యాధికారి చీపురు చేతబట్టడంతోచూపరులు ఆయన్ని ఆదర్శంగా తీసుకొని హాస్పటల్ పరిశుభ్రత కార్యక్రమం లో పాల్గొన్నారు.

# వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి



**మామిడికుదురు ,సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త )**
ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని నగరం పీహెచ్సి వైద్యాధికారి జాన్ లెవీ,పి.గన్నవరం పిహెచ్సి వైద్యాధికారిణి మౌనిక,ఆయుర్వేద వైద్యురాలు కె.కనకదుర్గ సూచించారు. ఆరోగ్యవంతమైన మహిళలు-శక్తి వంతమైన కుటుంబం కార్యక్రమాలు మగటపల్లి, పెదపట్నంలంక గ్రామాల్లో గురువారం జరిగాయి. మగటపల్లి లో సర్పంచ్ సూరిశెట్టి లక్ష్మి, పెదపట్నం లంకలో ఎంపిటీసీ కొమ్ముల జంగమయ్య వైద్య శిబిరాలను ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాల్లో వైద్యులు మహిళలకు,పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. జడ్పి మాజీ చైర్మన్ నామన రాంబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వాడపల్లి క్షేత్రంలో భవాని భక్తులు సందడి

- స్వామివారి ఒక్కరోజు ఆదాయంరూ.7.27లక్షలు
- వెంకన్న నిత్యాన్నదాన పథకానికి రూ 1లక్ష విరాళం
- వృద్ధులకు, వికలాంగులకు, గర్భిణీ స్త్రీలకు ఉచిత వాహనం ఏర్పాటు
- డిప్యూటీ కమీషనర్, ఈఓ నల్లం సూర్య చక్రధరరావు

**ఆత్రేయపురం , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త ) :**
ఏడువారాల వేంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం గురువారం భవాని భక్తులతో సందడి నెలకొంది. ఏడువారాల నోముఆచరించే భక్తులు, ఏడువారాలు నోము పూర్తి అయిన భక్తులు,భవాని భక్తులు రాకతో ఆలయ పరిసరాలు గోవింద నామ స్మరణతో మర్మోగాయి. ఉదయం మేలుకొలుపు, లక్ష్మి ఐశ్వర్య హోమం, గోపూజ, వసంత మండపం లో నిర్వహించిన అష్టోత్తర శతనామావళి, నిత్య కళ్యాణం, బాలభోగం, నివేదన, పవళింపు సేవ, తదితర కార్యక్రమాలు అర్చకులు ఘనంగా నిర్వహించారు.. వేలాది మంది భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకుని దర్శించుకుని వారి మొక్కులు



తీర్చుకున్నారు. స్వామి దర్శనం అనంతరం భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు. వివిధ సేవల ద్వారా శ్రీ స్వామివారికి రూ. 7,27,906 లు ఆదాయం సమకూరినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. ముమ్మిడివరం మండలానికి, చెందిన బాలాజీ కాన్వెంట్ , పరసరాముని వెంకట సీత రామ శాస్త్రి సుజాత దంపతులు వారి కుటుంబ సభ్యులు రూ. 1,00,116లు శ్రీ స్వామి వారి నిత్యా అన్నదాన పథకానికి విరాళంగా అందించారు.

# మత్స్యకారుల సమస్యలపై స్పందించిన డిప్యూటీ సీఎం

## - పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపిన మల్లాడి రాజేంద్ర

**కాకినాడ రూరల్ , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త ) :**
ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి, వాటిని పరిష్కరించే దిశగా కమిటీని నియమించడం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కాకినాడ సిటీ జనసేన నాయకులు, మల్లాడి రామారావు మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. మల్లాడి రాజేంద్ర ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న తీర ప్రాంతంలో మత్స్యకారుల సమస్య పై ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పందించి కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో ప్రత్యేక చొరవ చూపించారనీ అన్నారు. ఆయన ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ , స్థానిక మత్స్యకారులతో కలిపి కమిటీని ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని అన్నారు. గతంలో పలు సార్లు పవన్ కళ్యాణ్ స్వయంగా ఉప్పాడలో మత్స్యకారులను కలిసి వారి కష్టాలను తెలుసుకున్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఈ సమస్యలపై చర్చించారు. దీని ఫలితంగానే



ప్రభుత్వం కమిటీని నియమించడం హర్షణీయం అని మల్లాడి తెలిపారు. ఈ కమిటీ మత్స్యకారుల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, వాటికి శాశ్వత పరిష్కారాలు సూచించాలని, ప్రభుత్వం ఆ సూచనలను వెంటనే అమలు చేసే దిశగా యంత్రాంగం పనిచేయాలని ఆయన కోరారు. మరణించిన 18 మంది మత్స్యకార కుటుంబాలకు కూడా మేలు జరిగేలా కూటమి ప్రభుత్వం తప్పక చర్యలు తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**కాకినాడ రూరల్ , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త )**
దేశం కోసం, ధర్మం కోసం వ్యక్తి నిర్మాణమే లక్ష్యంగా ఏకాత్మ మానవతావాదం అనే సిద్ధాంతంతో జీవితం గడిపి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు కాకినాడ రూరల్ మండలం గైగోలుపాడు లో మండల ప్రధాన కార్యదర్శి పాలిక శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ పార్లమెంట్ కన్వీనర్ రంభాల వెంకటేశ్వరరావు ,కిసాన్ మోర్చా నాయకులు బొలిశెట్టి వెంకట రామకృష్ణ పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలను వేసి ఘన నివాళులర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకాత్మ మానవతా వాదంతో దేశ ప్రజలలో చైతన్యం తీసుకువచ్చిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన జన సంఘ్ పార్టీకి ప్రధాన భూమిక పోషిస్తూ అధ్యక్షులుగా ఆయన చివరి జీవితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వారణాసి మొఘల్ సరాయ్ స్టేషన్లో అనుమానాస్పద మృతిగా చిత్రీ కరించడం జరిగిందని అన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలు భారత దేశం వైపు ఆకర్షించే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన సాధించడానికి ప్రధాన మూల సిద్ధాంతం ఆయనేనని రంబాల అన్నారు .పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ శ్రేణులు గైగోలుపాడు విష్ణు ఆలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులను కోరారు. కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు బందరు అజయ్, కండిలి వెంకట్ , లావరాజు ,వీరబాబు, భద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య లో ఘనంగా వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే వేడుకలు



**గండేపల్లి , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త ) :**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసీ, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాలల్లో వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే వేడు కలు ఘనంగా నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన కాకినాడ అర్బన్ డ్రగ్ ఇన్స్పెక్టర్ షేక్ పర్వీన్ సుల్తానా తన ప్రసంగంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ కావడానికి పోటీ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి,ప్రభుత్వ రంగంలో లభించే వివిధ ఉద్యోగ అవకాశాలు గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు ప్రశ్నలు అడిగి, విలువైన విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ సెమిస్టర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పథకాలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అవసరమైన వారికి పోషకాహార పదార్థాలు పంపిణీ చేశారు. ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి నందు జరిగిన కార్యక్రమంలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ ఛాలెంజెస్ హౌట్రెండ్స్ హౌఅండ్ ఫ్యూచర్ డైరెక్షన్స్ అనే అంశం మీద అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రవి శంకర్హౌతెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ డాక్టర్ డి. సతీష్ కుమార్,ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీ కో - ఆర్డినేటర్ శ్వేత,డాక్టర్ మాధవి లత, డాక్టర్ వైదేహి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్యోతిష్య కళానిధి గా బిరుదును అందుకున్న మామిళ్ళ పల్లి అయ్యప్ప

**గండేపల్లి , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త ) :**
రాజమండ్రి లో జరిగిన విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యం లో జరిగిన జ్యోతిష్య సమ్మేళనం లో రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది వాస్తు,జ్యోతిష్య పండితులతో సభను నిర్వహించారు. వాస్తు,జ్యోతిష్య శాస్త్రాలలో ప్రతిభను కనబరచిన పండితులకు పురస్కారాలతో పాటు బిరుదును ప్రదానం చేశారు. జగ్గంపేట కు చెందిన ప్రముఖపురోహితులు, వాస్తు, జ్యోతిష్యపండితులు,అర్చక,పురోహిత విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిళ్లపల్లి అయ్యప్ప జ్యోతిష్య,వాస్తు శాస్త్రాల పట్ల వారు చేసిన పరిశోధనలను గుర్తించి వారికి "జ్యోతిష్య కళానిధి" అనే బిరుదును,పురస్కారాన్ని కంచి అస్థాన సిద్ధాంతి పంచాంగ కర్త ఎల్ ఎస్ సిద్ధాంతి , పుచ్చా శ్రీనివాసరావు,పాలపర్తి శ్రీకాంత్ , ఇంద్రకంటి




గోపాలకృష్ణ శర్మ,మహీంద్ర వంటి ప్రముఖుల చేతులమీదుగా పురస్కారం ప్రధానం చేసారు. ఈ అవార్డ్ రావడం పట్ల అయ్యప్ప కి జగ్గంపేట ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు, జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తల్లితండ్రులు,జగ్గంపేట పురోహితులు,గురుస్వామి మామిళ్లపల్లి రామకృష్ణ,రాధాదేవి, ధర్మపత్ని మౌనిక, పిల్లలు ఆశ్రిత్,ఐశ్వర్యలతో పాటు రాష్ట్ర అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి పోతవర్జుల పురుషోత్తమ శర్మ, అర్చక,పురోహిత విభాగ అధ్యక్షులు కలసపాటి లక్ష్మీ నారాయణ,జగ్గంపేట మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు,నియోజకవర్గ అధ్యక్షులు భూపాలపట్నం ప్రసాద్,పట్టణ అధ్యక్షులు గురజాపు సోమ సుందరం,కార్యదర్శి కూచిమంచి రవి,తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఆట

## ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్:
# హర్విందర్ నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** పారాలింపిక్ ఛాంపియన్ హర్విందర్ సింగ్ ప్రపంచ ఆర్చరీ పారా ఛాంపియన్‌షిప్‌ల నుంచి వైదొలిగాడు. దక్షిణ కొరియాలోని గ్వాంగ్జులో గురువారం జరిగిన 2025 ప్రపంచ ఆర్చరీ పారా ఛాంపియన్‌షిప్‌లో అనారోగ్యం కారణంగా పారాలింపిక్ ఛాంపియన్ హర్విందర్ సింగ్ వ్యక్తిగత ఎలిమినేషన్ రౌండ్ నుండి నిష్క్రమించాడు. రెండుసార్లు పారాలింపిక్ పతక విజేత రికర్వ్ ఆర్చర్ తన తొలి వ్యక్తిగత ప్రపంచ పతకాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. కానీ దురదృష్టవశాత్తు, అతను పోటీ నుండి వైదొలగాల్సి వచ్చింది. అలాగే పురుషుల మరియు మహిళల వ్యక్తిగత విభాగాలలో ఆదిల్ మొహమ్మద్ అన్సారీ, శ్రియ జోషి ఇద్దరూ తమ ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లలో ఓడిపోవడంతో డబ్ల్యూ1 విభాగంలో భారత్ మరో ఎదురుదెబ్బను ఎదుర్కొంది. గ్వాంగ్జులో అంతర్జాతీయ అరంగేట్రం చేస్తున్న శ్రియ, చ్చియాకు చెందిన రెండవ సీడ్ సరికా ముసిలోవా చేతిలో ఓడిపోగా, ఆదిల్ చైనాకు చెందిన టాప్ సీడ్ టియాక్సిన్ జాన్ చేతిలో ఓడిపోయింది. శీతల్ దేవి మరియు రాకేష్ కుమార్‌తో సహా అగ్రశ్రేణి భారత కాంపౌండ్ ఆర్చర్లు, అలాగే మహిళల రికర్వ్‌లో పూజా జత్యన్ కూడా రోజు తర్వాత తమ వ్యక్తిగత ఎలిమినేషన్ రౌండ్లను ప్రారంభిస్తారు.

## ఫుట్‌బాల్ ఆసియా కప్‌లో
# భారత్ విజయం
### 1-4 తేడాతో మంగోలియా ఓటమి



**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి ఫుట్‌బాల్ ఆసియా కప్ 2026 క్వాలిఫయర్స్‌లో మంగోలియాను ఓడించి భారత్ తొలి ఫుట్సల్ విజయం సాధించింది. కువైట్‌లో జరుగుతున్న ఫుట్‌బాల్ ఆసియా కప్ 2026 క్వాలిఫయర్స్ భారత్‌కు అగ్ని పరీక్ష లాంటిది. ఆతిథ్య కువైట్ చేతిలో 1-4 తేడాతో ఓడిన తర్వాత, ఆస్ట్రేలియా చేతిలో 1-10 తేడాతో పరాజయం పాలైంది. కానీ నేడు జరిగిన చివరి గ్రూప్ ఎ మ్యాచ్‌లో ఫుట్‌బాల్ టైగర్స్ మంగోలియాను 3-0 తేడాతో ఓడించి పట్టికలను తిప్పికొట్టింది, ఇది భారత్ యొక్క అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మొట్టమొదటి విజయంగా నమోదైంది. మంగోలియాపై, ఫుట్‌బాల్ టైగర్స్ తన పూర్తి శక్తియుక్తిలను ఉపయోగించి ఆట 17వ నిమిషంలో సియోన్ డిసౌజా గోల్ ఖాతా తెరిచాడు. తదుపరి 33వ నిమిషంలో మరో గోల్ చేశాడు. రెండు నిమిషాల తర్వాత, అన్మోల్ అధికారి మంగోలియన్ గోల్ చేసి మ్యాచ్‌ను ముగించాడు. ఈ మొట్టమొదటి ఫుట్‌బాల్ విజయం అయినప్పటికీ, 14 సంవత్సరాలకు పైగా అంతర్జాతీయ ఫుట్‌బాల్ అనుభవంతో 110వ స్థానంలో ఉన్న మంగోలియన్ జట్టుపై ఈ విజయం భారత్‌కు కీలకంగామారింది.



## జూనియర్ వరల్డ్ కప్‌లో..
## భారత్‌కు తొలి రోజు 5 పతకాలు

**న్యూఢిల్లీ:** భారత్ తమ ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్ ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించింది. తొలి రోజు గురువారం ఐదు పతకాలతో, స్వదేశంలో భారత్ తన ఆధిపత్యాన్ని నొక్కి చెప్పింది. మహిళల 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ పోడియంను భారత్ కైవసం చేసుకుంది. పురుషుల విభాగంలో రజత, కాంస్య పతకాలను గెలుచుకుంది. 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో మహిళా షూటర్లు మూడు పోడియం స్థానాలను కైవసం చేసుకున్నారు. డాక్టర్ కర్ణి సింగ్ రేంజ్స్‌లో జరిగిన ఈవెంట్ ప్రారంభ రోజున పురుషులు రజతం మరియు కాంస్య పతకాలను జోడించారు. యువ అనుష్క థోకూర్ 621.6 స్కోరుతో మహిళల టైటిల్‌ను గెలుచుకుంది. 18 ఏళ్ల ఈ థోకూర్ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో జూనియర్ స్వర్ణం సాధించింది. ఆమె తర్వాతి స్థానంలో 18 ఏళ్ల అన్షిక 619.2 పాయింట్లతో రజతం గెలుచుకుంది. 20 ఏళ్ల ఆధ్యా అగర్వాల్ 615.9 పాయింట్లతో కాంస్యం గెలుచుకుంది. ఆతిథ్య జట్టు క్లీన్ స్వీప్ చేసింది. పురుషుల ఈవెంట్ కూడా భారతదేశానికి విజయాన్ని తెచ్చిపెట్టింది, దీపేంద్ర సింగ్ షెకావత్ మరియు రోహిత్ కన్యన్ తమ తొలి అంతర్జాతీయ పతకాలను సాధించారు. ఆసియా ఛాంపియన్‌షిప్‌లో 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో పోటీ పడిన దీపేంద్ర, 10 షాట్‌ల ఆరు సిరీస్‌లలో 617.9 పాయింట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచాడు. రోహిత్ 616.3 పాయింట్లతో కాంస్యం సాధించాడు. 11 షూటర్ ఫీల్డ్‌లో 618.9 పాయింట్లు సాధించిన ఇండివిజువల్ న్యూట్రల్ అథ్లెట్ షూటర్ కమిల్ నురియాఖ్మెటోవ్‌కు బంగారు పతకం దక్కింది. ఇతర భారతీయులలో, కజకిస్తాన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతక విజేత నితిన్ వాగ్మారే (615.6) ఐదవ స్థానంలో నిలిచారు, కుషాగ్రా సింగ్ (611.6), కునాల్ శర్మ (590.9) వరుసగా ఎనిమిదవ మరియు పదకొండవ స్థానంలో నిలిచారు.

## ఆసియా కప్:
# నేడు భారత్, శ్రీలంక ఢీ





### సూపర్ ఫోర్‌లో 6వ మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025, సూపర్ ఫోర్‌లో భాగంగా ఇండియా శ్రీలంక మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ నెల 26వ తేదీ, శుక్రవారం దుబాయ్‌లోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఆసియా కప్ సూపర్ ఫోర్స్ దశలోని ఆరవ మ్యాచ్‌లో భారత్ లంకేయులతో తలపడనుంది. అయితే టీమిండియా ఇప్పటికే ఫైనల్‌కు చేరుకోగా, శ్రీలంక పోటీ నుండి నిష్క్రమించింది. బంగ్లాదేశ్‌పై 41 పరుగుల తేడాతో సునాయాసంగా విజయం సాధించిన భారత్, సూపర్ ఫోర్స్‌లో రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు నమోదు చేసి, అగ్రస్థానంలో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. అభిషేక్ శర్మ 37 బంతుల్లో 75 పరుగులు, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ బౌలింగ్ తో జట్టు అజేయంగా నిలిచింది. నాలుగు పాయింట్లు, మంచి నెట్ రన్ రేట్ తో సూర్యకుమార్ యాదవ్ సేన శ్రీలంక మ్యాచ్‌లో తమ కాంబినేషన్లను మెరుగుపరుచుకునే అవకాశంగా ఉంది. భారత్ జట్టులో అభిషేక్ శర్మ ఇప్పటివరకు అత్యుత్తమ బ్యాట్స్‌మన్. అతను ఆడిన ఐదు ఆటలలో, శర్మ 49.60 సగటు మరియు 206.66 స్ట్రైక్ రేట్‌తో 248 పరుగులు చేయగలిగాడు.

భారత జట్టు ఫైనల్ పోరుకు వెళ్లే ముందు తదుపరి ఆటలో మరో అద్భుతమైన ఆటతీరును కనబరిచే అవకాశం ఉంది. అలాగే శ్రీలంక మ్యాచ్‌లో భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ జాగ్రత్తగా ఆడాల్సిన బౌలర్ కావచ్చు. ఐదు ఇన్నింగ్స్‌లలో యాదవ్ 8.08 సగటుతో 12 వికెట్లు పడగొట్టి 5.65 ఎకానమీ రేటును కలిగి ఉన్నాడు. రాబోయే మ్యాచ్‌లో కూడా ఈ చైనామన్ ఆటగాడు ఇదే జోరును కొనసాగించనున్నాడు. మరోవైపు శ్రీలంక జట్టు నిరాశతో ఉంది. లంకేయులు ఆడిన బంగ్లాదేశ్, పాకిస్తాన్ రెండింటితోనూ జరిగిన మ్యాచ్‌ల్లో ఓటమిపాలయింది. రెండు మ్యాచ్‌లలో సున్నా పాయింట్లతో, శ్రీలంక అధికారికంగా పోటీ నుండి నిష్క్రమించింది. ఈ నిరుత్సాహంతో ఉన్న లంక టీమిండియాతో ఏ మేరకు విజయం సాధించుతుందనేది అనుమానమే. ఇక పిచ్ గూర్చి చూస్తే దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఇటీవల జరుగుతున్న కాంటినెంటల్ పోటీలలో బ్యాట్స్‌మెన్‌కు అనుకూలమైన వేదికగా మారింది. మిడిల్ ఓవర్లలో గోల్ చేయడం సవాలుతో కూడుకున్నప్పటికీ, పవర్‌ప్లే మరియు డెత్ ఓవర్లలో బ్యాట్స్‌మెన్ స్వేచ్ఛగా ఆడటం సులభంగా ఉంటుంది. ఇక్కడ ఛేజింగ్ చేసే జట్లకు పిచ్ మరింత సహాయకారిగా ఉంటుందని భావిస్తున్నారు.



## కొరియా ఓపెన్‌లో ప్రణయ్ నిష్క్రమణ
### అనుపమ, ఆయుష్, కిరణ్ ఓటమి

**న్యూఢిల్లీ:** కొరియా ఓపెన్ 2025లో హెచ్ఎస్ ప్రణయ్ మధ్యలోనే టోర్నీ నుండి నిష్క్రమించడంతో భారత్ ప్రచారం మొదటి రౌండ్‌లోనే ముగిసింది. దక్షిణ కొరియాలో జరిగిన కొరియా ఓపెన్‌లో ప్రణయ్‌తో సహా అందరు షట్లర్లు ముందుకు సాగకపోవడంతో భారత నిరాశపరిచింది. ప్రణయ్ ఆటమధ్యలో వైదొలగగా, మిగిలిన ఆయుష్ శెట్టి, కిరణ్ జార్జ్, అనుపమ ఉపాధ్యాయ వంటి ఇతర భారతీయులు కూడా ప్రారంభంలోనే నిష్క్రమించారు. ఇక పురుషుల సింగిల్స్ ప్రారంభ మ్యాచ్ ప్రారంభమైన 12 నిమిషాలకే, ఇండోనేషియాకు చెందిన చికో ఆరాద్వి వార్డోయోతో జరిగిన మ్యాచ్‌లో ప్రణయ్ గాయం కారణంగా టోర్నీ నుండి వైదొలగాడు. ప్రణయ్ 8-16తో వెనుకబడిన సమయంలో క్రాస్ కోర్ట్ స్మాష్ భారత ఆటగాడు ఆఫ్ గార్డ్‌కు క్యాచ్ ఇవ్వడంతో అతను మ్యాచ్‌ను మధ్యలో వదిలివేయాల్సి వచ్చింది. పురుషుల సింగిల్స్‌లో, శెట్టి 18-21, 18-21 తేడాతో సు లి యాంగ్ చేతిలో ఓడిపోగా, కిరణ్ జార్జ్ సింగపూర్‌కు చెందిన లోహ్ కీన్ యూ చేతిలో 55 నిమిషాల్లో 14-21, 22-20, 14-21 తేడాతో ఓడిపోయాడు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో అనుపమ ఉపాధ్యాయ ఇండోనేషియాకు చెందిన నాల్గవ సీడ్ పుత్రి కుసుమ వార్దానీ చేతిలో 16-21, 15-21 తేడాతో వరుస సెట్లలో ఓడిపోయింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మోహిత్ జగ్లాన్ మరియు లక్షిత జగ్లాన్ జంట కూడా మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించింది. భారత జంట యుచి షిమోగామి మరియు సయాకా హోబారా జంట చేతిలో 7-21, 14-21 తేడాతో వరుస సెట్లలో ఓడిపోయింది.



వాణిజ్యం

## రూ.13 వేల కోట్ల నిధుల సమీకరణకు
# ఐపిఒ రూటులో 15 కంపెనీలు!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** భారత్‌లోని ఫార్మారంగం హెల్త్‌కేర్ పరిశ్రమలు ఐపిఒలకు సిద్ధం అవుతున్నాయి. సుమారు 12 వేల కోట్లనుంచి రూ.13 వేల కోట్లవరకూ ఐపిఒలు జారీచేసి నిధులు సమీకరించుకోవాలని నిర్ణయించాయి. రానున్న ఆరునుంచి తొమ్మిదినెలల్లోనే మొత్తం 15 కంపెనీలు ప్రైమరీ మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఈ కంపెనీలన్నీ కూడా సెబీ వద్ద డ్రాఫ్టరెడ్ హెర్రింగ్‌ప్రాస్పెక్టస్‌లను దాఖలుచేసాయి. ఇందిరా ఐవిఎఫ్ గత జులైలోనే రూ.3500 కోట్లమేర సేకరించాలని నిర్ణయిస్తే సహజానంద్‌మెడికల్ టెక్నాలజీస్ రూ.1500 కోట్ల ఇష్యూతో వస్తోంది. ఇతర ఫైలింగ్స్ చూస్తే నెఫ్రోప్లస్ సుమారు రు.2వేల కోట్లు, మాల్‌బయో డయాగ్నస్టిక్స్ రూ.200 కోట్లు, కోటెక్ హెల్‌నతకేర్ రూ.500 కోట్లతో వస్తుండగా సుదీప్ ఫార్మా రూ.95 కోట్లకు సెబీవద్ద దరఖాస్తులుచేసాయి. ఇక గాడియమ్ ఐవిఎఫ్, వుమన్ హెల్త్ కూడా రూ.500 కోట్లతో ఐపిఒలకు వస్తున్నాయి. కొన్ని కంపెనీలు ఇప్పటికే సెబీనుంచి అనుమతులు సాధించాయి. రుబికాన్ రీసెర్చ్ 1085 కోట్లు, కరోనా రెమిడీస్ రూ.800 కోట్లు, ఇతర ఆమోదం పొందిన సంస్థల్లో పరమేవుబయోటెక్ రూ.600 కోట్లు, ఆల్‌కెమ్ లైఫ్‌సైన్సెస్ రూ.190 కోట్లు, పరాస్ హెల్త్‌కేర్ రూ.900 కోట్లు, వీడా క్లినికల్ రీసెర్చ్ రూ.500 కోట్లు, గుజరాత్ కిడ్నీ, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి రూ.128 కోట్లకు ఐపిఒలు జారీచేసేందుకు ఇప్పటికే అనుమతులు సాధించాయి. శామ్‌కో సెక్యూరిటీస్ రీసెర్చి అనలిస్టు సౌరవ్ చౌబే మాట్లాడుతూ పునరుత్పత్తి విభాగంలో వ్యూహాత్మక మార్పులు వస్తున్నాయని ఇన్వెస్టర్‌ల ఆసక్తికూడా ఈ రంగంపై పెరుగుతోందని అన్నారు. దీనికితోడు నపుంసకత్వం కేసులు రోజురోజుకూ పెరుగుతుండటంతో ఎఆర్‌టి వైద్యవ్యవస్థకు ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. ఈ రంగం సమిష్టిగా 15 శాతంమేర వృద్ధికి అవకాశం ఉందన్నారు. ఇందిరా ఐవిఎఫ్, గాడియమ్ ఐవిఎఫ్‌లు రహస్యరూటులో ఐపిఒలకు వస్తున్నాయి. కొవిడ్‌కాలంనుంచే ఎక్కువగా భారత్, ఇండియాలు ఈ రెండురంగాల్లో పెట్టుబడులనుప్రోత్సహిస్తున్నట్లు ఆనంద్‌రాతి సలహాసంస్థ సిఇఒ సమీర్ బెహల్ అన్నారు.

# 95% సంపద దాతృత్వానికే!
### ప్రపంచ దిగ్గజ బిలియనీర్ ఎల్లిసన్



**ముంబయి, సెప్టెంబరు 25:** ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు, టెక్ దిగ్గజం ఒరాకిల్ వ్యవస్థాపకుడు లారీ ఎల్లిసన్ సంచలన నిర్ణయం ప్రకటించారు. తన మొత్తం సంపదలో 95 శాతాన్ని దానం చేయాలని నిర్ణయించుకున్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచీలోచూస్తే లారీ ఎల్లిసన్ సంపద ప్రస్తుతం 393 బిలియన్ డాలర్లు (రూ. 34.6 లక్షల కోట్లు). ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో వచ్చిన అనూహ్యమైన వృద్ధి కారణంగా 2025లో ఒరాకిల్ షేర్ల విలువ భారీగా పెరిగింది. కంపెనీలో ఇప్పటికీ 41 శాతం వాటా ఉన్న ఎల్లిసన్ సంపద ఒక్క రోజులోనే అమాంతం పెరిగింది. దీనికి తోడు టెస్లాలో కూడా ఆయనకు గణనీయమైన వాటాలు ఉన్నాయి. ఇక తన సంపదను దాతృత్వానికి వినియోగిస్తానని 2010లోనే ఎల్లిసన్ 'గివింగ్ ప్లెడ్జ్' తీసుకున్నారు. ఇందులో భాగంగా తన సంపదలో 95 శాతం విరాళంగా ఇస్తానని ప్రతిజ్ఞ చేశారు. అయితే, ఆయన ఇతర బిలియనీర్లలా సంప్రదాయ స్వచ్ఛంద సంస్థల వైపు మొగ్గు చూపడం లేదు. దానికి బదులుగా తన సొంత సంస్థల ద్వారానే ఈ బృహత్కార్యాన్ని చేపట్టాలని ఎల్లిసన్ భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ఎల్లిసన్ తన దాతృత్వ కార్యక్రమాల్ని ప్రధానంగా ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన లాభాపేక్ష లేని సంస్థ ఎల్లిసన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ద్వారా కొనసాగిస్తున్నారు. ఇది ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, ఆహార భద్రత, వాతావరణ మార్పులు, తి। పరిశోధన.. ఈ నాలుగు కీలకమైన ప్రపంచ సవాళ్లపై దృష్టి సారిస్తోంది.



## ఒక్కరోజులో రూ.3 లక్షలకోట్లు ఆవిరి!

**ముంబయి, సెప్టెంబరు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదోరోజు నష్టపోయాయి. మెటల్ సూచీలు మినహా మిగతా రంగాల్లో అమ్మకాలతో మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. ట్రంప్ హెచ్1బీ పాలసీ నేపథ్యంలో మరోసారి ఐటీ స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,574.31 పాయింట్ల నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,092.89 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్ 81,840.73 పాయింట్ల గరిష్టానికి చేరుకుంది. చివరగా 555.95 పాయింట్లు పతనమై.. 81,159.68 వద్ద స్థిరపడింది. ఒక్కరోజులోనే బిఎస్ఇ మూడు లక్షలకోట్ల మేర టర్నోవర్ లాస్ అయినట్లు తేలింది. ఎన్ఎస్ఇ నిఫ్టీకూడా 166.05 పాయింట్లు తగ్గి 24,890.85 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు దాదాపు 1,405 షేర్లు లాభపడగా.. 2,586 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా మోటార్స్, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, టీసీఎస్, పవర్ గ్రిడ్ నష్టాలను చవిచూశాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, హిందాల్కో, యాక్సిస్ బ్యాంక్, ఓఎన్‌జీసీ, హీరో మోటోకార్ప్ లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే మెటల్ 0.22 శాతం లాభపడగా.. మిగతా అన్ని సూచీలు కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆటో, పవర్, రియాల్టీ ఒక్కొక్కటి ఒకశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం తగ్గాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యూఎస్ సర్కారు ఇటీవల హెచ్1బీ వీసాపై చేసిన ప్రకటన ఐటీ కంపెనీల షేర్లు నష్టాలను పెంచింది. ఇప్పటివరకు వరుసగా ఐదు సెషన్లలో నష్టాలను నమోదు చేయడంలో ఈ ఇండెక్స్ ఇప్పుడు 6శాతానికిపైగా పడిపోయింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (గిడిళీ) షేర్లు ఇండెక్స్‌లో అత్యధికంగా నష్టపోయాయి. 2.5 శాతానికి పైగా పడిపోయి 52 వారాల కనిష్ట స్థాయి రూ.2,956.90కి చేరుకున్నాయి. పెర్సిస్టెంట్ సిస్టమ్స్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు దాదాపు 2శాతం తగ్గాయి.

# రూ.40వేలకోట్లతో ఫుడ్‌ప్రాసెస్ ఇండస్ట్రీస్
### ఒకటి కర్నూలు, 2 మహారాష్ట్రలో.. కేంద్ర ఆహార మంత్రిత్వశాఖతో రిలయన్స్ ఒప్పందం

**ముంబయి, సెప్టెంబరు 25:** రియలన్స్ కన్సూమర్ ఉత్పత్తులవిభాగం కేంద్ర ఆహారమంత్రిత్వశాఖతో ఒప్పందం చేసుకుంది. రూ.40 వేల కోట్లతో ఆహారశుద్ధి పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఒడంబడికపై ఢిల్లీలో జరిగిన వరల్డ్ ఫుడ్ ఇండియా సదస్సులో సంతకాలు జరిగాయి. గత ఆగస్టులోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇందుకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించింది. ఆసియాలోనే అతిపెద్ద సమీకృత ఫుడ్ పార్కులు ఎఐ ఆధారిత యాంత్రీయకరణ, రోబోటిక్స్, అధునాతన టెక్నాలజీతో వీటిని నిర్మిస్తామని ప్రకటించింది. రిలయన్స్ కన్సూమర్ విభాగం రిలయన్స్ రిటైల్‌నుంచి వచ్చిందే.రిలయన్స్‌గ్రూప్‌తో నేరుగా అనుబంధ సంస్థగా నిలుస్తోంది. స్థాపించిన మూడేళ్లలోనే రూ.11వేలకోట్ల రాబడులుసాధించింది.ఎంఒయుప్రకారం రిలయన్స్ కన్సూమర్ విభాగం రూ.1500 కోట్లకుపైగా నిధులతో ఇంటిగ్రేటెడ్ వనరులున్న ఫుడ్ పార్కులు ఏర్పాటుచేస్తుంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్, కాటోల్ వద్ద ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులోను ఈ పార్కులు ఏర్పాటుచేస్తుంది. రిలయన్స్ డైరెక్టర్ ఇషా అంబాని మాట్లాడుతూ గ్రూప్ గ్రోత్ ఇఇజిన్‌లలో ఈ ఆర్సీపిఎల్ ఒకటని ఐదేళ్లలో లక్షకోట్ల రాబడులు సాధించే లక్ష్యంతో ఉన్నట్లు వెల్లడించారు.

## వచ్చే ఏప్రిల్ నుంచే డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో
# చెల్లింపులకు రెండంచెల ధృవీకరణ వ్యవస్థ!
### తప్పనిసరిచేస్తూ ఆర్బీఐ మార్గదర్శకాలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా కొనసాగించేందుకువీలుగా ఆర్బీఐ రెండంచెల ధృవీకరణను తప్పనిసరిచేస్తోంది. కొత్త వ్యవస్థను వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలుచేయాలనినిర్ణయించింది. అన్ని చెల్లింపుల వ్యవస్థ కంపెనీలు పేమెంట్ వ్యవస్థల కల్పన సంస్థలు ఈ రెండంచెల ధృవీకరణ వ్యవస్థను విధిగా అమలుచేయాలని ఆర్బీఐ ఆదేశాలు జారీచేసింది. బ్యాంకులు, నాన్‌బ్యాంకింగ్‌కంపెనీలు కూడా వీటిని అమలుచేయాల్సి ఉంటుంది. అన్ని లావాదేవీల్లోను ఎస్ఎంఎస్ ఆధారిత ఓటిపిని రెండంచెల ధృవీకరణలో అమలుచేస్తాయి. ఈ మార్గదర్శకాలు అన్ని దేశీయ డిజిటల్ చెల్లింపులతోపాటు కార్డ్‌నాట్‌ప్రెజెంట్, క్రాస్ బోర్డర్ అంటే అంతర్జాతీయ లావాదేవీలకు సైతం వర్తిస్తాయి. అంతర్జాతీయ లావాదేవీలకు కార్డు కస్టమర్లు ఈ చెల్లింపుల వ్యవస్తను 2026 అక్టోబరు ఒకటినుంచి అమలుచేయాలి. కార్డు సిద్ధంగాలేనిపక్షంలో ఈ లావాదేవీల్లో ఓటిపిలు తప్పనిసరి అవుతాయి. చెల్లింపులు విఫలం అయితే అందుకు కస్టమర్లకు చెల్లింపు వ్యవస్థల కంపెనీలే బాధ్యత వహించాలి. ఈ మార్గదర్శకాలు డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణ చట్టం 2023 ప్రకారం కూడా అమలుచేస్తున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది.

## రూ. 62,370 కోట్ల వ్యయంతో
# 97 తేజాస్ యుద్ధ విమానాలు
### రక్షణ మంత్రిత్వశాఖతో హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ఒప్పందం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** రక్షణమంత్రిత్వశాఖ 62,370 కోట్ల రూపాయల వ్యయంకాగల 97 తేజాస్ మార్క్ 1ఎ యుద్ధవిమానాలను తయారుచేసి ఇచ్చేందుకు ఒప్పందంచేసుకుంది. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ఈ విమానాలను తయారుచేసి రక్షణ మంత్రిత్వశాఖకు సరఫరాచేస్తుంది. ఎయిర్‌క్రాఫ్ట్ తయారీలో మొట్టమొదటి భారీస్థాయి స్వదేశీ డీల్‌గా ఈ ఒప్పందంరికార్డయింది. రక్షణరంగ వ్యవహారాల కేబినెట్‌కమిటీ గత ఆగస్టులోనే ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపింది. ఐఎఫ్‌వద్ద ఉన్న మిగ్ 21 స్క్వాడ్రన్ విమానాలకు వీడ్కోలు చెప్పడం వాటిస్థానంలో 87 తేజాస్ యుద్ధవిమానాలను కొనుగోలుచేయాలని ఆనాడే నిర్ణఇంచారు. ఈ కొత్త విమానాలకు గగనతల రక్షణ వ్యవస్థతోపాటు మారిటైమ్ సామర్థ్యంతోపాటు శతృవిమానాలను తుదముట్టించే సామర్థ్యం కూడా ఉంటుంది. మొత్తం 68 సింగిల్ సీట్ యుద్ధవిమానాలు 29 రెండు సీట్ల శిక్షణ యుద్ధవిమానాలు తయారవుతాయి. 2027-28నుంచి వీటి డెలివరీలు ప్రారంభం అయి ఆరేళ్లలో మొత్తం తేజాస్ విమానాలను రక్షణ వ్యవస్థకు అప్పగిస్తారు. పన్నులు మినహాయించి ఈ ఒప్పందం 62,370 కోట్ల విలువైనదిగా ఉంది. కొత్త ఒప్పందం గతంలో చేసుకున్న 83 తేజాస్ ఎంకె 1ఎ యుద్ధవిమానాలు 48 వేల కోట్లతో నిర్మించి ఇవ్వాలన్నది కూడా ఉంది. అయితే ఈ ఒప్పందం అమలులో జాప్యం జరిగింది. తాజా కొనుగోళ్లతో భారత్ విదేశీ రక్షణ వ్యవస్థలపై ఆధారపడటం కూడా తగ్గించుకోగలుగుతుంది. తేజాస్ విమానం తయారీ 105 భారత సరఫరాదారులనుంచి అందుతుంది. దీనివల్ల 11,750 ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించినట్లవుతుంది. స్వయంరక్షాకవచ్ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ వ్యవస్థను కూడా ఈ తేజాస్‌లో అమరుస్తున్నారు. ఉత్తమ్ ఏసా రాడార్ వ్యవస్థలు కూడా ఉంటాయి. తయారీ మొత్తం దేశీయ విడిభాగాలతోనే ఉంటుంది. కొత్తగా 67 స్వదేశీ పరికరాలు కూడా వీటిలో అమరుస్తున్నారు. వీటితో ఇప్పటివరకూ ఉన్న మిగ్21 విమానాలు క్రమేపీ తొలగిస్తుంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.




# నాడు ఆదిత్య విద్యా సంస్థ..నేడు ఆదిత్య విశ్వవిద్యాలయం

**- విద్యతో పాటు ఉద్యోగం పొందేలా చేయడమే ఆదిత్య లక్ష్యం**
**- అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన టెక్నాలజీ ఆదిత్య విద్యార్థులకే సొంతం**



**గండేపల్లి , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త ) :**

ఇంతింతై వటుడింతయై మరియు c దానింతై నభోవీధిపై
నంతై తోయద మండలాగ్రమున కల్లంతై ప్రభారాశిపై
నంతై చంద్రుని కంతయై ధ్రువుని పైనంతై మహర్వాటిపై
నంతై సత్య పదోన్నతుండగుచు బ్రహ్మాండాంత సంవర్ధియై

ఈ పద్యం ఏదో ఒక సందర్భంలో వినని వారుండరనుకుంటాను. ఒక సామాన్యుడిగా బ్రతుకు ప్రారంభించి. అంచెలంచలుగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరుకున్న వ్యక్తిని గురించో అలాగే చిన్నగా ప్రారంభమై క్రమక్రమాభివృద్ధి పొంది మిన్నగా రూపొందిన దాన్ని గురించో చెప్పేటప్పుడు 'ఇంతింతై వటుడింతయై అన్నట్టు ఎదిగిపోయాడు' అని చెప్పుకోవటం పరిపాటి. అంతగా ప్రజల నాలుకల మీద – కనీసం మొదటి లైను ఐనా నిలిచిపోయింది ఈ పద్యం. ఈ పద్యంలోని ప్రసన్న మైన శైలి చెప్పకనే చెబుతుంది ఇది బమ్మెర పోతనామా త్యుని పద్యమని.పోతన ఆంధ్రీకరించిన భాగవతం అష్టమ స్కంధంలో – వామనుడు త్రివిక్రముడై పెరిగిపోయే దృశ్యాన్ని అత్యంత సహజ సుందరంగా వర్ణించిన పద్యం ఇది.బలి చక్రవర్తి వద్ద నుంచి మూడడుగుల నేలను దానంగా పొంది.ఒక అడుగును భూమిపై మోపి,రెండో అడుగుతో బ్రహ్మాండాన్ని ఆక్రమించడం కోసం క్రిందనుంచి ఒక్కోదాన్ని దాటుకుంటూ ఎలా విజృంభించాడో ఏ విశేషణాలూ లేకుండా ఒక మహాద్భుత దృశ్యాన్ని కండ్ల ముందు రూపు కట్టించాడు పోతన.ఇంతైనాడు, మరింకింతైనాడు, ఆకాశానికి అంతైనాడు, మేఘమండలానికి అల్లంతైనాడు, జ్యోతిర్మండలానికి అంతైనాడు ,చంద్రుణ్ణి దాటాడు, ధ్రువుడికి ఇంకా పైకి సాగాడు, మహర్లోకం దాటినంతైనాడు, సత్యలోకంకన్నా ఉన్నతంగా ఎది గాడు. బ్రహ్మాండ మంతా నిండిపోయాడు – ఇదీ ఒక కుబ్జ బాలకుడు క్రమక్రమంగా అజాండ భాండాన్ని ఆక్రమించిన త్రివిక్రమ స్ఫూర్తి. క్రింద మునులూ,బలి చక్రవర్తీ,శుక్రుడూ నివ్వెరపోయి చూస్తున్నారు.క్షణం పూర్వం కండ్లముందు నిలుచున్న బ్రహ్మచారి బాలకుడు – ఒక్కసారిగా కాదు – క్రమక్రమంగా ఎదిగి భూనభోంతరాలు నిండిపోవడాన్ని ఇంతకన్నా అందంగా రూపు కట్టించడం అసాధ్యమనుకుంటాను.పద్యం పద పదానికీ విరుగుతూ, వామనుడు పదపదానికీ పెరుగుతూ పోయే క్రమతను రూపించింది.ఇంతై, అంతై,దీనికింతై, దానికింతై అంటూ ఒక గొప్ప దృశ్యానికి ప్రత్యక్ష వివరణ,ప్రత్యక్ష ప్రసారము ఏకకాలంలో చేశాడు కవి. ఈ పద్యం మనసులో పట్టించుకొని చదువుతూ ఉంటే మన నల్లమిల్లి శేషారెడ్డి ఆదిత్య శేషారెడ్డి గా రూపాంతరం చెందిన క్రమం ఆరీతిని అగుపిస్తుంది..1984 ఏప్రిల్ 21 ముందు వరకు సాధారణ సగటు మనిషి 'శిక్షణాతరగతులు" నేర్పే ట్యూషన్ సెంటర్ ప్రారంభించిన ఆయన అకుంఠిత దీక్ష,దక్షత, నిరంతరాయంగా అలుపెరగక సల్పిన కృషి తో తన రక్త మాంసాలను కరిగించి చెమట చుక్కలు చేసి ఒక్కొక్క ఇటుక పేర్చుకుంటూ నిర్మించిన మహా సౌధం..'ఆదిత్య విద్యాసంస్థ" 2024 ఫిబ్రవరి 6 తేదీ నాటికి "ఆదిత్య విశ్వవిద్యాలయం"గా రూపాంతరం చెందడం ఆయన అసాధారణ శక్తి కి అకుంఠిత దీక్ష కు తార్కాణం.ఆయన వ్యక్తి కాదు ఒక వ్యవస్థ వేలాది మందికి జీవనోపాధి అందించే మహా సంస్థకు ఏకచక్రాధిపత్యం వహిస్తూ విజయవంతంగా ఎదురులేని మనిషి విజేతగా దూసుకుపోతున్న మహోన్నత శక్తి సంపన్నులు.. డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి.నేడు రాష్ట్ర వ్యాప్తంగా 70 కు పైగా సంస్థలను నెలకొల్పి 7000 మందికి పైగా జీవనోపాధి కల్పిస్తూ 70000 కు పైగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్న అత్యుత్తమ క్రమశిక్షణ గల సంస్థగా పేరుగాంచి నేడు "ఆదిత్య విశ్వవిద్యాలయం"గా అర్హత పొందడం అభినందనీయం.కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఏడిబి రోడ్డుని అనుకుని ఉన్న ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రశాంత వాతావరణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతులతో దేశ విదేశాలకు,ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులతో ప్రాంగణం అను నిత్యం కళకళలాడుతుంది. విద్యార్థులలో విద్యతో పాటు ఆధ్యాత్మికం పెంపొందించే విధంగా ప్రాంగణంలో హిందూ(సరస్వతి ఆలయం)ముస్లిం(మసీదు) క్రైస్తవ(చేర్చి) ఆలయాలను ఏర్పాటు చేశారు.ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను



అధిరోహించాలనే లక్ష్యంతో ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి అనునిత్యం విద్యార్థులతో మమేకమై ఎప్పటికప్పుడు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తూ వారి పిల్లల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తూ ఆదర్శం గా నిలుస్తు న్నారు .దీంతో తింటే గారెలు తినాలి వింటే భారతం వినాలి అన్న చందంగా ఇంజనీరింగ్ విద్య అభ్యసిం చాలంటే ఆదిత్య విశ్వ విద్యా లయం లోనే చదవాలి... ఇంజనీరింగ్ పట్టా తోపాటు ఉద్యోగం పొం దాలి...అని దేశ విదేశాల్లోని ..ఇతర రాష్ట్రాలతో పాటు... రాష్ట్రంలోని విద్యార్థిని విద్యార్థులు ఇంజనీరింగ్ సీట్లు కోసం పోటీపడే విధంగా ఆదిత్య విశ్వవిద్యాలయాన్ని డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తీర్చి దిద్దారు.

# కాత్యాయనిదేవి' గా వాసవి మాత దర్శనం


**అంబాజీపేట , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త ) :**

దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా స్థానిక బస్ స్టేషన్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు 'కాత్యాయనీ దేవి' అలంకరణలో భక్తులకు గురువారం దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు చంద్రమౌళి సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో చంద్రమౌళి ధనుష్, కామేష్ శర్మలు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కాసు శ్రీనివాసరావు, గోకవరపు శివ, అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ జరిగింది. మాచవరం శివారు కోటివారి వారి అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ భువనేశ్వరి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు కాత్యాయనీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే స్థానిక పశు వుల సంత ఆవరణలో ఉన్న శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు సమకూర్చిన అన్న ప్రసాదంను వితరణ చేశారు. అలాగే స్థానిక పెద వీధిలోని శ్యా మలా నగర్ లో శ్రీ వీణా శ్యామ లాంబ సమేత చంద్ర శేఖర స్వామి వారి గ్రామో త్సవం నిర్వహి ంచారు.






# కూష్మాండ అవతారంలో కనకదుర్గమ్మ



**మామిడికుదురు , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త ) :**

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు గురువారం పెదపట్నం లంక గ్రామంలో కొలువు తీరిన కనకదుర్గ అమ్మవారు కూష్మాండ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.పాశర్లపూడి బాడవలో వేంచేసి యున్న అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి వారి సన్నిధిలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారు సంతాన లక్ష్మిగా సాక్షాత్కరించారు.మగటపల్లి గాయత్రి త్రిశక్తి పీఠంలో అమ్మవారు లలితా దేవిగా దర్శనమిచ్చారు.మామిడికుదురు విజయ దుర్గమ్మ ఆలయంలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల పరిధిలోని పలు గ్రామాల్లోని కనకదుర్గమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

# మహిళా ఇంజనీరింగ్ కళాశాలల్లో అగ్రస్థానం ఐ.ఎస్.టి.ఎస్

**- విద్యపాటు ఉద్యోగం సాధించడం ఐ.ఎస్.టి.ఎస్ విద్యార్థులకే సొంతం**

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త ) :**


మహిళా ఇంజనీరింగ్ కళాశాలల్లో తెలుగు రాష్ట్రాలలోనే ఐ.ఎస్.టి.ఎస్ అగ్రస్థానంలో నిలుస్తుంది.కళాలలో విద్యనభ్యసించిన వారికి విద్యపాటు ఉద్యోగం సాధించడం ఐ.ఎస్.టి.ఎస్ విద్యార్థులకే సొంతం అన్నట్లుగా యాజమాన్యం విద్యార్థినిలు అన్ని రంగాలలోను నైపుణ్యం సాధించే విధంగా తీర్చిదిద్దుతున్నారు.తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం తూర్పు గానుగూడెం జాతీయ రహదారి-16 ఆనుకుని ఉన్న ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఫర్ ఉమెన్ (ఐ.ఎస్.టి.ఎస్) ఇంజనీరింగ్ విద్య ద్వారా మహిళా సాధికారతకు మార్గదర్శక సంస్థ. 2010 లో స్థాపించబడినప్పటి నుండి ఐ.ఎస్.టి.ఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్య ద్వారా మహిళలకు ఉద్యోగ భరోసా ఇవ్వడం లో ముందంజలో వుంది . అత్యుత్తమ విద్య, సాంకేతిక వినూత్నత,ఉ నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించడమే ఈ సంస్థ ప్రతిభ కి నిదర్శనం.ఇందుకు ప్రధాన కారణం కళాశాలలోని ప్రతీ విద్యార్థిని యోగక్షేమాలు తెలుసుకుంటూ తండ్రి లాంటి రక్షణ తల్లి లాంటి శిక్షణ ఇస్తూ ప్రతీ విద్యార్థిని ఉన్నత శిఖరాలు అధిరోహించే లా చేయూత నిస్తున్న కళాశాల ఛైర్మన్ కళ్ళెం ఉపేందర్ రెడ్డి,వైస్ ఛైర్మన్ కళ్ళెం అనూష ల కృషి ఫలితంగా ఐ.ఎస్.టి.ఎస్ దేశవ్యాప్తంగా మహిళల కోసం ఉన్న అత్యుత్తమ ఇంజనీరింగ్ కళాశాలలలో ఒకటిగా నిలిచింది.ఐ.ఎస్.టి.ఎస్ అనేక ప్రతిష్టాత్మక గుర్తింపులు ప్రమాణాలతో కట్టుదిట్టమైన మహిళా ఇంజనీరింగ్ విద్యా సంస్థగా గుర్తింపు పొందింది.ఎఐసిటియు అనుమతి,జెఎన్.టియుకె అనుబంధం, ఐఎస్ఓ





9001:2015 సర్టిఫికేషన్ విద్యా నాణ్యతను సూచిస్తాయి.ఐ.ఎస్.టి.ఎస్కు నాక్ ఎ ప్లస్ గ్రేడ్ సిజిపిఎ: 3.37/4.0 దక్కడం ఈ సంస్థ కు విలువైన విద్యా విధానాలను ఆచరణాత్మక నైపుణ్యాలను ప్రతిబిం బిస్తుంది.2009లో 144 మందినేను విద్యార్థులతో స్థాపించబడిన ఈ విద్యా సంస్థలో 5,000ం విద్యార్థులు,300ం అధ్యాపకులు ఇక్కడ ప్రస్తుతం వున్నారు. అన్ని ఇంజనీరింగ్ బ్రాంచ్ లలో స్వయం ప్రతిపత్తి హోదాతో డైనమిక్ లెర్నింగ్ వాతావరణాన్ని అందిస్తున్న సంస్థ ఐ.ఎస్.టి.ఎస్. ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ రావు నాయకత్వంలో అనేక రికార్డులు నెలకొల్పింది. అవార్డ్స్ ఎడ్యుకేషనల్ ఎక్స లెన్స్ అవార్డు 2021, ఏపి యొక్క ఉత్తమ మహిళా ఇంజినీరింగ్ కళాశాల అవార్డు డాక్టర్ రమేష్ పోఖ్రియాల్ డాక్టర్ రాజ్కుమార్ రంజన్ సింగ్చే సత్కరించబడినది. పెగా యుఎపి ప్రోగ్రామ్ ద్వారా ఉత్తమ పనితీరు అవార్డు. ఏయస్ఐఎ టుడే ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డ్ 2023 దక్షిణ భారతదేశంలోని ఉత్తమ మహిళా ఇంజనీరింగ్ కళాశాల.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హయ్యర్ ఎడ్యుకేషన్ బెస్ట్ ఎక్రిడేషన్ అవార్డు. సియస్.యస్ఐ చాప్టర్ అవార్డు,టి హబ్ హైదరాబాద్,సింగపూర్ బెస్ట్ ప్లేస్ మెంట్స్ అవా ర్డు లను తన సొంతం చేసుకుంది. 95 శాతం ప్లేస్మెంట్ రేటుతో ప్రముఖ నియామకదారులు మైక్రోసాఫ్ట్ 24, కాగ్నిజెంట్ 49,యషెంచెర్ 42, టెక్ మహీంద్రా 23,విప్రో 15, ఇన్ఫోసిస్ 5, ఐబిఎమ్2,డిఎక్స్.సి22 హెచ్.సి.ఎల్,టిసిఎస్ లలో ఈ కళాశాల విద్యార్థులు విద్య ,శిక్షణ నాణ్యతను ప్రతిబింబిస్తూ అద్భుతమైన ప్లేస్మెంట్ ఫలితాలను సాధించారు. కొల్లూరి దివ్య అనే విద్యార్థిని డెల్లా యిట్లో 1.5 అత్యధిక వార్షిక వేతనంతోను, కేప్ జెమిని 8.5 లక్షలు అతి తక్కువ వార్షిక వేతనం తోను ఉద్యోగాలు సాధించారు.విద్యార్ధినిల కోసం విద్యా ఆర్థిక సాయం పిఎం విద్యా లక్ష్మీ పోర్టల్ ద్వారా విద్యా రుణాలు.సిఎస్ఐఎస్ స్కీమ్ ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాల విద్యార్దినిలకు సహాయం అందిస్తున్నారు."మీరు మారుతున్న యుగానికి నాయకులై నిలబడాల్సిన సమయం ఇది.కేవలం టెక్నాలజీ కాకుండా నైతికత,దయ, ఆవిష్కరణలతో కూడిన నాయకత్వం అవసరం.జిజ్ఞాసతో ముందుకు సాగండి.విఫలతను విజయానికి మార్గంగా మార్చండి. భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రయత్నం శక్తి మీలోనే ఉందని ఐ.ఎస్.టి.ఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ కళ్ళెం ఉపేందర్ రెడ్డి అన్నారు.

# కాత్యాయని దేవి గా ఉచ్చిలి శ్రీ విజయ దుర్గ అమ్మవారు



**ఆత్రేయపురం , సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త ) :**

దేవసరన్నవరాత్రులు పురస్కరించుకొని ఉచ్చిలి కాలవరేవులో వెంచేసియున్నా శ్రీ విజయదుర్గ అమ్మ వారు నాల్గొవరోజు గురువారం కాత్యాయని దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు. ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామంలోప్రతి యేటా దసరా ఉ త్సవాలు అత్యంత వైభంగా నిర్వహిస్తారు. కొత్తలంక రాము శర్మ నేత్రత్వంలో శాస్త్రృతంగా ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం వివిధ రకాల పుష్పాలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు సామూహికకుంకుమ పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.




Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps